ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 341, పేజీలు : 12 వెల : 6.50


లూథియానా పేలుడులో ఐదుగురిపై ఛార్జిషీటు 9లో

రూ. 32 వేల కోట్లతో అయోధ్య సమగ్రాభివృద్ధి




## ప్రవాస భారతీయులే బ్రాండ్ అంబాసిడర్లు - ప్రధాని మోడీ

**ఇండోర్, జనవరి 9:** విదేశాల్లో ఉండే ప్రవాస భారతీయులు మన దేశ 'బ్రాండ్ అంబాసిడర్లు' అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం అభివర్ణించారు. వచ్చే 25 యేళ్లలో మన దేశం 'అమృత కాల్'లోకి ప్రవేశించే తరుణంలో వారు దేశ ప్రయాణంలో ముఖ్య భూమిక పోషిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో 17వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రారంభించిన తర్వాత ప్రధాని వారినుద్దేశించి మాట్లాడారు. విదేశీ గడ్డపై ఉన్న తమతమ ప్రాధాన్యాలను అనుసరించి ఉద్యోగ, వ్యాపార తదితర రంగాల్లో సేవలందిస్తున్న ప్రవాస భారతీయులందరూ భారతదేశ బ్రాండ్ అంబాసిడర్లుగానే తాను పరిగణిస్తానని, దేశాభివృద్ధిలో వారి పాత్ర వైవిధ్యభరితమైందని ప్రధాని మోడీ అన్నారు. ప్రవాస భారతీయులు ఆయుర్వేదం, యోగా, కుటీర పరిశ్రమ, హస్తకళలు, చిరుధాన్యాల విషయంలో వారి వినియోగం, ప్రచారంలో బ్రాండ్ అంబాసిడర్లుగా తమ పాత్ర విదేశాల్లో పోషిస్తారని ఆయన అన్నారు. తమ తల్లిదండ్రుల మూలాలున్న దేశం గురించి ఎంతో ఆసక్తిగా ముందుతరం ప్రవాసీలు తెలుసుకుంటారని ప్రధాని అన్నారు. ఆయా దేశాల్లోని ప్రవాసీలు చేసిన రచనలను విద్యార్థుల ఉపయోగార్థం గ్రంథస్థం చేయాలని భారత్‌లోని విశ్వవిద్యాలయాలకు ప్రధాని మోడీసూచించారు. మధ్యప్రదేశ్‌లో నర్మదా ≫2

## విభజన ఆస్తుల పంపిణీపై విచారణ 6 వారాలు వాయిదా 2లో

# జాతీయ రహదారులపై సంక్రాంతి సందడి

## కీసరవద్ద 4 కి.మీ. మేర నిలిచిన ట్రాఫిక్



**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా ప్రాంత జాతీయరహదారులపై పండుగ సందడి కొట్టొచ్చినట్లు కన్పడుతుంది. దారులన్ని కార్లతో రద్దీరద్దీగా ఉన్నాయి. ఫాస్ట్‌ట్యాగ్‌లున్నా ఈ పరిస్థితి తప్పడం లేదు. ఒక్కో ప్లాజాదగ్గర మాములు సమయాల్లో ఫాస్ట్‌ట్యాగ్ ఉంటే సెకన్లులో వాహనాలను ముందుకు అనుమతించే వారు. ఇప్పుడా సమయం ఎక్కువగా తీసుకుంటుంది. పైగా విఐపీలు, ఎంఎల్‌ఏ, ఎంఎల్‌సీ, ఎంపీల స్టికర్లులతో వాహనాలురావడంతో వాటిని పరిశీలించడం, అనుమతి లేదని పక్కకు పంపిం ≫2

# ప్రత్యామ్నాయ పంటలకు చేయూత

- చిరుధాన్యాలకోసం ప్రత్యేక బోర్డు, కొనుగోళ్లకు సదుపాయం
- 10,750 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు
- రూ. 14,562 కోట్లతో మల్టీపర్పస్ సెంటర్లు: సిఎం జగన్

**విజయవాడ, జనవరి9 ప్రభాతవార్తప్రతినిధి:** చిరుధాన్యాలకు మార్కెటింగ్ వ్యవస్థను కల్పిస్తామని సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. మాగాణి. వాణిజ్య పంటలకు తోడుగా ఈ పంటలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తోంది. వరి, వాణిజ్య పంటల సాగుతో పాటుగా చిరు ధాన్యాల ఉత్పత్తికి ఊతంగా నిలస్తోంది. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్లను వేగవంతం చేస్తోంది. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్ధతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించే దిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.

రైతులకు పంటపెట్టుబడి సాయంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు. సన్న,చిన్నకారు రైతులకు, కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోససింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. నియోజకవర్గాల వారిగా తొలివిడుతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేస్తామన్నారు. వీటిలో హార్వేస్టర్లు, 85హబ్స్ ఏర్పాటు చేస్తారు. మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు.535 హార్వేస్టర్లు, 85 హబ్స్ ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో నిర్దిష్ట వ్యవధిలో మొత్తంగా 10750 కమ్యూనిటి కేంద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపాయాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక, కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడా లంటే ఏ పంట, ఎంత వరకు కొనుగోలు చేయాలి, ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు. వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు. ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం, ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందిం చాలన్నారు. తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్దామన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజక వర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు



తలెత్తున్నాయన్నారు., ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ., టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు, మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్, స్ప్రింక్లరు సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి, ఒక కచ్చితమై కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పర్యాయాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు. అయినప్పటికి సాగు పద్ధతుల్లోను, విత్తనాలు, ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. ఆదిశలోనేవారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రా ≫2



## వచ్చేనెల పోలవరంపై ఐదుగురు సిఎంల సమావేశం

### ముంపు జలాలపై చర్చలు

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌పై ఫిబ్రవరిలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఏపి, తెలంగాణా, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటు చేయనున్నది. పోలవరం ప్రాజెక్టు నుంచి వెనక్కు తన్నే ముంపు జలాల అంశంపై తెలంగాణా, ఒడిశా, ఛత్తీస్‌గఢ్,మధ్య ప్రదేశ్‌లు కీలక అభ్యంతరాలు తెలుపుతున్నాయి. సాంకేతికంగా కుడా పోలవరం వలన ఈ రాష్ట్రాలకు ముంపు సమస్య తలెత్తదని ఏపీ చెప్పినా వినని పరిస్థితి. ఇటీవల హైదారాబాద్‌లో జరిగిన గోదావరి నదిజలాల యాజమాన్య బోర్డు సమావేశంలో తెలంగాణా ఎపి ఇచ్చిన వివరణకు సంతృప్తి చెందినట్లు ఏపీ ఈఎన్‌సి వెల్లడించారు. అయినప్పటికి ఈ పరిణామాలపై ఓ స్పష్టత కోసం ఈ నెల 13న ఢిల్లీలో కేంద్ర జలసంఘం (సీడబ్ల్యుసీ) ఆధ్వర్యంలో సాంకేతిక సమావేశం జరుగుతుంది. తదనంతర కార్యక్రమంగా ఈ సమావేశంలో పరిశీలించిన. చర్చించినంశాలపై ఏర్పాట్లు చేస్తారు. అది పూర్తి కాగానే ప్రాజెక్టు జలాలల్లో వెనక్కు వెళ్లే వాటి ముంపు నియంత్రణ, మళ్లింపుపై ≫2

# బిజెపి అంటే బాబు, జగన్, పవన్

## జిఒ నంబర్-1 రద్దుచేయాలి

## 26 నుండి కాంగ్రెస్ పోరుబాట

## పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**హిందూపురం, జనవరి 9 ప్రభాతవార్త :** ఎపిలో బిజెపి నీడన చంద్రబాబు, జగన్, పవన్‌కల్యాణ్ పనిచేస్తున్నారని అందుకు బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అనే అర్థం ప్రజల్లో వస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అభివర్ణించారు. రాయలసీమ జిల్లాల్లో పర్యటన నిమిత్తం పిసిసి అధ్యక్షుడు తొలుత శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశానికి సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలను బిజెపి, వైఎస్సార్సీ ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీసే దమ్ము అధికార, విపక్షాలకు లేకుండా పోయిందన్నారు. బిజెపి నీడన బాబు, జగన్, పవన్ పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల జగన్ సర్కార్ జిఒనెంబర్-1 జారీ చేయడాన్ని తప్పుబడుతూ వెంటనే దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జగన్ అభద్రతాభావంలో వున్నారని అందుకే ప్రతిపక్షాలను అణిచివేసేందుకు ఈ జిఒ తెచ్చారన్నారు. ఇలాంటి జిఒలు గతంలో తెచ్చి వుంటే జగన్ పాదయాత్ర చేసి వుండేవాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఈ నెల 26 నుండి 30లోపు ముగియనుందన్నారు.

ఇందుకు కొనసాగింపుగా ఆలిండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే ఇచ్చిన పిలుపు మేరకు జనవరి 26 నుండి మార్చి 26వరకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పాదయాత్రలు జరగనున్నాయన్నారు.

ఇందులో భాగంగా ఏపిలో కూడా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుడు విధానాలపై పోరుబాటపడుతుందన్నారు. జనవరి 30న మహాత్మాగాంధీ వర్ధంతి కాగా 75 ఏళ్ల అవుతుందని ఈ సందర్భంగా గాంధీ టు గాంధీ పేరుతో కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపడుతూ మహాత్మాగాంధీ నుండి రాహుల్‌గాంధీ వరకు కాంగ్రెస్ దేశానికి చేసిన త్యాగాలు, సేవలను విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో విభజన అనంతరం పార్టీ పూర్తిగా బలహీనపడిందని పూర్వవైభవం తెచ్చేందుకు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేస్తామన్నారు.

ఏపిలో విశాఖ కర్మాగారం విక్రయం, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అలసత్వంతో పాటు ఇటీవల పెన్షన్లు నిర్ధాక్షిణ్యంగా పెద్దసంఖ్యలో రద్దు చేయడం వల్ల లబ్దిదారులను సిఎం జగన్ మోసం చేశారని వీరికి అండగా నిలబడతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులుతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు కోటా సత్యం, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, బాలాజీమనోహర్, కెటి శ్రీధర్, ఆదిమూర్తి, కాలవ హరిత, పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.

## కందుకూరు దుర్ఘటనపై న్యాయవిచారణ

**కందుకూరు(నెల్లూరు), జనవరి 9, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు ఘటనకు సంబంధించి ప్రభుత్వం రిటైర్ జడ్జితో విచారణకు పూనుకుంది. గత నెల 28న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటన కోసం ఆ పార్టీ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 8మంది ప్రాణాలు కోల్పోయారు. వారందరికీ తెలుగుదేశం నేతలు వెనువెంటనే ఆర్థిక సహాయం చేశారు. చాలామంది గాయాలతో బయటపడి ఇంటికి చేరుకున్నారు. ఇది దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించింది. ప్రభుత్వం కూడా 2లక్షల రూపాయల ఆర్థికసహాయం అందజేయడం జరిగింది. ఇదే సందర్భంలో రాజకీయ అంశాలు తోడై టిడిపి, వైఎస్సార్సీ నేతలు ఆరోపణలు, ప్రత్యారోపణలతో వివాదంగా మార్చారు. ఇది జరిగి మూడు రోజులు తిరగక మునుపే గుంటూరులో ఓ ఎన్ఆర్ఐ సంక్రాంతి కానుకల పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూడా తొక్కిసలాట జరిగి ముగ్గురు చనిపోవడం ≫2



## ఇంటినుంచే గోవిందుని దర్శనం!

### వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు నేడు విడుదల

**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు అనుకున్న రోజు హాజరుకాలేని భక్తులు ఇంటి వద్దనుంచే పలు సేవల్లో పాల్గొని ఆ తరువాత తీరికసమయంలో ఏడుకొండలకు చేరుకుని దివ్యమంగళరూపాన్ని దర్శించుకునే అవకాశం తిరుమల తిరుపతిదేవస్థానం కల్పించింది. ఇందుకు గత రెండేళ్లనుంచి వర్చువల్ విధానంలో సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లో ముందుగానే భక్తులకు విడుదలచేసి బుక్‌చేసుకునేలా చూస్తున్నారు. దీంతో చాలావరకు దేశ నలుమూలల ఉన్న భక్తులేగాక విదేశాలలో ఉన్న భక్తులు కూడా వర్చువల్‌గా టిక్కెట్లు బుక్‌చేసుకుని ఆయా రోజుల్లో తిరుమల ఆలయంలో ఆర్జిత సేవలు జరిగే సమయంలో భక్తులు ఇంటివద్దనే కూర్చుని వీక్షించేభాగ్యం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నారు. రెండున్నరేళ్ల క్రిందట ప్రపంచంలో కరోనా వైరస్ తీవ్రరూపం దాల్చిన తరువాత తిరుమలకు రాలేని భక్తులు ఇంటివద్దనేఉండి వెంకన్నను దర్శించుకునేలా వర్చువల్ విధానంలో ఆర్జిత సేవలు పాల్గొనే అవకాశంకల్పించారు. ఆతరువాత గృహస్థ ≫2

# మన్యంలో చలి పంజా

## తట్టుకోలేకపోతున్న గిరిజనం

## మరింతగా పడిపోతున్న ఉష్ణోగ్రత



పొగమంచులో లైట్లు వేసుకుని వస్తున్న ఆర్టీసి బస్సు

**పాడేరు, జనవరి 9, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మన్యంలో ఎన్నడులేని విధంగా చలి తీవ్రత పెరగడంతో ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రత పడిపోయింది. దీంతో మన్యవాసులు చలి పంజాకు తట్టుకోలేక విలవిలలాడుతున్నారు. పాడేరు మన్యంలో గత వారం రోజులుగా ఉష్ణోగ్రత పూర్తిస్థాయిలో పడిపోవడంతో మన్యంలో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కేంద్రం పాడేరులో 10 డిగ్రీలకు, లంబసింగి, చింతపల్లి 2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఏజెన్సీలో మధ్యాహ్నం ఎండకాస్తున్నా తీవ్రంగా చలిగాలులు వీస్తు ఎముకలు కొరికే చలి వేస్తుంది. దీంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చే ప్రజలు స్వెట్టర్లు, జర్కినీలు, మంకీ టోపీలు, గ్లౌజ్‌లు, శాలువాలు కప్పుకుంటూ వారి దినచర్యలు పాల్గొంటున్నారు. మన్యంలో ఇదే పరిస్థితి మరో వారం రోజులు వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మన్యంలో ఒక్కసారిగా ఉష్ణోగ్రత తగ్గటంతో చలిని తట్టుకోలేక మన్యప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రోజువారి పనులు సకాలంలో జరగకపోవడంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఏజెన్సీలో ఎన్నడు లేని విధంగా కనీష్ట ఉష్ణోగ్రత 2 డిగ్రీలకు పడిపోయింది.

ఏజెన్సీలో ఉన్న పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత మైనస్ పాయింట్‌కు చేరుకుంది. ఇదిలాఉండగా సంక్రాంతి పండుగలో కూడా చలితీవ్రత ఉక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. చలిమంచు ఉదయం 10 గంటల వరకు వీడకపోవడంతో వాహన చోదకులు రహదారి క్లీయరెన్స్ లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు ఉదయాన్నే సమీపంలో ఉన్న గెడ్డల వద్దకు, బావుల వద్దకు స్వెట్టర్లు, శాలువాలు కప్పుకుని నీటికోసం చలిలో వెళ్లి తెచ్చుకుంటున్నారు. మన్యంలో ఉన్న నిరుపేదలకు రగ్గులు సౌకర్యాలు లేకపోవడంతో గత్యంతరంలేని పరిస్థితిలో వారికి అందుబాటులో ఉన్న దుప్పట్లను కప్పుకుంటూ చలిమంటలు వేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చలి తీవ్రత ఎక్కువ కావడంతో ఎముకలు కొరికే చలితో మన్యవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే చలి మన్యంలో కొనసాగితే చలిపంజాకు గిరిజనం బలికాక తప్పదని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాడేరులో 10డిగ్రీల ఉష్టోగ్రత నమోదు కాగా, మినుములూరు 8 డిగ్రీల ఉష్టోగ్రత, చింతపల్లి, లమ్మసింగి ప్రాంతాల్లో 2 డిగ్రీల ఉష్టోగ్రత నమోదు అయింది.

# గంగావిలాస్ క్రూయిజ్.. 13న ప్రారంభించనున్న ప్రధాని



**న్యూఢిల్లీ, జనవరి 9:** గంగానదిపై నిర్వహించతలపెట్టిన సుదూర జలవనరుల యాత్రను ప్రధానిమోడీ ఈనెల 13వ తేదీ వారణాశిలోప్రారంబించనున్నారు. ఇందుకోసం సిద్ధంచేసిన పర్యాటకనౌకను సుందరంగా తీర్చిదిద్దారు. మొత్తం దేశంలోని ఐదుర్రాష్టాల్లో ఉన్న 27 నదీ జలాలపరిధిలో 3200 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. భారత్ బంగ్లాదేశ్మధ్య జలనవరుల్లోనే ఈనౌక పర్యాటక రంగానికి అత్యంత కీలకంగా మారుతోంది. కేంద్ర మంత్రి శరబానంద సోనోవాల్మాట్లాడుతూ దేశ పర్యాటకరంగానికి ఈరివర్క్రూయిజ్ అత్యంత ప్రయోజనకారి అవుతుందని వివరించారు. ఎంవి గంగావిలాస్ క్రూయిజ్ మొట్ట మొదటి నౌకగా సేవల్లోకి వస్తోంది. ఇన్లాండ్ వాటర్వేస్ అతారిటీ, షిప్పింగ్ ఓడరేవులు, జలవనరులశాఖలసంయుక్త సహకారంతో ఈనౌకను ప్రవేశపెట్టారు. మొత్తం 62 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో ఈ నౌక ఉంటుంది. మూడు డెక్లున్నాయి. 18 స్యూట్లు 36 మంది పర్యాటకులు బసచేసే వీలుంటుంది. కాలుష్యరహిత యంత్రాంగంతో శబ్దకాలుష్యంలేనివిధంగా టెక్నాలజీ అమలు చేసారు.

వారణాశినుంచి ద్రిబ్రూఘర్కు వచ్చే ఈనౌకలో స్విట్జర్లాండ్ నుంచే 32 మంది పర్యాటకులు ప్రయాణిస్తున్నారు. మార్చి ఒకటవ తేదీనాటికి ఈ గంగావిలాస్ ద్రిబ్రూఘర్ చేరుకుంటుంది. మొత్తం 51రోజులపాటు ఈ నౌక ప్రయాణిస్తుంది. ప్రపంచ వారసత్వ సంపదగా ఉన్న స్థలాలు, నేషనల్ పార్కులు, నదీఘాట్లు, పాట్నా, సాహిబ్గంజ్, కోల్కత్తా, అస్సాంలోని గువాహతి, బంగ్లాదేశ్లోని ఢాకా వంటివాటిని కూడా కలుపుకుని వెళుతుంది. వారణాశిలోని గంగా ఆర్తి ప్రాంతంనుంచి బీహార్లోని సార్నాథ్ బౌద్ధప్రాంతం, అస్సాంలోని మాజులి ద్వీపం, మేయోంగ్ వంటిప్రాంతాలమీదుగా వెళుతుంది.

# సంక్రాంతి సందడి

≫చడంలో జాప్యం ఎక్కువగానే ఉంటుంది. 65వ, 16వ జాతీయరహదారులను గమనిస్తే కార్లు బారులుతీరి మారథాన్ పరుగు తరహాలో ముందుకు సాగుతున్నాయి. ఆదివారం జాతీయరహదారులపై టోల్ప్లాజాల వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా కన్పించింది. వాహనాల తాకిడితో రోడ్డుపై సాధారణ ట్రాఫిక్ ఇబ్బందికరంగానే ఉంది. తెలంగాణా నుంచి భారీగా అక్కడి ఆంధ్ర ప్రాంతం నుంచి వెళ్ళి స్థిరనివాశితులుగా వున్నవారు తమతమ సొంత ఊర్లకు కార్లలో, ఆపై స్థాయివాహనాల్లో సంక్రాంతి వేడుకల్లో పాల్గొనే నిమిత్తం భారీగా తరలివెళ్ళటంతో 65వ జాతీయరహదారిపై నందిగామ, గట్టు భీమవరం టోల్ప్లాజాల వద్ద ట్రాఫిక్ నిలిచివుంటుంది. కీసర టోల్ప్లాజా వద్దనాలుగుకిలో మీటర్లు మేరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. భారీగా తరలివెళ్ళుతున్న కార్లతో రహదారి సందడిగా ఉంది.

ఆదివారం ఈ వాతావరణ స్పష్టంగా కన్పించింది. రెండవ శనివారం, ఆదివారం కలసిరావడంతో మధ్యరోజుల్లో ఓ.హెచ్లు, సీఎల్స్ తీసుకుని ఉద్యోగులు, పిల్లలకు సెలవులు కలిసిరావడంతో ఇతర రంగాలకు చెందిన వారు సొంత వాహనాల్లో తూర్పు కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలకు బయలు దేరారు, దాంతో వాహనాల రద్దీ రోడ్లపై భారీగా కన్పడుతుంది. సం క్రాంతి పండుగ తెలుగువారి సాంస్కృతిక ఆచారాల్లో ప్రధానమయిన పండుగయినప్పటికి, ఆంధ్రా ప్రాంతంలో ప్రత్యేకంగా నిర్వహిస్తారు. భోగినుంచి ముక్కనుమవరకు దాదాపు నాలుగురోజులు పాటుసాగే ఈ పర్వదినం కోసం ఉభయగోదావరి, గుంటూరు, కృష్ణాజిల్లాలకు హైదారాబాద్, వరంగల్, ఇతర తెలంగాణా నగరాలు, పట్టణాలనుంచి తరలివెళ్ళే ఆంధ్ర ప్రాంతస్థిర నివాశితులు ఎక్కువగా విజయవాడ -హైదారాబాద్ రహదారినే ఎన్నుకుంటారు. దాంతో ఈ దారిపై కార్ల సందడి అధికంగా ఉంది. వీటితోడు ఆర్టీసి, ప్రత్యేక సర్వీసు బస్సులు అధికంగానే ఇటువస్తున్నాయి. చిల్లకల్లు వద్ద వున్నటోల్ప్లాజా వద్ద ఆరుకుపైగా గేట్లు, కీసరటోల్ప్లాజా వద్ద నాలుగు గేట్లు వాహనాలు వేగంగా వెళ్ళేందు వీలుగా నిర్వహిస్తున్నా ట్రాఫిక్ నిలిచిపోతుంది. కీసరనుంచి ఇంచుమించు నందిగామ శివారు వరకు వాహనాలు నిలిచివుంటున్నాయి. పోలీసులు ఎక్కడి కక్కడ దృష్టి కేంద్రికరించి ట్రాఫిక్ను క్లియర్ చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు వారాంతపు సెలవులు కలిసిరావటంతో హైదరాబాద్తో పాటు తెలంగాణాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు శనివారం తమ సొంతూళ్లకు బయల్దేరారు. దీంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లయితే ఇసుకేస్తే రాలనంతగా ప్రయాణీకులతో క్రిక్కిరిసి పోతున్నాయి. సొంత వాహనాల్లో బయల్దేరే వారితో జాతీయ రహదారుల్లోను ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోంది. దీంతో వివిధ టోల్ ప్లాజాల వద్ద వాహనాలు కిలోమీటర్ మేర బారులుతీరుతూ కనిపిస్తున్నాయి. ఫాస్టాగ్ వ్యవస్థ వల్ల టోల్ ప్లాజాలో వాహనాల వద్ద కొంతవరకు తగ్గినప్పటికి ఇంకా అనేకచోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా టోల్ప్లాజాల వద్ద పోలీసులను నియమించారు. కొన్నిచోట్ల అదనపు గేట్లను ఏర్పాటు చేశారు. ప్లాజాల నిర్వాహకులు కూడా అదనపు సిబ్బందిని రంగంలోకి దించారు. ఆది, సోమవారాల్లో వాహనాల సంఖ్య మరింత తగా పెరిగే అవకాశం ఉంది. మునుపెన్నడూ లేని విధంగా ఆర్టీసి తొలిసారిగా ప్రయాణీకులకు కోసం ప్రత్యేక సర్వీసులు పెంచింది. సంక్రాంతి సీజన్లో హైదరాబాద్నుంచి విజయవాడకు ఉన్నంత రద్దీ విజయవాడ నుంచి హైదరా బాద్కు వెళ్లే బస్సుల్లో ఉండదు.. ఈ సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని ఏపిఎస్ఆర్టీసి భారీగా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. గతేడాది కంటే రెట్టింపు బస్సులను సిద్దం చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వందల సంఖ్యలో స్పెషల్ బస్సులు నడుపుతున్నారు.

### విభజన ఆస్తుల పంపిణీపై విచారణ

# 6 వారాలు వాయిదా

**విజయవాడ, డిసెంబరు9, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విభజన తరువాత ఆస్తుల పంపిణీపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణకు తెలంగాణా, కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులు హాజరు కాలేదు. ఇరువురికి నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్ధానం,. కౌంటన్ దాఖలు చేయాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఆరువారాలు వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన సరిగ్గా లేకపోవడం వలన ఆర్థికంగా నష్టపోయామని సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్లో ఏపీ ప్రభుత్వ పేర్కొంది. ఆస్తుల విభజన న్యాయబద్ధంగా జరిపేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ సుప్రీంను ఆశ్రయించారు.

8 ఏళ్లగా తమ ఆస్తుల పంపిణీ విషయంలో జరుగుతున్న జాప్యం కారణంగా ఎదురవుతున్న సమస్యలను పిటిషన్లో ప్రస్తావించారు. సోమవారం ఈ పిటిషన్పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఆస్తుల విభజన న్యాయబద్ధంగా జరిపేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని విన్నవించింది. విచారణను ఆరువారాలు వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:09/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 478453
2nd Prize Rs.7000/- 22888
3rd Prize Rs.3500/-
24171 27885 29979 34912 52258
56846 64838 68139 70553 72726
4th Prize Rs.200/-
1280 1447 2003 4376 4691 4874 7046
7998 8290 9563
5th Prize Rs.100/-
2779 3245 3524 4164 4801 4888 7374
7692 8969 9592
6th Prize Rs.50/-
0080 1675 3434 4574 6241 7676 9185
0523 1688 3477 4588 6282 7689 9217
0571 1782 3582 4597 6297 7741 9384
0657 1945 3586 4815 6617 7748 9490
0784 2616 3650 4903 6705 7868 9553
0795 2771 3854 4973 6755 7930 9576
1020 2839 4037 5130 6757 8008 9597
1021 3015 4120 5236 6782 8216 9614
1137 3102 4257 5292 6804 8277 9885
1185 3109 4304 5501 7001 8386 9905
1201 3144 4332 5670 7313 8578
1239 3171 4335 6089 7328 8782
1405 3328 4358 6205 7346 8886
1662 3354 4432 6214 7428 8963
1665 3424 4564 6221 7600 9168

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 756942
2nd Prize Rs.7000/- 91427
3rd Prize Rs.3500/-
04339 28379 34359 36957 40709
43807 50441 77411 80908 84497
4th Prize Rs.200/-
0920 2078 2276 3228 5790 6944 7502
9087 9513 9720
5th Prize Rs.100/-
1251 1553 1881 3660 4080 4336 6611
8218 8684 8836
6th Prize Rs.50/-
0037 1682 2986 4634 6076 7013 8846
0202 1699 3139 4757 6118 7123 9122
0243 1732 3287 4800 6242 7157 9249
0248 1766 3314 5029 6398 7512 9455
0508 1835 3340 5316 6458 7531 9509
0564 1878 3341 5445 6483 7584 9569
0732 1922 3400 5510 6497 7615 9639
0919 1964 3589 5525 6678 7704 9666
0990 2073 3647 5557 6682 7784 9683
1034 2392 3845 5606 6717 8014 9888
1270 2471 4135 5715 6731 8052
1338 2643 4267 5770 6738 8145
1499 2797 4319 5810 6809 8283
1602 2875 4346 6018 6920 8585
1638 2944 4347 6075 6976 8639

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:09/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 193328
2nd Prize Rs.7000/- 41933
3rd Prize Rs.3500/-
01922 15421 50727 63021 67572
70716 80562 82266 84157 86485
4th Prize Rs.200/-
1381 1792 1987 2054 2524 3910 6434
6901 7791 8683
5th Prize Rs.100/-
0348 0971 1966 2662 3153 4251 5850
8859 9391 9426
6th Prize Rs.50/-
0032 1423 3041 4297 5395 7447 8951
0061 1497 3104 4537 5462 7554 9076
0244 1582 3129 4615 5626 7804 9188
0261 1641 3170 4642 5645 7871 9330
0398 1796 3483 4662 5779 7890 9438
0515 1989 3490 4781 5927 8029 9604
0666 2077 3633 4782 6061 8032 9792
0668 2092 3712 4857 6089 8216 9871
0686 2138 3754 4989 6345 8279 9914
0742 2210 3846 5131 6412 8383 9931
0769 2531 4013 5264 6975 8452
0813 2567 4039 5267 7095 8604
0951 2613 4178 5305 7153 8623
0976 2716 4238 5360 7297 8697
1342 2740 4254 5370 7401 8945

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 967835
2nd Prize Rs.7000/- 97947
3rd Prize Rs.3500/-
04996 24900 51482 51575 56972
57684 62586 65635 82349 98353
4th Prize Rs.200/-
0067 2595 2714 3064 4375 4666 4964
5815 6324 7268
5th Prize Rs.100/-
0692 0702 2703 3124 3961 3987 6619
7705 7761 9820
6th Prize Rs.50/-
0147 1882 3221 4653 6364 7812 8920
0149 1920 3408 4784 6591 7969 9202
0247 1921 3536 4847 6705 8041 9290
0274 2041 3635 4979 6814 8130 9337
0353 2119 3715 5230 6963 8132 9453
0376 2150 3744 5250 7113 8147 9480
0561 2176 3853 5269 7375 8157 9509
1054 2195 3854 5410 7395 8215 9516
1080 2269 3881 5417 7401 8298 9524
1127 2451 3967 5591 7725 8358 9606
1168 2512 4070 5886 7726 8490
1317 2621 4103 5976 7728 8565
1437 2636 4319 5993 7732 8706
1451 3002 4457 6117 7746 8746
1490 3105 4469 6291 7751 8912

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:09/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 635681
2nd Prize Rs.7000/- 32102
3rd Prize Rs.3500/-
00223 11081 39226 47890 53781
65057 72364 73367 73619 79523
4th Prize Rs.200/-
0153 1084 2525 4442 5735 6545 7620
8324 9030 9669
5th Prize Rs.100/-
0000 0480 3660 5087 5586 5756 6013
6644 9321 9724
6th Prize Rs.50/-
0149 1628 2756 4412 5774 7602 8598
0151 1703 3169 4454 5987 7617 8828
0281 1805 3248 4466 6035 7663 8837
0299 1825 3518 4541 6044 7688 9019
0622 1839 3537 4594 6210 7690 9043
0950 2009 3783 4630 6374 7785 9323
0989 2127 3805 4766 6468 7865 9373
1006 2133 3831 4860 6507 8071 9784
1139 2258 4063 5166 6606 8115 9856
1159 2499 4142 5173 6898 8143 9932
1188 2563 4172 5193 7086 8266
1197 2566 4183 5237 7149 8275
1325 2609 4266 5460 7369 8362
1609 2649 4347 5715 7385 8367
1625 2707 4377 5728 7441 8471

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 531769
2nd Prize Rs.7000/- 28989
3rd Prize Rs.3500/-
18826 24371 30008 49558 58028
61235 62735 69233 71517 71625
4th Prize Rs.200/-
1960 2345 4413 4535 4852 4864 6255
7207 7507 9200
5th Prize Rs.100/-
0256 0501 2335 3587 6958 7623 8205
8386 8476 8835
6th Prize Rs.50/-
0305 1992 3791 5145 5903 7145 9178
0469 2191 3863 5220 5905 7272 9192
0631 2341 3868 5331 5992 7375 9265
0701 2629 4076 5451 6097 7389 9379
1107 2808 4364 5483 6128 7809 9532
1162 3048 4502 5484 6170 8019 9533
1189 3063 4515 5507 6220 8184 9616
1325 3185 4595 5586 6258 8208 9714
1359 3354 4644 5642 6297 8450 9750
1450 3375 4694 5645 6412 8475 9799
1452 3439 4698 5647 6458 8936
1506 3488 4780 5659 6863 8949
1558 3532 4804 5660 6927 9050
1765 3541 4809 5671 7048 9108
1790 3652 5092 5745 7056 9144

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:09/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 226715
2nd Prize Rs.7000/- 50516
3rd Prize Rs.3500/-
09011 16114 17029 20110 41482
41672 47568 59804 74130 98441
4th Prize Rs.200/-
0090 1950 2983 3541 4156 4561 5100
7826 9496 9716
5th Prize Rs.100/-
2894 2898 4060 4305 6556 6576 6763
7980 8006 8206
6th Prize Rs.50/-
0056 2110 3417 4930 6415 7969 8983
0188 2140 3750 5033 6507 7987 9017
0244 2204 3828 5298 6552 8013 9102
0590 2330 4085 5449 6889 8033 9141
0759 2335 4120 5573 7065 8112 9200
0773 2371 4322 5593 7173 8249 9321
0903 2489 4351 5638 7281 8430 9355
1046 2575 4379 5741 7488 8576 9386
1210 2706 4408 5864 7550 8660 9412
1315 2757 4582 5888 7577 8732 9738
1478 2802 4621 5900 7696 8767
1715 2975 4637 6128 7717 8779
1722 3362 4788 6360 7822 8790
1728 3369 4871 6363 7864 8817
1801 3377 4875 6390 7929 8891

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 439479
2nd Prize Rs.7000/- 54277
3rd Prize Rs.3500/-
01652 06818 08383 16403 42679
48614 54567 59417 60118 67926
4th Prize Rs.200/-
0068 0919 2487 2814 4070 5829 6302
8456 9433 9556
5th Prize Rs.100/-
1354 2452 2707 3125 6294 6365 7054
7379 7841 8687
6th Prize Rs.50/-
0109 1202 3179 4213 5735 7506 8716
0180 1205 3258 4218 5775 7523 8780
0242 1215 3302 4298 5798 7557 8800
0408 1290 3369 4323 5981 7567 8923
0591 1331 3386 4520 5983 7596 9119
0709 1620 3580 4667 6283 7692 9355
0730 1852 3604 4690 6591 7701 9528
0771 2364 3727 4750 6859 7810 9712
0778 2509 3805 4776 6928 7815 9795
0783 2611 3826 4856 6953 7938 9924
0828 2683 3892 4910 6959 8191
0842 2967 3962 5285 6975 8360
0929 3000 4127 5370 7069 8496
0955 3049 4138 5500 7203 8570
1197 3148 4141 5626 7474 8714

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:09/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 245648
2nd Prize Rs.7000/- 27363
3rd Prize Rs.3500/-
08759 23875 46352 49062 55355
61137 65654 67328 77787 80489
4th Prize Rs.200/-
0282 1311 1605 1910 3141 3287 3588
6331 8143 9801
5th Prize Rs.100/-
0043 0727 0924 1521 2777 3842 6050
6097 6281 8787
6th Prize Rs.50/-
0035 2368 3840 5089 6096 7556 9505
0041 2396 3869 5121 6203 7757 9584
0080 2444 4103 5161 6234 7886 9627
0199 2470 4121 5273 6268 8065 9635
0526 2649 4229 5345 6346 8069 9856
0623 2872 4279 5495 6387 8139 9935
0799 2956 4406 5505 6727 8207 9949
1082 2994 4532 5572 6810 8475 9969
1396 3044 4575 5617 6833 8611 9978
1452 3195 4605 5635 6882 8764 9988
1616 3244 4619 5810 6955 9000
1625 3254 4790 5991 7128 9004
1876 3578 4791 5999 7146 9063
2215 3679 4813 6027 7403 9167
2256 3798 4967 6094 7453 9392

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 734113
2nd Prize Rs.7000/- 57696
3rd Prize Rs.3500/-
12297 18943 41063 58804 64425
68540 72153 76781 81902 97654
4th Prize Rs.200/-
0292 1423 1703 2594 6026 7735 8761
8909 9473 9947
5th Prize Rs.100/-
0382 1849 2075 3402 5787 7090 8289
9110 9384 9985
6th Prize Rs.50/-
0088 1607 3241 4648 6181 7279 8149
0430 1640 3262 4821 6190 7386 8192
0517 1665 3334 4900 6203 7463 8259
0526 2013 3344 5075 6332 7494 8368
0629 2076 3584 5196 6476 7502 8462
0635 2155 3690 5213 6617 7558 9035
0689 2166 3773 5345 6667 7578 9253
1043 2214 3888 5365 6717 7590 9449
1116 2262 3930 5393 6746 7629 9560
1133 2318 4023 5405 6938 7750 9970
1219 2366 4276 5561 6971 7780
1231 2458 4333 5677 7051 7807
1334 2708 4496 6036 7095 7895
1341 2736 4551 6074 7162 8008
1424 3159 4640 6076 7239 8063

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:09/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 913103
2nd Prize Rs.7000/- 68934
3rd Prize Rs.3500/-
13779 24854 35530 46134 46600
57831 68516 79555 81210 92702
4th Prize Rs.200/-
0021 0486 3404 4297 4395 5152 5423
9221 9310 9417
5th Prize Rs.100/-
0054 1676 2159 4099 4897 5659 6354
6631 7011 9758
6th Prize Rs.50/-
0203 1683 3237 4497 6020 7984 9472
0218 1749 3554 4499 6068 8079 9545
0270 1896 3692 4665 6156 8207 9610
0327 2028 3746 4668 6174 8360 9690
0526 2135 3769 4681 6195 8584 9692
0794 2298 3833 4951 6334 8812 9763
0884 2341 3850 5041 6624 8844 9810
0886 2352 3954 5222 6674 8871 9837
0952 2766 4199 5283 6760 8930 9873
1216 2799 4274 5521 7416 8951 9876
1434 2874 4342 5562 7594 9044
1506 3087 4432 5607 7665 9130
1529 3114 4433 5699 7694 9155
1542 3130 4451 5907 7927 9290
1604 3204 4488 5981 7979 9364

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 434744
2nd Prize Rs.7000/- 56211
3rd Prize Rs.3500/-
12343 12953 23202 34161 45849
67617 78747 89410 89928 91688
4th Prize Rs.200/-
0808 1525 2815 3579 7137 7444 7713
8538 8716 9266
5th Prize Rs.100/-
1520 1561 2649 3502 4920 5208 6135
8711 9278 9995
6th Prize Rs.50/-
0115 1163 2689 4188 5648 6871 9056
0117 1384 2898 4242 5679 7021 9134
0266 1476 2910 4255 6045 7090 9411
0336 1528 2913 4422 6053 7109 9466
0374 1668 2988 4523 6162 7265 9513
0429 1765 3204 4647 6199 7314 9562
0441 1822 3488 4902 6247 7405 9594
0454 1868 3657 4937 6303 7649 9663
0506 1937 3808 4938 6313 8045 9686
0515 1939 3826 5046 6506 8309 9909
0671 1954 3847 5333 6616 8319
0780 2035 3936 5342 6628 8453
0969 2201 3993 5387 6771 8487
0971 2216 4060 5448 6797 8801
1050 2615 4149 5490 6860 9004

# ప్రత్యామ్నాయ పంటలకు చేయూత

≫ లకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్థక ప్రయోజన (మల్టీ పర్పస్ పెసిలిటీ సెంటర్లు)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధను చేపట్టాల్సివుందన్నారు. ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజీ, డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం, గౌడౌన్లు, హర్టికల్చర్ ఇన్ఫ్రాస్టక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రోక్యూర్మెంట్ సెంటర్లు, ఈ- మార్కెటింగ్, జనతా బజార్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్ర పరిధిలోను సేంద్రీయ, సహజ వ్యవసాయ పద్ధతులను ప్రమోట్ చేయాలని ఈ సందర్భంగా సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. మల్బరీ(పట్టుసాగు)ని సాగుచేస్తున్న రైతులకు ఉన్న సమస్యలను పరిష్కారించాలన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు మార్గదర్శకాలు జారీచేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యతతో కూడిన వ్యవసాయం రంగంలో ఉద్యాన పంటల సాగు కుడా కీలకమైందన్నారు. ఈ పంటల సాగులో అత్యధికంగా సన్న, చిన్నకారు రైతాంగమే ఎక్కువగా ఉన్నారు. కుంటలు, అరకుంటలపై ఆధారపడి సాగుచేసుకునే చిన్నపాటి రైతాంగం ఉన్నవారున్నారు. ఎన్ని అటుపోట్లు ఎదురైన వారు ఈ రంగాన్నే నమ్ముకుని ముందుకు సాగుతున్నారన్నారు. వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉండాలన్నారు. వారితో పాటుగా కౌలు రైతులకు మనం అన్ని విధాలుగా సహకరించాలన్నారు. సూక్ష్మసేద్యం సదుపాయాలను రివర్స్ టెండరింగ్ ద్వారా కొనుగోలు చేయడం ద్వారా రేటు తగ్గుతుందన్నారు. దీని వలన ఎక్కువ మంది రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రాయితీలను పరిగణలోకి తీసుకుని లెక్కిస్తే, ఎంత రేటులో డ్రిప్, స్ప్రింక్లరు వ్యవస్థలు అందుబాటులోకి వస్తాయన్న దానిపై ఒక అవగాహన వస్తుందన్నారు. ప్రతి ఆర్ బికెలోను సేంద్రీయ, సహజ వ్యవసాయ పద్ధతులను పెంపొందించే దిశలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అందుకు అనుగుణంగా వ్యవసాయ పరికరాలను ప్రతి కస్టమ్ హైరింగ్ సెంటరు(సీహెచ్సీ)లో ఉంచాలన్నారు. రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతాంగానికి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని కల్పించే దిశలో ప్రభుత్వం వ్యవసాయం, ఉద్యానపంటల సాగులో విప్లవాత్మక మార్పులను తీసుకుని వస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.



సోమవారం ఇండోర్లో జరిగిన ప్రవాసీ భారతీయ దివస్లో
స్టాంపులు విడుదల చేస్తున్న ప్రధాని మోడీ

# దుర్ఘటనపై న్యాయవిచారణ

≫ జరిగింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం1 తీసుకుని వచ్చింది. ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించరాదని, ఉన్నతాధికారుల అనుమతి మేరకే ప్రత్యేక ప్రాంతాల్లో రాజకీయ పక్షాలు ఈ సమావేశాలు జరుపుకోవాలంటూ ఆ జీవోను జనవరి 1నుంచి అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం తొలుత కందుకూరు ఘటనకు సంబంధించి పోలీసు విచారణకు ఆదేశించడం జరిగింది. టిడిపి నేతలు ఇంటూరి నాగేశ్వరరావు, రాజేష్తో పాటు మరో 13మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసుగా నమోదు చేసి అరెస్టు చేయడం కూడా జరిగింది. కందుకూరు కోర్టు వారికి వెనువెంటనే బెయిల్ మంజూరు చేశారు. ఇదే సందర్భంగా నెల్లూరు జేసీ, కందుకూరు సబ్కలెక్టర్ ఆధ్వర్యంలో మెజిస్టేట్ విచారణకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అయితే ఈలోగా అది నిలిపివేసి రిటైర్ హైకోర్టు జడ్జీ జస్టిస్ శేషసాయిరెడ్డితో న్యాయవిచారణ జరిపేందుకు ప్రభుత్వం ప్రకటించింది. ఆయనతో సంక్రాంతి తర్వాత ఈ విచారణ జరిపిస్తారు. ఈ ఘటనలో ఎవరి పాత్ర ఎలా ఉందో తేలుస్తారని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఒక వైపు టిడిపి నేతలు ప్రభుత్వం, పోలీసుల వైఫల్యం వల్లే జరిగిందని విమర్శిస్తున్నారు. తమపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపిస్తున్నారు. అనుమతించిన పోలీసులే నిర్లక్ష్యం వహించారని, అలాగే అధికారుల వైఫల్యం కూడా ఉందంటూ టిడిపి నేతలు చెబుతున్నారు. ఇదే అంశంపై అటు ప్రభుత్వంతో పాటు వైసీపి రాష్ట్ర అదిష్టాన వర్గం కూడా చంద్రబాబునాయుడిని టార్గెట్ చేస్తూ వచ్చారు. ఘటన జరిగిన మరుసటిరోజు ఉదయానికి ప్రభుత్వ ఆదేశం మేరకు గుంటూర్ ఐజి త్రివిక్రమ్వర్మ, నెల్లూరు ఎస్పీ విజయరావు, ఇతర రెవెన్యూ, పోలీసులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి టిడిపి నేతల వైఖరి, నిర్లక్ష్యం, వచ్చిన వారిని అదుపులో ఉంచలేకపోవడం, ఎడాపెడగా ఫ్లెక్సీల ఏర్పాటు మూలంగా ఈ దుర్ఘటన జరిగిందని ప్రకటించారు. వెనువెంటనే ఇందుకు బాధ్యులను చేస్తూ 13మంది తెలుగుదేశం నేతలపై కేసు నమోదు చేశారు. వారం తర్వాత ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఆ పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ను హైదరాబాద్లో అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టడం, వారికి బెయిల్ రావడం జరిగింది. ప్రభుత్వం అధికా రుల ద్వారా హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. ఈలోగా న్యాయవిచారణ చేపట్టేందుకు ఆదేశాలు ఇచ్చింది. జస్టిస్ శేషసాయిరెడ్డి ఈ సంఘటనకు సంబంధించి టిడిపి నేతలు, అటు పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, ప్రభుత్వ అధికారుల తో పాటు ఇతరులను కూడా కలిపి విచారించనున్నారు. పూర్వాపరాలను విచారించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇవ్వనున్నారు.

# గోవిందుని దర్శనం!

≫భక్తులు తమకు ఇష్టమైన రోజు ఏడాదిలోపు తిరుమలకు వచ్చి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు కొనుగోలుచేసి ఇష్టదైవమ్ దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించారు.

**ఏడకొండలవాడికి నిత్యం ఎన్నో సేవలు:**

కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్నకు ప్రతిరోజూ తిరుమలలో పలు రకాల సేవలు వైఖానస ఆగమోక్తంగా నిర్వహిస్తున్నారు. వీటిల్లో తెల్లవారుజామున సుప్రభాతసేవ నుంచి అర్ధరాత్రి ఏకాంతసేవ వరకు వేదోక్తంగా జరిపిస్తున్నారు. నిత్య ఆర్జిత సేవలుగా తోమాల సేవ, అర్చన తోబాటు కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు ముఖ్యమైనవి, ఈ సేవలను కరోనా వ్యాప్తి నుంచి ప్రత్యక్షంగా ఆలయంలో నిర్వహించమేగాక వర్చువల్గా కూడా జరిపిస్తూ భక్తులు పాల్గొనేలా టిటిడి చూస్తోంది. ఇలా రోజువారీ సేవల్లో వెంకన్న ఆలయంలో సంపంగిప్రాకారంలో ఉభయనాంచారులతో మలయప్పస్వామిని యాగశాలలో ఉంచి సంకల్పం, హోమం, విశేషపూజలు జరిపిస్తారు. గృహస్థభక్తుల గోత్రనామాలను చెప్పి మహాసంకల్పంతో కన్యాదానం నిర్వహిస్తారు. ఇక ఆలయంలోపల అయనమహల్ అద్దాలమండపంలో స్వామివారిని కొలువుదీర్చి వేదమంత్రాలతో, చక్కని నాదస్వరంతోనూ స్వామిని ఆనందపరుస్తారు. చుట్టూ అద్దాలు అమర్చిన మధ్యలో మలయప్పను ఉంచి ఉయ్యాలలో ఊగిస్తారు. శ్రీదేవిభూదేవులతో మలయప్పస్వామి వయ్యారంగా ఊగుతూ తన స్వరూపాన్నిఅద్దంలో ఊంజల్సేవలో చూసుకుంటారు. ఇక ఆర్జితబ్రహ్మోత్సవం, సాయంత్రం వేళ జరిపించే సహస్రదీపాలంకరణ సేవలు కూడా వర్చువల్ సేవలుగానే అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సేవా టిక్కెట్లు జనవరి 12వతేదీ నుంచి ఫిబ్రవరి మాసానికి సంబంధించి విడుదల చేస్తున్నారు. మంగళవారం ఉదయం 9గంటలకు ఈ సేవా టిక్కెట్లు ఆన్లైన్లో విడుదల చేస్తున్నా, రానున్న ఫిబ్రవరి 22వతేదీ నుంచి బాలాలయం జరగనున్నందున 28వరకు సేవలను టిటిడి రద్దుచేసింది. ఆరోజుల్లో భక్తులకు ఈ సేవలు అందుబాటులో ఉండవు.

# సిఎంల సమావేశం

≫నివేదికను సుప్రీం కోర్టు ఆదేశాలకనుగుణంగా నివేదికను రూపొందిస్తారు. ఇదే క్రమంలో సీడబ్ల్యూసీ నేతృత్వంలో ఆయా రాష్ట్రాల ఇంజినీర్ ఇన్ చీఫ్లతో సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసారు. ఇప్పటికే ఒక పర్యాయం ఈ కమిటీ సమావేశం జరిగింది. సీడబ్యూసీ సూచనల ప్రకారం గత డిసెం బరులో అన్ని రాష్ట్రాల అభ్యంతరాలతో కూడిన నివేదికలు అందజేసారు. వాటిని పరిశీలించిన సీడబ్ల్యూసీ తిరిగి ఆయా రాష్ట్రాలకు ప్రత్యుత్తరాలు పంపింది. వాటిపై చర్చించడానికి ఈ నెల 13న మరో సాంకేతిక కమిటీ సమావేశం అవుతుంది. గత ఏడాది జూలైలో గోదావరికి వచ్చిన వరదల సమయంలో ముంపు భారీగా ఏర్పడిందని, ప్రాజెక్టులో 150 అడుగుల మేరకు నీటిని నిల్వ చేస్తే భద్రాచలంతో పాటు, 100 గ్రామాలు, సాగుభూములు, ముంపునకు గురయ్యే ప్రమాదముంటుందని తెలంగాణా తన నివేదికలో సీడబ్ల్యూసీకి రాసిన లేఖలో వివరించింది. 13వ తేది సమావేశం తరువాత ఫిబ్రవరిలో ఆయా జిల్లాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తారు.

# బ్రాండ్ అంబాసిడర్లు

≫ నది తదితర ప్రకృతి రమణీయ స్థలాలతో పాటు, ఇటీవలే అభివృద్ధి పరిచిన ఉజ్జయిని లోని ప్రఖ్యాత మహాకాళేశ్వర మందిరం వంటి వాటిని ప్రవాసీలు దర్శించాలని ప్రధాని మోడీ అన్నారు. 17వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన ఇండోర్ నగరాన్ని ప్రధాని ఎంతగానో ప్రశంసించారు. కాగా, ఈ కార్యక్రమానికి ప్రత్యేక గౌరవ అతిథిగాహాజరైన సూరినామ్ దేశఅధ్యక్షుడు చంద్రికా ప్రసాద్ సంతోకీ మాట్లాడుతూ.. ప్రాంతీయ, అంతర్జాతీయంగా విశ్వసనీయ భాగస్వామిగా భారత్ నిరూపణ చేసుకున్నదన్నారు. గయానా అధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్ అలి మాట్లాడుతూ.. కరోనా మహమ్మారి విలయం తాండవం చేసిన తరుణంలో ప్రపంచీకరణ విఫలమైన తరుణంలో ప్రధాని మోడీ దానిఉనికిని చూపగలిగాలరని అన్నారు.

## వారం - వర్జ్యం

**10-1-2023 మంగళవారం**
**శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం**
**పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ**
తదియ ఉ.09-27; ఆశ్లేష ఉ.07-09
వర్జ్యం సా.05-20 ల 07-29
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయం.

**మిథునం:** క్రయ-విక్రయాలు సామాన్యం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** ప్రారంభించిన పనులు పూర్తి. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**తుల:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు, ఓర్పుతో ఉండండి.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. నూతన వ్యక్తులతో పరిచయం.

**ధనుస్సు:** విశేష వస్తువులు లభిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కుంభం:** వృధా ఖర్చులుంటాయి. అకారణంగా మానసిక వేదన చెందుతారు.

**మీనం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ముఖ్యమైన పనులు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 66.88 కోట్లు
మరణాలు-67.14 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 170
మరణాలు - 1

**తెలంగాణలో**
తాజా కేసులు- 15
మృతులు -0

# మహా ప్రజా సంకల్పయాత్ర పూర్తయి నాలుగేళ్లు: ఎమ్మెల్యే కొండేటి

**అంబాజీపేట,జనవరి 09,ప్రభాతవార్త** వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి రైతుల కళ్ళల్లో వెలుగులు నింపాలని అపర భగీధరుడుగా కృషి చేయడమే కాకుండా, సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆధ్యుడుగా పేరుగాంచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలనను మైమరిపించేలా



పుల్లేటికుర్రులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

పాలనందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి తండ్రిని మించిన తనయుడుగా పేరుగాంచారని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతిపక్షనాయుకుడిగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మహా ప్రజా సంకల్పయాత్రకు నాటుగేళ్ళు పూర్తైన సందర్భంగా కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రుల్లో విలేకరుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.వైసీపీ ప్రభుత్వ మానస పుత్రికో' నవరత్నాలు' పథకాల ద్వారా అన్ని వర్గాలకు లబ్ది చేకూరేలా పాలన సాగిస్తున్నారన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్ర ప్రజల హృదయాల్లో నిలిసిపోయారన్నారు.సంస్కరణలు చేపట్టి సంక్షేమ,అభివృద్ధి పథకాలను అం దిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు.నాడు-నేడు పథకంలో బాగంగా విద్యాలయాలు,ప్రభుత్వ ఆసుపత్రులు,గ్రామ సచివాలయాలు, వెల్‌నెస్ సెంటర్లు,రైతు బరోసా శాశ్వత భవనాలను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే కొండేటి తెలిపారు.అమ్మఒడి,జగనన్న విద్యాకానుక పథకాల ద్వారా విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచడమే కాకుండా,పలు రకాల వస్తువులతో కూడిన కిట్ బ్యాగ్‌ను అందిస్తున్నామన్నారు.అలాగే ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఈ ఏడాది ట్యాబ్‌లను అందించామన్నారు.గ్రామ పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని,వలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతీ నెలా 1వ తేదీన ఉదయాన్నే ఇంటింటికీ తిరిగి అందిస్తున్న ఫించన్ల పంపిణీ కార్యక్రమంను దేశంలోని పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు.జగనన్న చేయూత,నేతన్న నేస్తం,కాపు నేస్తం,ఈబీసీ నేస్తంవంటి పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వంలో కొత్తవారికి ఫించను మంజూరు కావాలంటే పాతవారు మరణిస్తే వారి స్థానంలో ఒకరికి ఇచ్చేవారన్నారు.అభివృద్ధి చేయడంలేదని కళ్ళు మూసుకున్న ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని జిల్లాకు మెడికల్ కాలేజీ, స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిసా _మన్నారు.నియోజక అభివృద్ధికి ఎంతో వెచ్చించామని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు,రూ.110 కోట్లతో అర్ అండ్‌బీ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు.వలంటరీకి ఇద్దరు చొప్పున నూతనంగా గృహసారథులను నియమించామని,వారి ద్వారా సంక్షేమ ఫలాలు అందరివారిని గుర్తించి న్యాయం చేస్తామన్నారు.మూడున్నరేళ్ళ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఇప్పటి వరకు ప్రతీ ఇంటికీ సుమారు.రూ.5 లక్షలు వరకు లబ్ది చేంకూరిందని చిట్టిబాబు తెలిపారు. అనంతరం గడప గడపకూ-మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీలు బూడిద వరలక్ష్మి,గన్నవరపు శ్రీనివాసరావు,ఏఎంసీ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు,వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు,పీఏసీఎస్ చైర్మన్ నీతిపూడి వెంకటరమణ,వైస్ ఎంపీపీ నేతల నాగరాజు,ఎంపీటీసీ సమాఖ్య అద్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్,చిట్టూరి రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణకు ప్రత్యేక ఏర్పాట్లు



## కొత్త రోడ్డును పరిశీలించిన ఇఒ

### పరిశుభ్రతకు ప్రాధాన్యత

### అంజూరు వారి మండపం వద్దే వంటలు

**శ్రీకాళహస్తి,జనవరి 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏడాదిలో రెండు సార్లు నిర్వహించే గిరి ప్రదక్షిణలో సంక్రాంతి కనుమ పండుగ రోజు,మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా మరో సారి గిరి ప్రదక్షిణ నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఈ సారి కొత్తగా నిర్మించిన రోడ్డు మీద గిరిప్రదిక్షిణ జరగనున్న దృష్ట్యా సోమవారం ఆలయ కార్యనిర్వహాణాధికారి వి కె సాగర్‌బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ఇంజనీరింగ్ విభాగంతో కలసి పరిశీలించారు. సుమారు 21కిలో మీటర్ల రోడ్డును ఏర్పాట్లను పరిశీలించారు. రూ.18కోట్లతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో కొత్తగా రోడ్డు నిర్మించారు.ఈ రోడ్డు పక్కన చక్కగా పర్యావరణ పరిరక్షణకు ఇటీవల చక్కగా చెట్టునాటించారు. తిరువణ్ణామలైకి మించి రూపుదిద్దాలని శాసనసభ్యుడు లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు రెండు సంవత్సరాలు పట్టుబట్టి కొత్త రోడ్డునునిర్మించారు. కైలాసగిరుల్లోని పలు పురాతన దేవాలయాలకు మహర్దశ కల్పించుటకు చర్యలు తీసుకున్నారు.కొత్త రోడ్డుపై మొదటి సారి గిరిప్రదక్షిణ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఇంజనీరింగ్ అధికారులతో కలసి పర్యవేక్షించారు.

**గిరిప్రదక్షిణ ముక్కోటి దేవతలకు శివరాత్రి ఆహ్వానం**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గిరిప్రదక్షిణకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. సంక్రాంతి కనుమసందర్భంగా నిర్వహించే గిరి ప్రదక్షిణకు సంబంధించి ఇక్కడ జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కైలాసగిరుల్లోని ముక్కోటి దేవతలకు ఆహ్వానమని అలాగే స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఆహ్వానమని చెబుతారు. అలాగే శివరాత్రి సందర్భంగా నిర్వహించే గిరి ప్రదక్షిణకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా వచ్చిన బంధుగణానికి వీడ్కోలుగా చెబుతారు. వచ్చేనెల 13నుంచిమహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఆయన పరిశీలనలో కైలాసగిరి కాలనీ వద్ద ఇళ్ళ వాళ్ళు రోడ్డు మీద మురికి నీటి తో అస్తవ్యస్తంగా ఉందని గుర్తించారు.దీనిని పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ఇక కొత్తరోడ్డు పక్కన చెట్టు నాటిన సందర్భంగా రోడ్డుపై మట్టి పోసి గందరగోళంగామారింది. కాగా తుఫాన్ సెంటర్ దక్షిణ కాళి మాత ఆలయం మధ్య గిరిప్రదక్షిణకు వచ్చే వారు మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలను గుర్తించిన ఇఓ వెంటనే అక్కడ రెండు మరుగుదొడ్లను నిర్మించాలని ఆదేశించారు.

**అంజూరు మండపం వద్దనే వంటలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గిరి ప్రదక్షిణకు సంబంధించి మోత కూలీలు, కొందరు భక్తులు, ఆలయ సిబ్బందికి దేవస్థానం నుంచి మధ్యాహ్నం భోజనం సరఫరా చేసే వారు.అయితే కొన్ని సమయాల్లో ట్రాఫిక్ సమస్యతో భోజనం సరఫరా ఆలస్యం అవుతుంది కాబట్టి ఇక మీదట గిరిప్రదక్షిణ సందర్భంగా అంజూరు మండపం వద్దనే భోజనాలు తయారు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఇఇ మురళీధర్‌రెడ్డి, సహాయ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ సతీష్‌మాలిక్, ఎఇఇలు వేణుగోపాల్‌రెడ్డి,వర్క్ ఇన్స్పెక్టర్ మునిప్రతాప్, ఆలయ పురోహితులు ఏవివిఎస్‌డివి ప్రసాద్‌శర్మ, పౌరోహితులు అర్ధగిరిలు పాల్గొన్నారు.



# జగన్ జీవితం తెరిచిన పుస్తకం:సజ్జల

### పాదయాత్రకు నాలుగేళ్లు రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని హోదాలో నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర(పాదయాత్ర) సోమవారం నాటికి నాలుగేళ్ళు పూర్తి చేసుకుంది.ఈ సందర్భంగా వైఎస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయం(తాడేపల్లి)లో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవాలు నిర్వహించారు.కార్యాలయంలో భారీ కేక్‌ను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి,శాసనమండలి విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,, కారా ్యలయ ఇన్‌చారి లేళ్ళ అప్పిరెడ్డి.ఎంపీ నందిగం సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర ్భంగా సజ్జల మాట్లాడుతూ ప్రజలతో మమైకమయి పనిచేయడమే సీఎం జగన్‌కు ఇష్టమన్నారు.అదే రాజకీయమని ఆయన విశ్వసించారన్నారు.ఇప్పటికి ఎంత బిజీగా రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణలో బీజీగా ఉన్న ప్రజలకు ఇబ్బంది వచ్చినా,వారికి సంక్షేమ ఫలాలు ఇవ్వాలన్నా జగన్ నేరుగా జనం మధ్యకు వస్తారన్నారు.ప్రజలకు మంచి చేసారుగనుకే ధైర్యంగా ఇళ్ళకు పంపుతున్నారన్నారు.పాదయాత్రలో ఇచ్చిన హామీల్లోను,98శాతం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చినట్లు 96శాతం వాగ్దానాలు నేరవేర్చారన్నారు. ప్రజలకు ఏమీ కావాలో అది చేసిన ఐకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు.ప్రజలకు మంచి చేసారు కనుకనే ధైర్యంగా ఎంఎల్‌ఏలు సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి ఇంటింటికి వెళ్తున్నారన్నారు.జగన్ జీవితం తెరచిన పుస్తకం అన్నారు.పాదయాత్రలో వేల సమస్యలు జగన్ దృష్టికి వచ్చాయన్నారు.ప్రజలు నమ్మకంతో అయిదేళ్ళు పాలించమని అవకాశం ఇచ్చారు.2024లో షెడ్యూల్ ప్రకారం జరిగే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తోందన్నారు.వచ్చే ఎన్నికల్లో గెలిచే దమ్ము టీడీపీ,జనసేనకు లేదు.కార్యకర్తల్లో నిరుత్సాహం పోయిందన్నారు.వారిలో హుసారు కల్పించడానికి ముందస్తు ఎన్నికలంటూ ప్రచారం మొదలు పెట్టారన్నారు.తమ పార్టీ ఆంధ్రాకే పరిమితమై పని చేస్తోందన్నారు.రాష్ట్ర సంక్షేమ తమకు ముఖ్యమన్నారు.

# శివరాత్రిని మరిపించినశ్రీకాళహస్తి ఒకే రోజు 20 వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి,జనవరి 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది.20 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం.రికార్డు స్థాయిలో అభిషేకాలు జరిగాయి. అలాగే రికార్డు స్థాయిలో రాహు కేతుదోష నివారణ పూజలు జరిగాయి. పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయం భువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్త తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళ హస్తీశ్వ రాయలంలో సోమ వారం గుక్క తిప్పుకునే వీలు లేని విధంగా ఉంటుంది,ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందనే నమ్మకంతో శ్రీకాళ హస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుం టారు. అలాగే ఈ ఏడాది కూడా భక్తులు తండోప తండాలుగా కదలి వచ్చారు.దాంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ముందు చూపుతో తోసులాట తొక్కిసలాటకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న ఇఓ వికె సాగర్‌బాబు సమయస్ఫూర్తితో ముందు చూపుతో ఇన్‌అవుట్ అంటూ చర్యలు తీసుకున్నారు.దాంతో



భక్తులు ప్రశాంతతో దర్శనాలు చేసుకున్నారు.

**ఎటు చూసినా శివనామస్మరణే:**

సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముఃః నది పరిసరాలు ఓంకార నాదం,శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఃలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే ఇఓ వికె సాగర్‌బాబు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు.

గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామిఅమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**రికార్డు స్థాయిలో దర్శనాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం రికార్డు స్థాయిలో దర్శనాలు జరిగాయి.రూ.200 దర్శనం టిక్కెట్లు 929, రాహుకేతుదోష నివారణ పూజలు 2600, అభిషేకాలు 70, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 20 జరిగినట్లు ప్రకటించారు.

వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేసారు.

# నెల్లూరు జిల్లాలో వెంకయ్యనాయుడుకు ఘన స్వాగతం



**వెంకటాచలం(నెల్లూరు), జనవరి 9, ప్రభాతవార్త:** భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టుకు చేరుకున్నారు. స్వర్ణభారత్ ట్రస్టు వద్ద నెల్లూరు ఆర్డీవో మలోల, వెంకటాచలం తహసీల్దారు నాగరాజులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వెంకయ్యనాయుడు 5రోజుల జిల్లా పర్యటనలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# 2019 ఎన్నికల్లోనే తెలుగుదేశం భూస్థాపితం అయింది 2024లో ముఖ్యమంత్రి జగనే

### - జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, జనవరి 9, ప్రభాతవార్త** :2019 సార్వత్రిక ఎన్నికల్లోనే తెలుగుదేశం పార్టీ భూస్థాపితం అయ్యిందని, చంద్రబాబు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు మాత్రం 2024లో తిరిగి వైఎస్ జగన్మోహనరెడ్డినే ముఖ్యమంత్రి చేస్తారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎన్నికల ముందు చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర పూర్తయి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం ప్రభుత్వవిప్ ఉదయభాను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని కోదాడ రోడ్‌లో దివంగత సిఎం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో జగన్మోహనరెడ్డి నిర్వహించిన ప్రజాసంకల్ప యాత్ర చారిత్రాత్మకమైన దన్నారు. తిరిగి రాజన్న రాజ్యం తీసుకురావాలనే సంకల్పంతో 3,648 కిలోమీటర్ల పాదయాత్రను జగన్మోహనరెడ్డి నిర్వ హించారన్నారు. అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలే కాకుండా మేనిఫెస్టోలో పొందు పర్చని అనేక అంశాలకు సంబంధించిన సంక్షే మ, అభివృద్ధి పనులు కూడా పూర్తి చేసిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కు తుందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పగటి కలలు కంటున్నారని, అవి నెరవేరేవి కాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠద్వార దర్శనంతో మనసు ఆనందం

### అందరూ క్షేమంగా ఉండాలని ప్రార్థించా తెలంగాణ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్



**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠద్వార దర్శనంతో మనసు ఆనందంగా ఉందని, దేవదేవుడు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగాఉండాలని ప్రార్థించినట్లు తెలంగాణా ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్‌తెలిపారు. వైకుంఠద్వార దర్శనంలో సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. తెలుగురాష్ట్రాలు అన్ని విధాలా అభివృద్ధిచెందాలని ఆకాంక్షించారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్వీ అన్నప్రసాదం,గోసంరక్షణ ట్రస్టులకు విరాళం

**తిరుమల, జనవరి 9ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న ఎస్వీ గోసంరక్షణ ట్రస్టు, ఎస్వీఅన్నప్రసాదం ట్రస్టులకు దాత విరాళాలందించారు. ఒక్కో ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు డిడిల రూపంలో ఈవిరాళాలను దాత ఒరిస్సాకు చెందిన శివమ్ కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున తిరుపతికి చెందిన ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.



# శ్రీవారి సేవలో బిజెపి నేత సునీల్‌దియోదర్



**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనం ఏర్పాట్లు బావున్నాయని, దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరినట్లు బిజెపి నేత సునీల్‌దియోదర్ తెలిపారు.

సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న వైఎస్సార్సీ

**రాయదుర్గం, జనవరి 9 ప్రభాతవార్త:** చీకటి జీవో ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పౌర హక్కులను ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నాడని సోమవారం మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. శాంతియుతంగా



### కాలవ పాదయాత్రను భగ్నం చేసిన పోలీసులు

### - తెలుగు తమ్ముళ్లతో రోడ్లపై బైఠాయించిన మాజీ మంత్రి

నిర్వహించుకునే పాదయాత్రలకు సైతం అనుమతులివ్వకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. పాదయాత్ర కొనసాగించాలని పిలుపు నిచ్చారు. సోమవారం పాదయాత్ర ప్రారంభించక ముందే ఆయన్ని పోలీసులు మాజీ మంత్రిని బయటకు రాకుండా నిలువరించి ప్రయత్నం చేయడం పాదయాత్ర భగ్నం చేయంతో పోలీసులపై మండిపాటు ప్రదర్శించారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గ ంలో జోరుగా సాగుతున్న అక్రమ ఇసుక దందాకు నిరసనగా చేపట్టిన పాదయాత్రను పోలీసులు భగ్నం చేయడంపై ఆయన టిడిపి నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. అక్కడ విలేకర్లతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ విరుద్ధంగా రాజకీయ పార్టీలు స్వేచ్ఛగా కొనసాగించాల్సి న కార్యక్రమాలను పోలీసులు అడ్డుకోవడంపై ఆయన మండిపడ్డారు. రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి సాగిస్తున్న ఇసుక దందాతో వేలాది మంది రైతులు ఆవేదన, ఆగ్రహంతోఉన్నారన్నారు.. రైతుల అభ్యర్థన మేరకు బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ గ్రామం నుండి డి. హిరేహాల్ మండలం తిమ్మలాపురం వరకు ఐదు కిలో మీటర్ల మేర పాదయాత్ర చేపడుతున్నామని మూడు రోజుల క్రితమే పోలీసులకు సమాచారం అందించామన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా , ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా మారుమూల రహదారిని పాదయాత్రకు ఎంచుకున్నామనా ్నరు. అయినా కళ్యాణదుర్గం డిఎస్పీ ఆధ్వర్యంలో వందలాది మంది పోలీసులతో అప్రజాస్వామికంగా పాదయాత్రను అడ్డుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. పౌరుల కదలికలపై ఆంక్షలువిధించే హక్కు పోలీసులకు ఎవరిచారని ఆయన నిలదీశారు. ఇసుకాసురుడు కాపు రామచంద్రారెడ్డిని కాపాడానికి వందల మంది పోలీసులు రాయదుర్గ ం చుట్టూ మొహరించారంటే జగన్ పాలన ఎఒత దుర్మార్గంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే వైసీపీ ప్రభుత్వం ఎంతగా వణికిపోతుందో స్పష్టంగా అర్థమవుతోందన్నారు. రైతులు బాధలు, ప్రజల అభిప్రయాలను తెలుసుకోలేని చెత్త భ్రుత్వం వైసీపీనేనన్నారు. నిన్నటి రోజున స్వయంగా డిఎస్పీ ఉద్దేహాల్ గ్రామంలో గుంతల పడిన ప్రదేశాన్ని పరిశీలిస్తే అక్కడుకున్న ప్రజలు, రైతులు ఇసుక దందాను వైసీపీ నాయకులే చేశారని చాల స్పష్ట ంగా వివరించిన మాట వాస్తం కాదా అన్నారు. వైసీపీ నాయకులు వన్నూరస్వామి, భోజరాజునాయక్ ఈశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు చేస్తున్న అక్రమ ఇసుక దందాను వైసీపీ నాయకులనే అసహించుకుంటు న్నానన్నారు. తిమ్మలాపురంలో అ క్రమ ఇసుక తవ్వకం వల్ల 860 వ్యవసాయ బోర్లు ఎండిపోతున్నాయని కొలగనహళ్లి, నాగలాపురొం గ్రామాల రైతులు స్వయంగా కలెక్టర్ వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నారన్నారు. ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఇంత జరిగినా కూడా అధికారులు ఏవరూ ఇసుక దోపిడిని అరికట్టలేకపోతున్నారన్నారు. కళ్యాదుర్గం డిఎస్పీ ఆధ్వర్యంలో ఇటీవల మరణాయుధాల ముఠాను పట్టుకున్నారు. అక్రమ మరణాయుధాలు, దొంగ నోట్ల వ్యవహారంలో అసలు సూత్రదారి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అనుచరుడు వసంతును పోలీసులు ఎందుకు విచారణ చేయలేదని ఆయన ప్రశ్నించారు. అక్రమ మద్యం, ఇసుక దొంగనోట్లు జిలేన్ స్టిక్స్ మారణాయుధాలు, అక్రమ రవాణా తదితర నేరాలు, ఘోరాలు చేస్తున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సాగిస్తున్న దుర్మార్గాలను ప్రతి రోజు ఎండగడుతూనే ఉంటానని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. కార క్రమంలో మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, కురుబ హనుమొతు, కౌన్సిలర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

వార్త

కాగితం మీద రాసింది చెరపగలం కాని మాటలను వెనక్కి తీసుకోలేం.

-హార్స్

# రాజకీయాల్లో పెరుగుతున్న నేరచరితులు

పేదరికం, వ్యాధులు, ధనం, వస్తుంటాయి, పోతుంటాయి. కానీ కీర్తి, జ్ఞానం, విద్య వస్తేపోవు. అలాగే యవ్వనం, పరువు పోతేరావు. ఇక పాపం, పుణ్యం నీడలా వెంట వస్తాయని పెద్దలు అంటారు. అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయనే భయం, జంకు వారిలో ఉండేది. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం వీటన్నింటిని మించి ప్రవర్తన పట్ల ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామ సర్పంచులు, రాజకీయ ప్రవేశం చేసినవారు అంచెలంచెలుగా సమితి అధ్యక్షులుగా, శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా రాష్ట్రమంత్రులు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల స్థాయికి ఎదిగినవారెందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన, మారుతున్న పరిస్థితుల్లో అన్ని రంగాలతోపాటు రాజకీయ రంగం కూడా కలుషితమైపోయింది. రాజకీయాల్లో నేరచరితులు అంతకంతకు పెరిగిపోతుండడం పట్ల ప్రజాస్వామ్యవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ముందు పెట్టుబడి, తర్వాత రాబడి, తిరిగి పెట్టుబడి మళ్లీ రాబడి ఇలా రాజకీయం ఒక విషవలయంగా మారిపోయింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన, గత చరిత్ర వంటివి పక్కన పెట్టి ఎంత ఖర్చుపెట్టుకుంటారు? పార్టీకి ఎంత ఇస్తారు? కుల బలం ఏమిటి? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ పార్టీ, ఆ పార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలూ ఇదే బాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమిచేసి అయినా గెలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకోవాలనే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో చేయకూడని, చేయరాని పనులుకూడా చేస్తున్నారు. రాజ్యం వీరభోజ్యం అన్న రాజులనాటి సూక్తిని అమలు చేస్తూ అనేకమంది నేరస్తులను బరిలోకి దించుతున్నారు. అందుకే ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ సమయాల్లో దౌర్జన్యాన్ని నిలువరించలేకపోతున్నారు. రాజకీయ అవినీతిని నిర్మూలించకుండా దేశంలో అవినీతిని పారద్రోలడం సాధ్యంకాదనే విషయం పాలకులతోపాటు అందరికి తెలిసిందే. ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లుతున్నారు. చట్టంలోని లొసుగులను అడ్డంపెట్టుకుని కొన్ని పార్టీలు ఈ ధనసేకరణకు పాల్పడుతున్నాయి. విరాళాల కోసమే ఏర్పడుతున్న పార్టీలు కూడా లేకపోలేదు. ఇది ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టింది కాకపోయినా ఎప్పటి నుంచో ఉందికానీ రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఫలితంగా ఎంత ప్రజాసేవా చేసినా, మరెంత ఆదర్శణీయంగా, అనుకరణీయంగా నడవడిక ఉన్నా డబ్బులేకపోతే ఎన్నికల వైపు కన్నెత్తిచూసే పరిస్థితిలేదు. ఇదిక్రమేపీ ప్రజాస్వామ్య ఉనికినే ప్రశ్నించేస్థాయికి ఎగబాకుతున్నది. కొన్ని రాజకీయ పార్టీలు విరాళాల రూపేణ నల్లధనాన్ని మార్చుకునేందుకు ఉద్భవించాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. గ్రామస్థాయి నుండి శాసనసభ, లోక్‌సభ, ఒక్కటేమిటి ఏ ఎన్నికలు అయినా కోట్లాది ధనం నీరులా ప్రవహింప చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మొన్న తెలంగాణలో మునుగోడు శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలకు అందరూ వందలాది కోట్లు గుమ్మరించారు. ఏ ఎన్నికలు జరిగినా కోట్లాది రూపాయలు వెచ్చించాల్సిందే. అయితే వీటిని నియంత్రించేందుకు ఎన్నోచట్టాలున్నాయి. మరెన్నో నిబంధనలు ఉన్నాయి. కానీ వాటిని అమలు చేయాల్సిన అధికారుల్లో చిత్తశుద్ధి లేదేమోననిపిస్తున్నది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా నేరచరితుల విషయంలో రాజకీయ పార్టీలకు ఎన్నో మార్గదర్శకాలను సూచించింది. రాజకీయ పార్టీలు తమ వెబ్‌సైట్‌లో నేరచరిత్ర ఉన్నవారి వివరాలను నమోదు చేయాలని ఆదేశించాయి. అలాగే పెండింగ్‌లో ఉన్నక్రిమినల్ కేసులవివరాలు కూడా తెలియ చేయాలని స్పష్టం చేసింది. నేరచరిత్ర ఉన్న వ్యక్తులను పోటీకి నామినేట్ చేస్తే అందుకు రాజకీయ పార్టీలు సరైన కారణాలు చూపగలగాలని, అలాగే నేరారోపణలు లేవనే అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేకపోయాయో కారణాలను వివరించాలనికూడా కోరింది. పార్టీలు ఇచ్చిన సమాచారాన్ని సామాజిక మాధ్యమ వేదికలతోపాటు ఒక స్థానిక భాష, ఒక జాతీయ వార్తాపత్రికలో ప్రచురించాలనే నిబంధనలు కూడా పొందుపరిచారు. అంతేకాదు వీటిని రాజకీయ పార్టీలు పాటించకపోతే కోర్టు ఆదేశాలు ధిక్కరించినట్లుగా భావించి ఎన్నికల కమిషన్‌నోటీసు జారీచేయాలని కూడా ఆదేశించారు. ఇన్ని చట్టాలు, నిబంధనలు స్పష్టంగా ఉన్నా నేరచరితులను రాజకీయాల్లో ప్రవేశించకుండా నిరోధించలేకపోతున్నారు. దీంతో ఎన్నికల ప్రక్రియ ఒక ప్రహసనంగా మారుతున్నది. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలుప్రాణం వంటివి అనేది కాదనలేని వాస్తవం. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ఎందుకోఏమోకానీ ఎన్నికల కమిషన్ కూడా అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదనే విమర్శలు మూటకట్టుకుంటున్నది. ఎన్నిచట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా, ఇంకెన్ని నిబంధనలు విధించినా అమలుచేసే అధికారులదే కీలక పాత్ర. అందులో విఫలమైతే చేయగలిగింది ఏమీఉండదు. ఏదిఏమైనా రాజకీయాలు సంపన్నుల గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు.

మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండు కళ్లు, రెండు చెవులు ఇచ్చి నోరు మాత్రం ఒక్కటే ఇచ్చాడు.



సోక్రటీస్

నీ తప్పులను, నీ తెలివి తక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

# విద్యాసంక్షోభానికి బాధ్యులెవరు?

**ప్రభుత్వవిద్యారంగ పరిరక్షణ బాధ్యతను పాలకులు ఒకరిపై ఒకరు ఆ నెపాన్ని తోసేసే విధానాలు విడనాడాలి. ఉమ్మడి బాధ్యతను విస్మరించకండి. జీవితాంతం గుర్తుండేలా ప్రాథమిక అంశాలపై లోతైన అవగాహన కల్పించే, సొంతకాళ్లపై నిలబడే శక్తినికలిగించే విధంగా పాఠ్యప్రణాళికలు రూపొందించాలి. ఆ విధానాలు విద్యకు సార్థకత చేకూర్చాలి. పాఠశాల విద్యకు పరిపుష్టి నింపకుండా ఏఒక్క ప్రయత్నం చేయకుండా ఆర్భాటంగా ఎన్ని పథకాలు ఎన్నివిధానాలు వచ్చినా కనీసఫలితాలు ఇవ్వలేవని గ్రహించి పాలకులు ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను గ్రహించి, రాబోవు 50 ఏళ్లలో అవసరాలను శాస్త్రీయంగా మదింపు చేసి ఆయా రంగాల్లో విద్యార్థులను తయారు చేయాలి.**



మేకిరి దామోదర్

మానవ సమాజ వికాసానికి మనదేశ సర్వతోముఖాభివృద్ధికి మూలాధారం విద్య. ఇలాంటి విద్యావ్యవస్థలోని తొలి అడుగైన పాఠశాల విద్యకు సర్వహంగులతో పరిపుష్టి నింపి, రేపటి తరం మేలైన భవిష్యత్తుకు పాలకులు బాటలు వేయాల్సి ఉంది. కాని 1991లో వచ్చిన నూతన ఆర్థిక సంస్కరణల మూలంగా ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ లాంటి పాలకుల విధానాలతో విద్యావ్యవస్థలోకి వ్యాపార ధోరణులు ప్రవేశించాయి. దీనితో ప్రభుత్వఆధీనంలో ఉండవలసిన విద్యను అంగడి సరుకును చేశారు. ఇలా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణతో నేడు 'చదువుకుంటే రావడం కాస్త, చదువును కొనుక్కుంటేనే' వస్తుందనే పరిస్థితి దాపురించింది. గతంలో 1964లోని 'కొఠారి కమిషన్' మనదేశవ్యాప్తంగా విద్యావ్యవస్థ పరిస్థితులను అధ్యయనం చేసి, విద్యాభివృద్ధికి కొన్ని అతివిలువైన, ఆచరణాత్మక సూచనలు చేసింది. వీటిని అమలు చేయకపోవడంతోపాటు మారిన పాలకుల పాలనా విధానాలవలన విద్యావ్యాపార ధోరణులు పెరిగి లాభార్జనే ధ్యేయంగా కొనసాగుతుంది. విద్యావ్యవస్థపూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని, ఉచితంగా నిర్బంధంగా నాణ్యమైన విద్యను అందించాలని రాజ్యాంగంలో పొందుపరుచుకున్న విధానాలు నేడు అమలు జరగడం లేదు. గత కొన్నాళ్లుగా ప్రభుత్వాలలో ప్రభుత్వ విద్యారంగాన్ని బతికించుకోవాలనే స్ఫూర్తి చిత్తశుద్ధి లోపించడం వలన సర్కారీ విద్య అష్టకష్టాలు, అరకొర వసతులతో కూనరిల్లుతుంది. ఒకవైపు ప్రభుత్వాలు విద్యను వ్యాపార వస్తువుగా చేసి మరోవైపు సమాజంలో విలువలు సామాజికస్పృహ నైతికత ఆశించడం వృధా ప్రయత్నమే. ఇది సరిపోదు అన్నట్టు ప్రభుత్వాలు అరకొర మౌలికవసతుల తోడుగా కనీస అవసరాలు తీర్చకుండా నిధులు, నియామకాలు జరపకుండా దశాబ్దాలుగా కాలం వెళ్లదీస్తున్నారు. ఎన్నో పథకాలు, ఎన్నో ఆర్భాట ప్రకటనలు జోరు ప్రచార హోరు చేస్తూ సంవత్సరానికో కొత్త బోధన విధానాలు ప్రభుత్వవిద్యలో ప్రవేశపెడుతూ ప్రయోగశాలగా మార్చారు. నూతన విద్యావిధానం 1986లో ఓబిబి (ఆపరేషన్ బ్లాక్ బోర్డు) ఆ తరువాత గుణాత్మకవిద్య పేరుతో క్యూఐపి క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం, 2005-06లో సిఎల్ఐపి చిల్డ్రన్ లాంగ్వేజ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం, 2008-09లో సిఎల్ఎపి చిల్డ్రన్ లెర్నింగ్ ఎన్‌హాన్స్‌మెంట్ ప్రోగ్రాం, వీటిలో భాగంగా 'ఎబిసిప్రోగ్రాం, ఎల్ఈపి, 3ఆర్‌సి 2020లో రీడ్ ఎంజాయ్ డెవలప్మెంట్. నేడు తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ పునాదిస్థాయి అక్షరాస్యత, గణిత సామర్థ్యాలు, భాషా సామర్థ్యాలు పిల్లలు సాధించాలని ఏర్పాటు చేసినట్లుగా చెబుతున్నారు. వీటితోపాటు పిల్లలు తాము చదువుతున్న తరగతుల సామర్థ్యాలను అన్నింటిని కూడా కొనసాగింపుగా సాధించాలంటున్నారు. గతం నుండి ఈ విధానాలు తెస్తూ, ప్రతిసారి ప్రారంభంలో బోధన విధానాలు అద్భుతంగా అనిపిస్తూ, క్షేత్ర స్థాయిలో విఫలం అవుతున్నాయి. ఇవి గత అనుభవాలు నిజమే కదా! ఆ తర్వాత మళ్లీ కొత్తప్రయోగం, పాత విధాన లోపాలను ఏకరువు పెడుతున్నారు. ఇలా 75ఏళ్లలో విద్యారంగం ఎక్కడ వేసిన గొంగళిఅక్కడే అన్న చందంగా మారినది. ప్రభుత్వాలు చెప్పుతున్నట్లు ఇవి మంచి విధానాలే అయినప్పుడు వీటిని ప్రైవేట్, కార్పొరేట్ విద్యారంగాల్లో ఎందుకు అమలు చేయలేకపోతున్నారు. వారికేమో బోధనలో స్వేచ్ఛ, వారి బోధన విధానాలపై గాని పర్యవేక్షణపైగాని ఎలాంటి ఆంక్షలు లేవు. ప్రభుత్వాలు చూసిచూడనట్లు వ్యవహరించడం నిజంకాదా! ప్రభుత్వరంగంలో విఫల ప్రయత్నాలు, ప్రయోగాలు ఫలితం లేని వాటిని ప్రయోగించి పిల్లల భవిష్యత్తును అంధకారం చేయడం భావ్యమా! మరి నేడు పాఠశాల విద్య నుంచి మన సమాజం ఏం ఆశిస్తున్నది? నేటి చిన్నారులు రేపటి బాధ్యతగల పౌరులుగా ఎదిగేందుకు నైతిక విలువలు ఉగ్గుపాలతో ప్రాథమిక స్థాయి నుండి పట్టించడం, విద్యార్థుల ఆసక్తులు, అంత



ర్గత నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించడం, పేజీలకొద్దీ అనవసర విషయాలను పిల్లల మెదల్లోకి నెట్టకుండా ఉండడం, సమకాలీన పోటీ ప్రపంచంలో ఎలానెగ్గుకు రావాలో నేర్పడం, విమర్శనాత్మక ఆలోచన. సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడం, పిల్లల భావోద్వేగ వైఖరులను మెరుగుపరచడం, అలాగే క్రమం తప్పని వ్యాయామం, క్రీడలు, ఆరోగ్యస్పృహ కల్పించడం వంటివి మొదలగు వాటికి పాఠశాలలు వాస్తవంగా వేదికలు కావలసి ఉంది. మరి పాలకులు మారినప్పుడల్లా వారి ఆలోచనలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలు మార్చుతున్నారు. ఉపాధ్యాయుల చేతిలో కొన్ని పుస్తకాలు పెట్టి ప్రయోజనంలేని విఫల ప్రయోగాలు చేస్తూ, బోధించమడం చూస్తున్నాం. కానీ ప్రపంచంలో కొన్ని దేశాలు విద్యారంగంలో పిల్లల సృజనాత్మకతను, వినూత్నను వెలికితీసే కార్యశాలగా బడులను నిలయంగా మార్చుకొని దక్షిణ కొరియా, ఫిన్లాండ్, సింగపూర్, జపాన్, కెనడా, డెన్మార్క్, పోలాండ్, స్విట్జర్లాండ్ దేశాలు ప్రపంచంలోనే విద్యలో అత్యున్నత స్థానాల్లో నిలిచి ఆచరణాత్మక విద్యకు నిదర్శనంగా మారాయి. చక్కటి చదువులతో పిల్లల సమగ్ర ఎదుగుదలకు బాటలు పరుస్తున్నాయి. అణు విస్ఫోటనం నుంచి తేరుకొని అద్భుత భూతల స్వర్గాన్ని సృష్టిస్తున్నాయి. వాటి నుంచి స్ఫూర్తి పొందాల్సిన మన పాలకులు ఏం చేస్తున్నారు? ఏ మేరకు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇది పాలకుల లోపం కాదా! మన దేశంలో మొన్న 75 ఏళ్ల స్వాతంత్ర్యం అమృత ఉత్సవాలు జరుపుకున్నాం. కానీ విద్యారంగం నేటికీ ఏడాదికో కొత్త పథకం కొత్త విధానాలతో విఫల ప్రయత్నాల ప్రయోగశాలగా ప్రభుత్వ విద్యారంగాన్ని మార్చుతున్నారు. విద్యారంగంలో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలు వ్యాపార ధోరణితో లాభాలు ఆర్జిస్తూ మూడుపువ్వులు 36కాయలుగా వర్ధిల్లుతున్నాయి. కానీ ప్రభుత్వ విద్యారంగం అభ్యసన సంక్షోభం, మౌలిక వసతుల లేమి, నిధులు, నియామకాలు కనీస అవసరాలు తీర్చలేని దుర్భరస్థితిలో గందరగోళంలో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు వసతుల లేమి బోధనేతర పనుల్లో ఉపాధ్యాయులను వాడుకొని విలువైన విద్యార్థులకాలాన్ని వృధా చేస్తున్నారు. గత 75ఏళ్లుగా అభ్యసన సంక్షోభాన్ని పాలకుల నిర్లక్ష్యం మూలంగా కొనసాగిస్తూ, నేడు అభ్యసన సంక్షోభం నుండి బయటపడడానికి తారక మంత్రం తొలిమెట్టని 'ఎఫ్ఎల్ఎన్' కార్యక్రమాన్ని ప్రాథమికస్థాయిలో 15ఆగస్టు 2022నుంచి ప్రారంభించారు. ఎన్ఈపి-2020 నుండి సంగ్రహించి ఆ తర్వాత క్రమేణా పై స్థాయికి విస్తరించనున్నారని తెలుస్తుంది. ప్రారంభంలో గత అన్ని విధానాల వల్లే బాగా అనిపించినా ఇదికూడా విఫలప్రయత్నమేనని విద్యానిపుణులు, విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కార్పొరేట్ విద్యనుప్రోత్సహించడానికి సర్కారు విద్యను బలహీనపరచడానికేనని విశ్లేషకులు అంటున్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వవిద్యారంగంలో మౌలికవసతులు, నియామకాలు, నిధులు, పారిశుధ్యం, కార్యాలయ నిర్వహణకు అవసరమైన స్వీపర్లు, అటెండర్లు, వాచ్మెన్లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, లైబ్రరియన్ పోస్టులు, పర్యవేక్షణ అధికారులు, హెడ్మాస్టర్లు, ఎఈఓ, డిప్యూటీ డిఓలు, డిఇఓ పోస్టులు ఇలా అనేక ఖాళీలతో ఉన్నప్పటికీ నేడు విధుల్లో ఉన్న ఉద్యోగులు ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు, తదితర సిబ్బంది బోధనేతరపనులతో అభ్యసన ప్రక్రియలో నిరంతర అంతరాయం ఏర్పడుతున్నప్పటికీ అరకొరవసతులతో అష్టకష్టాలతో నెట్టుకొస్తున్నారు. అనేకఒత్తిళ్ల మధ్యపాఠశాల విద్య కూనరిల్లుతున్న సర్కార్ విద్యను ఎన్నిసంక్షోభాలు చుట్టుముట్టినా పరిష్కరించకుండా పాలకులు చూసిచూడనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. వారి బాధ్యతలనువిస్మరించి ఉపాధ్యాయులను బలిపశువులనుచేయడం భావ్యమా! అరకొర వసతుల నడుమ తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ విధానం కూడా చివరికి విఫలప్రయత్నమే అవుతుందని మేధావులు, విద్యానిపుణులు భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యలో విఫల ప్రయోగశాలను ఆపాలి. ప్రభుత్వాలు ఇన్నాళ్ల నిర్లక్ష్యాన్ని వీడితక్షణమే ప్రభుత్వవిద్యా పరిరక్షణకు పూనుకోవాలి. టైంబాండ్ ప్రోగ్రాంతో ముందుకెళ్లాలి. ఉపాధ్యాయులు వృత్తినిబద్ధతతో విధులు నిర్వహించాలి. తల్లిదండ్రులు, సమాజం విద్యను వ్యాపారంగా మారుస్తుంటే చూస్తూ ఉండి, ఆ తర్వాత విలువలు సామాజికస్పృహ, నైతికతలను పిల్లల నుండి ఆశించడం అంటే? ఇసుక నుండి తైలం తీయడం లాంటిదే అని గమనించండి. ప్రభుత్వవిద్యారంగ పరిరక్షణ బాధ్యతను పాలకులు ఒకరిపై ఒకరు ఆ నెపాన్ని తోసేసే విధానాలు విడనాడాలి. ఉమ్మడి బాధ్యతను విస్మరించకండి. జీవితాంతం గుర్తుండేలా ప్రాథమిక అంశాలపై లోతైన అవగాహన కల్పించే, సొంత కాళ్లపై నిలబడే శక్తినికలిగించే విధంగా పాఠ్యప్రణాళికలు రూపొందించాలి. ఆ విధానాలు విద్యకు సార్థకత చేకూర్చాలి. పాఠశాల విద్యకు పరిపుష్టి నింపకుండా ఏఒక్క ప్రయత్నం చేయకుండా ఆర్భాటంగా ఎన్ని పథకాలు ఎన్ని విధానాలు వచ్చినా కనీసఫలితాలు ఇవ్వలేవని గ్రహించి పాలకులు ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను గ్రహించి, రాబోవు 50 ఏళ్లలో అవసరాలను శాస్త్రీయంగా మదింపు చేసి ఆయా రంగాల్లో విద్యార్థులను తయారు చేయాలి. ●

# భారత విదేశాంగ విధానంలో చైనా కీలకం

డాక్టర్ కె. ఆసయ్య, ఐఐఎస్

భారతదేశ విదేశాంగ విధానం పలు సమస్యలతో కొనసాగుతుంది. విదేశాంగ విధానాన్ని అన్ని పార్టీలు సమర్థించుతాయి. కాని ఇటీవల పలు విమర్శలను ఎదుర్కొంటూ అందులో చైనా మన సరిహద్దులను ఉల్లంఘించి మన భూభాగంలో చొచ్చుకురావడం. ఒకవైపు అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దులో నిర్మాణాలు చేపట్టడం, ఇంకొకవైపు కాశ్మీర్, తూర్పు లడక్‌లో తూర్పు భాగంలో చొచ్చుకురావడం ఇలా మనదేశ సరిహద్దుల అరక్షణకు గురిఅగుట సహించరాని విషయం. ఈ స్థితిలో ప్రధానిమోడీ చైనా ప్రధాని జిన్‌పింగ్‌తో మాట్లాడి అరుణాచల్ అవలవైపు కట్టడాలను నిలిపివేయడం జరిగింది. ఇండియాను అడకత్తెరలో పెట్టి చైనాకు పోటీగా రాకుండా చూస్తుంది. ఈ విషయంలో అమెరికా సంతృప్తిగా లేదు. అమెరికా చెప్పినట్లు ఇండియా అంతర్జాతీయ అంశాలపై నిర్ణయాలు గైకొనకుండా స్వతంత్ర, దౌత్యవిధానాన్ని అవలంబించుతుంది. అది అమెరికాకు నచ్చక పాకిస్థాన్‌కు నిలిపివేసిన రక్షణ సహాయం 450 మిలియన్ డాలర్లు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఎందుకంటే అమెరికా నియంత్రణలో ఇండియా పనిచేయ కుండా తన దౌత్యంతో స్వతంత్ర విధానాలు అవలంబించుట నచ్చలేదు. ముందుముందు చైనా విస్తరణ విధానాన్ని అమెరికా ఆపాలంటే పాకిస్థాన్ లాంటి దేశాలు అవసరం. అందుకే ఊహాత్మకంగా అమెరికా పాకిస్థాన్‌కు సహాయాన్ని పునరుద్ధరించింది. ఇండియా మాత్రం అమెరికా చెప్పినట్లు ఇండియా, రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడాన్ని ఖండించలేదు. చివరకు అమెరికా పదేపదే ఇండియాకు చెబుతున్నరష్యా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఖండించడం లేదు. అమెరికా భద్రతామండలిలో ప్రతిపాదించిన ప్రతిపాదనలకు తటస్థ వైఖరి ఇండియా అవలంబించుతుంది. కానీ ఇటీవల భద్రతామండలిలో అమెరికా, రష్యాపై ఆంక్షలను విధిస్తూ చేసిన ప్రతిపాదనను ఇండియా సమర్థించింది. అంటే అమెరికా ప్రతిపాదనకు ఇండియా గుర్తించినట్లేకాక రష్యా అన్యాయంగా ఉక్రెయిన్‌పై దాడిచేస్తుందనే దాన్ని ఖండించినట్లే. అమెరికా, అఫ్ఘానిస్థాన్‌ను వదలి తాలిబన్ ఉగ్రవాదులకు అఫ్ఘాన్‌ని వదలివేసింది. అదేసమయంలో ఇండియాకు అఫ్ఘానిస్థాన్ పునరుద్ధరణ కార్యక్రమాలను అప్పగించింది. కానీ అభివృద్ధి కార్యక్రమాలు అఫ్ఘాన్‌లో కొనసాగని పరిస్థితులు ఉన్నాయి. అందుకు అమెరికా మద్దతు ఉన్న ఉగ్రవాద తాలిబన్ ప్రభుత్వం అభివృద్ధి పనులు పూర్తిచేయలేనిస్థితి ఉండుటవలన ఇండియా ముందుకు సాగలేకపోతుంది. శ్రీలంక, చైనాతో అప్పులో ఇరుక్కున్నఇండియా, శ్రీలంకను ఆదుకొంటుంది. ఇది చైనాకు గిట్టుటలేదు. చైనా శ్రీలంకలో చైనా స్థావరాన్ని ఏర్పర్చకుండా ఇండియా చైనాను ఆపలేకపోతుంది. ఇది భారత ప్రయోజనాలకు విరుద్ధం. ఇవి అన్నీ ఇండియాను విదేశీ విధానంలో ఒడిదుడుకుల్లో నెట్టి తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకొనేందుకు చైనా పనిచేస్తుంది. ఒకవైపు చైనా, మరోపక్క అమెరికాలు ఇండియా విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇండియా విదేశాంగ విధానంలో స్వతంత్రను కోల్పోకుండా చూసేందుకు మనపాలకులు ప్రయత్నిస్తుంటారు. ఒకవేళ చైనా తూర్పులడఖ్ ప్రాంతంలో దురాక్రమణకు తలపడితే ఇండియాను ఎవరు ఆదుకుంటారు అనేది మీమాంస. మన విదేశాంగ విధానానికి ఎప్పుడూ ఒక అగ్రరాజ్యం అండ ఉంటుంది. 1990 వరకు సోవియెట్ రష్యా ఇండియాకు అండగా ఉండేది. 1998 తరువాత వాజ్‌పేయికాలంలో ఇండియా అమెరికా పంచన చేరింది. అందుకు విరుద్ధంగా నేటి పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి సమయంలో అమెరికాకు మద్దతు తెలుపకుండా రష్యా నుండి ఆయిల్‌ను అమెరికా ఆంక్షలకు విరుద్ధంగా పొందడం రేపు అమెరికా మద్దతునిస్తుందా? అన్నది ప్రశ్న? దీన్ని గమనించిన అమెరికా, పాకిస్థాన్‌ను చైనాను నియంత్రించడానికి వాడుకోవాలనే ఎత్తుగడతో రక్షకసహాయాన్ని పునరుద్ధరించింది. నేటిఅంతర్జాతీయ క్లిష్టపరిస్థితులలో మనవిదేశాంగ విధానం విమర్శలకు గురికాకుండా సమతౌల్య దౌత్యంతోముందుకు సాగాలి. ఇండియా మెలుకువగా స్వతంత్ర విదేశాంగ విధానంసాగాలి. ●

# బిసిలను విభజించి పాలిస్తున్న పార్టీలు



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

బిసిల విషయంలో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు విభజించు పాలించు అనే ధోరణి అవలంభిస్తున్నాయి. దేశ జనాభాలో దాదాపు 52శాతం ఉన్న బిసిలను కులాల పేరుతో చిన్నాభిన్నం చేస్తున్నారు. బిసిలు కులాలకు అతీతంగా ఐక్యమవుతున్న తరుణంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా బిసిలు రాజకీయంగా ఎదగకుండా కుట్ర చేసింది. వైఎస్ఆర్ కాంగ్రెస్‌తరహాలోనే తెలుగుదేశం పార్టీ కూడా కులానికో సాధికారిక కమిటీ ఏర్పాటు చేస్తోంది. గతంలో రాజకీయపార్టీల్లో బిసి విభాగాలు ఉండేవి. అన్ని బిసి కులాలు ఈ విభాగంలోనే పనిచేసేవి. కాని ప్రస్తుతం బిసి విభాగాలను బలహీనపర్చుతూ ఒక్కొక్క కులాన్ని ఒక్కొక్క కార్పొరేషన్ లేదా సాధికారిక కమిటీలు ఏర్పాటు చేస్తున్నాయి. బిసిలు ఓట్లు మావి సీట్లు మీవా? మేమెంతో మాకన్ని....వంటి నినాదాల పేరుతో రాజకీయంగా బలపడాలన్ని భావిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలు తమ దుర్మార్గ విధానాలు పాటిస్తున్నాయి. జనాభా గణాంకాల సేకరణలో భాగంగా బిసి కులాల వివరాలు సేకరించాలని బిసి కులాల డిమాండ్‌కు మాత్రం మద్దతు ప్రకటించడం లేదు. కానీ ఎన్నికల సమయంలో మాత్రం బిసి గర్జన బిసిల మహాసభలంటూ సభలు ఏర్పాటు చేసి బిసిలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేస్తాం. బిసిలకు రాజకీయ ప్రాధాన్యత అంటూ మాది బిసిల పార్టీ అంటూ ప్రకటనలు చేస్తున్నారు. రాజకీయపార్టీ కుట్రకారణంగా బిసి కులాలలో ఐక్యత లేకుండాపోవడమే కాకుండా వారికి చెందవలసిన అనేక ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. కులాల కమిటీల కారణంగా ఈ కింద తెలిపిన అంశాలలో బిసిల అభివృద్ధికి తీవ్ర విఘాతం ఏర్పడుతోంది. సాంఘికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాలను అభివృద్ధి చేయాలనే ఉన్నత లక్ష్యంతో స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలోనే రాష్ట్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన బిసి కార్పొరేషన్‌ను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. జిల్లాస్థాయిలో ఉండే ఈ కార్పొరేషన్ విభాగాల ద్వారా స్వయం ఉపాధి పథకాలు బిసికులాలకు చెందిన యువత ఆర్థికంగా బలపడటానికి సబ్సిడీ, మార్జిన మనిసదుపాయం కల్పించేవారు. ప్రస్తుతం బిసి కార్పొరేషన్ జాడలేకుండా చేశారు. ప్రతిజిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బిసిసంక్షేమశాఖ కార్యాలయాలుఉండేవి. ఈ శాఖ ద్వారానే బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడంతోపాటు విద్యార్థి వసతి గృహాలను నిర్వహించేవారు. అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలపేరు చెప్పి ప్రస్తుతం స్కాలర్‌షిప్‌లు విధానం రద్దుచేశారు. ప్రధానంగా ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు విదేశీ విద్యాపథకం కింద పది లక్షల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందించేవారు. ఈ పథకం వల్ల ఎన్నో వందల కుటుంబాలు అభివృద్ధి చెందాయి. ప్రస్తుతం ఈ పథకం గత మూడుసంవత్సరాలుగా నిలిపివేశారు. ఈ పథకం పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంలో అనవసరమైన నిబంధనలతో ఆచరణలో ఉపయోగం లేకుండా చేస్తున్నారు. కులానికో కార్పొరేషన్ ఏర్పాటుచేయడం రాజకీయపరమైన కుట్ర. బడుగు వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసివర్గాలకు చెందినవారికే కాకుండా చివరకు సమాజంలో పాలక వర్గాలుగా, అగ్రకులాలుగా గుర్తింపు పొందిన వారికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. వాస్తవానికి సమాజంలో వెనుకబడిన కుమ్మరి, కమ్మరి, రజక, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, మేదర, మత్స్యకార వంటి కులాలను వారిని చైతన్యపరచడం కోసం సంఘాలు అవసరం. కాని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన కొన్ని అగ్రకులాలకు కూడా కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం వెనుక రాజకీయ దుర్దేశ్యం ఉంది. కుల కార్పొరేషన్లతో పాలక వర్గాలుగా ఉన్న అగ్రకులాలకు చెందినవారు శాసనసభ్యులుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా అధికారం చెలాయించడమే కాకుండా కుల కార్పొరేషన్ల పేరుతో మరింత అధికారం చెలాయిస్తున్నారు. అన్ని బిసి కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేసినట్టు గొప్పగా చెప్పుకొంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ఆయా కార్పొరేషన్లకు ఎటువంటి నిధులు కేటాయించకపోవడమే కాకుండా ఆయా కార్పొరేషన్లకు కనీసం అధికారాలు కూడా లేవు. కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఛైర్మర్లను ఆయా కులాలకు చెందిన ఓటర్లను పార్టీవైపు తిప్పుకొనే పార్టీ వలంటీర్లగా ఉపయోగించుకొంటుంది. కుల కార్పొరేషన్ల వల్ల ఎటువంటి ప్రయోజనం లేకపోగా, కులానికో కార్పొరేషన్ ఏర్పాటు వల్ల బిసిలలో ఐక్యత రాకుండా చేయడమే కాకుండా, ఎవరికి వారు తమ కులం గొప్పదంటే తమ కులం గొప్పదనే రీతిలో వైషమ్యాలకు బాట వేశారు. అంతేకాకుండా బిసికులాల మధ్య ఐక్యత లేకుండా చేయడమే కాకుండా చివరకు ఒకే సామాజిక వర్గంగా ఉండే కులాలను సబ్ కులాలుగా విడగొడుతున్నారు. ఉదాహరణకి రాష్ట్రంలో శ్రీశైన, యాత, శెట్టి, బలిజవర్గాలకు చెందిన వారు గౌడ కులంగా చెలామణి అవుతారు. అనేక ప్రాంతాలలో వివాహాలలో ఇచ్చి పుచ్చుకోవడం కూడా ఉంది. కాని ప్రస్తుత ప్రభుత్వం గౌడ, శ్రీశైన, యాత, శెట్టి బలిజ కులాలకు వేర్వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. అదే విధంగా యాదవులుగా ఒకేవర్గంగా ఉండే గొల్ల, కురుమ కులాలను కూడా విడకొట్టింది. బిసిల పట్ల రాజకీయ పార్టీలు అవలంభిస్తున్న తీరు ఇటువంటి అనేక విధానాలు, చర్యలను తీవ్రంగా ప్రతిఘటించడానికి బిసి కులాలు సంఘటితం కావాలి. అగ్రవర్ణ రాజకీయ పార్టీల విభజించు పాలించు విధానాల గురించి బిసిలను చైతన్యపర్చడానికి తెలుగు రాష్ట్రాలలోని బిసి సంఘాలు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఆ ప్రణాళిక ద్వారా రాజకీయ పార్టీల మోసపూరిత విధానాలను తెలియచెప్పడం ద్వారా బిసిలను మోసం చేసే రాజకీయ పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధం చేయాలి. ●

# ప్రజావాక్కు



## నాయకత్వం అంటే..

**ఇతరుల** బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటి నాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేని చాలా మంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయేవారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం. పదవి, హోదా కావాలి. బరువు, బాధ్యతలు వద్దు అనేవారు నాయకులు కాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనం అని చెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తన కలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం. ఆలోచనల్లోదార్శనీకత మాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్నవ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు. నిస్వార్థసేవతో అసమాన ప్రతిభ కనబరిచి మంచి నాయకునిగా గుర్తింపు పొందుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## పనులు పూర్తి చేయాలి

**తెలంగాణ** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మన ఊరు- మనబడి కార్యక్రమంలో చాలా పాఠశాలలను ఎంపిక చేసినిధులు మంజూరు చేసింది. స్కూళ్లలోచేపట్టాల్సిన పనులు మాత్రం అక్కడక్కడ పూర్తిగా ఇప్పటివరకూ ప్రారంభించలేదు. కొన్నిచోట్ల మొదలు పెట్టినా త్వరితగతిన పూర్తిచేయడం లేదు. ఈపనుల్లో జాప్యం జరగకుండా వచ్చేవేసవి కల్లా రాష్ట్రవ్యాప్తంగా పూర్తయ్యేలా విద్యాశాఖ చర్యలుతీసుకోవాలి. అదే విధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకోసం డైనింగ్ హాల్‌ను నిర్మించడం మంచిదే. అయితే చాలా పాఠశాలల్లో బాలికలకు సరైన మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధునా తనటాయిలెట్లు నిర్మించాలి. పారిశుధ్యానికి పెద్దపీట వేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## దీనజనోద్ధరణకు ఎన్నో మార్గాలు

ఒకప్పటి రోజుల్లో ప్రజలు సినిమా హీరోల పట్ల వీరాభిమానం చూపేవారు. సినిమాల్లో దేవుడి వేషాలు వేసి రాజకీయాల్లోకి వచ్చిన హీరోలకి అడుగడుగునా నీరాజనాలు కల్పిస్తూ బ్రహ్మరథం పట్టేవారు. హీరోలు ఎన్నికలసమయంలో తమ సినిమాలను విడుదల చేయిస్తూ ప్రజలఅభిమానాన్ని క్యాష్ చేసుకునేవారు. ఎన్నికలలో ఘన విజయం సాధించేవారు. అయితే అభిమానుల ఆలోచనాసరళిలో మార్పు వచ్చింది. వారు రాజకీయాలను, సినిమాలను వేర్వేరుగా చూస్తున్నారు. అందువల్లనే నేటితరం హీరోలు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారు.

-జి.భారతీదేవి, కర్నూలు

## తీవ్రంగా పరిగణించాలి!

**న్యాయస్థానం** తీర్పు అమలుచేయకపోగా, అదే న్యాయస్థానానికి మంచం దిగలేనిఅనారోగ్యంతో ఉన్నానని తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారి ఆ పదవిలో కొనసాగడానికి అనర్హుడు. ఇప్పటం గ్రామరైతులుకోర్టులకు తప్పుసమాచారం ఇచ్చినకేసులో న్యాయస్థానం వారికి భారీజరిమానా విధించింది. మరి బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, లక్షలరూపాయల వేతనాలు పొందుతున్న అధికారులు కోర్టు ఆదేశాలను పాటించకపోగా కోర్టుకు తప్పుడుసమాచారం ఇవ్వడం తీవ్రంగా పరిగణించాలి. ఇటీవల కాలంలో ప్రభుత్వాధికారులు న్యాయస్థానం ఆదేశాలను ఏ మాత్రం గౌరవించడం లేదు. ఇందువలన అటు ప్రభుత్వానికి, ఇటు న్యాయస్థానాలకు సమాజానికి కూడా పలు విధాల నష్టం జరుగుతున్నది. రైతులకోన్యాయం, అధికారులకు మరో న్యాయం తగదు. న్యాయమూర్తులు ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొనిఆదేశాలు అమలుచేయని వారిపైకఠినచర్యలకు ఆదేశించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ద్వంద్వ ప్రమాణాలు తగదు!

**రాష్ట్రంలో** రోడ్లపై ర్యాలీలు, బహిరంగసభలు జరపకూడదని రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ జారీ చేసింది. ఈ నిబంధన వైకాపాకు కూడా వర్తిస్తుందని ప్రభుత్వ సలహాదారు మీడియా ముందుకు వచ్చి చిలకపలుకులు పలికారు. యధావిధిగా ప్రతిపక్ష నేతను ఆయననియోజకవర్గంలో కూడార్యాలీలు, సభలు జరుపుకోనీయకుండా అడ్డుకున్నారు. ఆపైన కేసులు బనాయించారు. అసలు ఆ జి.ఓ.కు చట్టబద్ధత లేదు. మరోవైపు మంత్రులు, వైకాపా నేతలు జాతీయ రహదారులపై సైతం ఊరేగింపులు, సభలు జరుపుతూ తమకు ఎటువంటి చట్టాలు, జి.ఓ.లు వర్తించవని తమ చేతులతో నిరూపిస్తున్నారు. రాష్ట్రం నడిబొడ్డున ఉంటున్న గవర్నర్ గారికి వేమీపట్టవు. వైకాపాకు కూడా వర్తిస్తుందన్న సజ్జల తేలు కుట్టిన దొంగలా మొహం చాటేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## పదవుల గౌరవం పోతుంది!

**రాష్ట్రంలో** మంత్రులు మాట్లాడుతున్న భాష రాయడానికి, ఉచ్చరించడానికి కూడా అనువుగా లేదు. వీరికి సభ్యసమాజం మన గురించి ఏమనుకుంటారో అన్న ఇంగితజ్ఞానం పూర్తిగా లోపించింది. టివిలు వీక్షించాలన్నా, ప్రతికలుచదవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన దుస్థితి నెలకొంది. భావితరాలు ఇలాంటివారికి ఎలాఅధికారం ఇచ్చారు అని నవ్వుకుంటారేమో? విద్యావంతులు సంకుచిత ఆలోచనలు పక్కనపెట్టి కుసంస్కారులు ప్రజాప్రతినిధులు కాకుండా అప్రమత్తం చేయాలి.

-జి.భారతీదేవి, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



## అమరావతి వార్త



సోమవారం గుంటూరు కలెక్టరేట్‌లో 'స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, చిత్రంలో డిఆర్వో చంద్రశేఖరరావు తదితరులు (గుంటూరు -ప్రభాతవార్త ప్రతినిధి)

# సమాజ అభివృద్ధికి విద్య బలమైన సాధనం

**-గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్**

**గుంటూరు, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏ సమాజమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్య అత్యంత బలమైన సాధనమని, విద్య పేదరికం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అన్నారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామం కౌండిన్యపురంలో సోమవారం జరిగిన ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన కౌండిన్య ఐఎఎస్ అకాడమీని ఆయన ప్రారంభించారు.. ఎపి, తెలంగాణలోని అర్హులైన పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఒక వ్యక్తి మంచి విద్యాధికునిగా మారినపుడు గణనీయమైన ఆదాయార్జనతో పేదరికం నుంచి బయటపడే అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. కౌండిన్యఎడ్యుకేషనల్ ట్రస్టు గత కొన్ని సంవత్సరాలల్లో సుమారు 4,500 మంది పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.96లక్షల ఉపకారవేతనాలు అందించటం అభినందనీయమని అన్నారు. సమాజంలో అర్హులైన బలహీన వర్గాల, విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన కౌండిన్య ఐఎఎస్ అకాడమీ ఔత్సాహిక విద్యార్థులకు మేలు చేకూర్చుతుందన్నారు. జాతీయ విద్యావిధానం -2020 విద్యారంగంలో పెద్ద సంస్కరణలను తీసుకొచ్చిందన్నారు. రాబోయే దశాబ్దాల్లో భారతదేశాన్ని విజ్ఞాన ఆధారిత వ్యవస్థగా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా, విజయవాడ పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా, జిల్లా కలెక్టర్ వెం.వేణగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ట్రస్టు వ్యవస్థాపకులు , మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఇవి నారాయణ, వాణిజ్య పన్నుల శాఖ మాజీ అదనపు కమిషనర్ వై.సత్యనారాయణ, ఆర్డీఓ ప్రభాకర్‌రెడ్డి, పెదకాకాని తహశీల్దార్ రత్నం, దాతలు, విద్యార్థులు పాల్గొన్నారు.





సోమవారం వెనిగండ్లలో ఉపకారవేతనాల పంపిణీ, ఐఎఎస్ అకాడమీ ప్రారంభోత్సవంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తదితరులు

## ఉత్సాహంగా కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్

# ముందస్తు సంక్రాంతి సంబరాలు

**అమరావతి, జనవరి 9, ప్రభావార్త ప్రతినిధి:**

కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం విజయవాడ కానూరులోని విఆర్ సిద్ధార్థ కాలేజీలో జరిగిన వేడుకల్లో





ముందస్తు సంక్రాంతి వేడుకల్లో సి.బి.ఓ.ఏ నేతలు, ఉద్యోగులు

ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా పాలొఁగ్గన్నారు.. ఈ కార్యక్రమంలో మహిళా అధికారులకు రంగోలి పోటీలు నిర్వహించారు. అంతేకాకుండా వినోదాత్మక ఆటల పోటీలు జరిపారు.. ప్రాచీన సాంప్రదాయాలను, తెలుగు సంస్కృతిని తెలియజేసేలా ఈ సంబరాలు నిర్వహిస్తున్నామని, సిబిఓఏ జనరల్ సెక్రటరీ రవికుమార్ తెలిపారు. అటు వర్క్‌లైఫ్‌ను ఇటు వ్యక్తిగత జీవితాన్ని సమంగా బ్యాలెన్స్ చేసుకునే మహిళా అధికారులకు ఇలాంటి కార్యక్రమాలు వారికి ఒత్తిడిని దూరం చేసి మరింత మానసిక ప్రశాంతతను కల్గిస్తాయన్నారు.. కార్యక్రమంలో విజయవాడ సర్కిల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ కల్యాణి, కెనరా బ్యాంకు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**దాచేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త:**

దాచేపల్లి పట్టణంలోని మెయిన్ బజారులో రూ.2.50కోట్లతో వేసిన సిసి రోడ్డును రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు ప్రారంభించడం జరిగింది. ముందుగా మంత్రి అంబటి రాంబాబుకు వైకాపా నేతలు కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. ముత్యాలం పాడు రోడ్డు గుండా రెడ్ల బజారులోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహాలక్ష్యమ్మ అమ్మవారి దేవాలయం వద్ద మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. మంత్రి అంబటి రాంబాబు కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం నడికూడి రైల్వ స్టేషన్ బిటిరోడ్డుకు శంఖుస్దాపన చేసారు. అనంతరం బంగ్లాలో ఆయన మాట్లాడుతూ అభివృద్దికి మారుపేరు వైకాపా అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పదయాత్రలో ఇచ్చిన హామీలను నురవేరుస్తున్నారని, వైకాపా పాలనలోనే రాష్ట్రం అన్నివిధలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యాక్రమంలో శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి తదితర వైకాపా నేతలు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.



# వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 9, ప్రభాతవార్త :**

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ఆయా కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని, సచివాలయాల్లో కార్యదర్శుల పనితీరు, స్థానిక సమస్యలపై ప్రతి



సోమవారం నోడల్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం ఏర్పాటు చేయనున్నామని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు. తొలుత కమీషనర్ జూమ్ యాప్ ద్వారా సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి సేవకు అందే అర్జీలు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. సిటిజన్ పర్సెప్షన్ సర్వేలో జాతీయస్థాయిలో గుంటూరు నగరం మొదటి స్థానంలో నిలవడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం నిర్వహించిన స్పందనలో 60ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 14, ఇంజనీరింగ్ 18, ప్రజారోగ్య విభాగం 8, రెవన్యూ విభాగం 14, ఉపాసెల్ 2, పరిపాలన విభాగం 3, అకౌంట్స్ విభాగం 1 ఫిర్యాదులు అందయని వాటిని నిర్ధేశిత గడువులోగా పరిష్కరిచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ రోజా, డిప్యూటీ కమీషనర్ శ్రీనివాసరావు, సిటిప్లానర్ మూర్తి, సిఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మి, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ, ఏసిపీలు, ఆర్ఓలు, ఈఈలు, ఎస్ఎస్, సూపరింటెంట్లు తదితరులుపాల్గొన్నారు.

# ప్రజలగోడు పట్టని సిఎం జగన్ పాలన

**-'తూర్పు'లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' లో తెదేపా నేతల ధ్వజం**

**గుంటూరు, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:**

గుంటూరు తూర్పు తెదేపా ఆధ్వ్యంలో నియోజకవర్గ పరిధిలో సోమవారం రాత్రి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ



పార్టీ పరిశీలకులు గుడపాటి శ్రీనివాస్, చిట్టాబత్తుని చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ పాలనలో పేదలు, మధ్యతరగతి ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం మరిచిందని పేర్కొన్నారు. అంతేకాకుండా మరోవైపు రహదారులకు కనీస మరమ్మతులు లేక ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారనిఅన్నారు. గుంటూరు నగరంలోని రహదారులు గుంతలమయం అయ్యాయని, అయినా వీటి గురించి పాలకులు పట్టించుకోవటం లేదని విమర్శించారు. పేదల సంక్షేమం ఎక్కడా కన్పించటం లేదన్నారు. టెండర్లు పిలిచినా స్థానిక ఎమ్మెల్యేలు కమీషన్ల కక్కుర్తితో రోడ్లు ఇలాంటి దుస్థితి చేరాయన్నారు. దోచుకోవటం, దాచుకోవటమే.. అన్నవిధంగా స్థానిక ఎమ్మెల్యే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. ఈసందర్భంగా తూర్పు పరిధిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రజలు తమ సమస్యలను తెదేపా నేతల దృష్టికి తీసుకొచ్చారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రాగనే ప్రజల సమస్యలన్నింటికీ తప్పక పరిష్కారం ఉంటుందని నేతలు హామీనిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# దాచేపల్లిలో మంత్రి అంబటి రాంబాబు పర్యటన దృష్య ఉద్రిక్త వాతావరణం

**దాచేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్దాపన ప్రారంభోత్సవ కార్య క్రమాల్లో సోమవారం పాల్గోననున్న నేపద్యంలో జనసేన పవన్ కళ్యాణ్ పై మంత్రి అంబటి రాంబాబు చేసిన



వ్యాఖ్యలు దృష్య ఆయనను అడ్డుకొనేందుకు జనసైనికులు సిద్దమయ్యారు. అడ్డుకుంటారన్న ముందస్తు సమాచారం మేరకు పట్టణంలోని జనసేన కార్యాలయాన్ని ముట్టడించిన పోలీసులు అయినప్పటికి జనసేన నేతలు అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై భైటాయించి నిరసన కార్యాక్రమం చేపట్టి అంబటి డౌన్ డౌన్ అంబటి రాంబబు గో బ్యాక్ అంటూ నినాదాలు చేసారు. నిరసన కారణంగా అద్దంకి-నార్కెట్‌పలి ్ల రహదారిపై భారీగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. జనసేన నాయకులను కార్యకర్తలను బలవంతంగా పోలీసుల వాహనాలలో స్దానిక పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.

# కఠినంగా గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రం

**--టార్గెట్ ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్**

**గుంటూరు విద్య, జనవరి 9, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రంలోని పలు ప్రశ్నలు కఠినంగా ఉన్నాయని, ప్రశ్నల సరళి బాగా లోతుగా ఇవ్వడంతో చాలామంది అభ్యర్థులు జవాబులు గర్తించలేని పరిస్థితులు ఏర్పడినట్లు టార్గెట్ ఐఎస్ అకాడమీ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. హిస్టరీ సబ్జెక్ట్ నుంచి వచ్చిన ప్రశ్నల్లో ఆధునిక చరిత్ర ప్రశ్నలు ఇవ్వలేదని, మొత్తంగా ప్రశ్నాపత్రం సివిల్ సర్వీసెస్‌ను నూరుశాతం పోలి ఉందని అన్నారు. అప్లికేషన్ ఓరియంటెడ్ మేథడ్స్‌ను ఫాలో కావడం వలన అభ్యర్థులకు సమయం సరిపోని పరిస్థితి వచ్చిందన్నారు. పేపర్-1, పేపర్-2లు కూడా ప్రశ్నల సరళీని పరిశీలిస్తే పిన్ పాయింట్‌గా ప్రిపేర్ అయిన అభ్యర్థులు మాత్రమే సమాధానాలు బాగా గుర్తించే వీలుగా ప్రశ్నలు అడిగిన తీరు ఉందన్నారు. రీజనింగ్ ప్రశ్నల విషయంలో కూడా గణితంతో అనుసంధానంగా ఉన్న అప్లికేషన్ మేథడ్స్ అభ్యర్థులను కొంత తికమకలకు గురి చేశాయన్నారు. 120ప్రశ్నలకు రెండుగంటలు సమయం అతలాకుతలం చేసిందని అభిప్రాయం వ్యక్తంచేశారు.

# నేడు అవగాహన...లో మనమూ పాడుదాం రండి కార్యక్రమం

గుంటూరు కల్చరల్, జనవరి 9, ప్రభాతవార్త :

అవగాహన సంస్థ ఔత్సాహిక గాయనీ గాయకుల కోసం ప్రతినెలా నిర్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమం జనవరి 10వ తేది మంగళవారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. వయస్సుతో నిమిత్తం లేకుండా ఎవరైనా వచ్చి సినిమాగీతాలు, పద్యాలు ఆలాపించవచ్చని అవగాహన సంస్థ విజ్ఞప్తిచేస్తుంది. ప్రసిద్ధ నేపథ్యగాయకులు కె.జె.జేసుదాసు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన పాటలను గాయకులు ఆలాపిస్తారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది. పాటల అభిమానులందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# మొక్కజొన్న తెగుళ్లపై దృష్టిపెట్టండి

**చాట్రాయి, జనవరి9, ప్రభాతవార్త** మొక్కజొన్న పంటకు ఆశిస్తున్న తెగుళ్లను రైతులు గమనించి నివారణా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి బి.శివశంకర్ చెపా ్పరు. మండలంలో పలు గ్రామాలలో మొక్కజొన్న పంటను పరిశీలించిన ఆయన మొక్కజొన్న పండించే రైతులు బ్యాక్టీరియా మరియు శిలీంద్రాల వల్ల కలుగు వ్యాధులను గమనించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పంటకు నీటిని ఎక్కువగా పెట్టటం, అధికముగా నత్రజని మరియు కాంప్లెక్స్ ఎరువులను వాడటం వల్లన బ్యాక్టీరియా కాండం తెగుళ్ల ఉద్రిక్తత ఎక్కువగా ఉంటుందని చెప్పారు. రైతులు



భూమిపై నుండి 3 నుండి 5 అంగుళాలపై నీటిడాగు మచ్చలు ఉండి కుళ్లినట్లు కనపడితున్నట్లు ఆయన చెప్పారు. వెంటనే దానికి బ్యాక్టీరియా తెగుళ్లుగా గుర్తించి 4 నుండి 5 కేజీల బ్లీచింగ పౌడర్‌ను ఒక ఎకరానికి చల్లి నీటిని ఇంకింపచేయాలని చెప్పారు. బ్యాక్టీరియా కాండం తెగుళ్లను వెంటనే నివారించుకోవాలని ఆయన కోరారు. శిలీంద్రలు కాపర్ ఆక్సీక్లోరైడ్ 2.5ఎం.ఎల్. 1 లీటరు నీటిని హెక్సాకోనోజోల్ 2 ఎం.ఎల్ లీటరుకు కలిపి పిచికారి చేయాలని చెప్పారు. దీనివల్ల తెగుళ్లను నివారించుకోవచ్చునని రైతులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి నివారించుకోవాలని ఆయన కోరారు.

# నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తుల అరెస్ట్

**- స్కాంలో కీలక నిందితుల పట్టివేత- గాంధీనగర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఫిర్యాదుతో వెలుగు చూసిన వైనం**

**విజయవాడ క్రైం, జనవరి 9, ప్రభాతవార్త** చాలా కాలంగా ఎవరి ఆధీనంలో లేని తనఖాలో ఉన్న, సరైన లింక్ డాక్యుమెంట్లు లేని స్థలాలను గుర్తించి, ఫోర్జరీ చేసి తప్పుడు దస్తావేజులను, ఫేక్ ఫ్యామిలీ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్‌లను సృష్టించి, ఆధార్‌కార్డ్‌లో పేర్లు, చిరునామాలను మార్చు చేసి, అసలు యజమానుల స్థానే వేరే వారిని ప్రవేశపెట్టి రిజిస్ట్రేషన్‌లు చేయించినట్లుగా విజయవాడ, గాంధీనగర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యన్నారాయణపురం పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో తీగ లాగితే డొంక కదిలింది. గతంలో గాంధీనగర్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అగ్నిప్రమాదం సంభవించి పలు రికార్డులు అగ్నికి ఆహుతయ్యాయి. దానిని అవకాశంగా మలుచుకున్న ఒక ముఠా, డాక్యుమెంట్ల కోసం ధరఖాస్తు చేసి, వాటి గురించి రిజిస్ట్రార్ ఆఫీసు కార్యాలయం వారు నాట్ ట్రేస్‌డ్ అని సర్టిఫికెట్ ఇవ్వగానే ఈ ముఠా రంగంలోకి దిగుతుంది. నకిలీలతో, నకిలీ డాక్యుమెంట్లతో నగరంలోని పలు విలువైన స్థలాలను ఈ ముఠా విక్రయించేసినట్లు సమాచారం. అయితే ఇందులో రిజిస్ట్రార్ కార్యాలయపు సిబ్బంది ప్రమేయం ఏమైనా ఉందా అనే విషయంపై కూడ పోలీసులు కూపీ లాగుతున్నారు. సోమవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో డిసిపి విశాల్ గున్ని ఈ కేసుపై విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ ముఠాలో కీలకమైన గుణదల, కుమ్మరిబజార్‌కు చెందిన తిరుమాని రాజ్‌చైతన్య , పూర్ణానందంపేటకు చెందిన సానం సాంబశివరావు, ఆంజనేయవాగు సెంటర్‌కు చెందిన శివకోటి మధు వెంకట సూర్యనారాయణ, కృష్ణలంకకు చెందిన చిప్పల పోతురాజు, గుణదలకు చెందిన తిరుమాణి ఉమామహేశ్వరరావులను అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. దర్యాప్తులో వీరందరూ కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవారని, కొంత కాలంగా ఎవరి ఆధీనంలో లేని, తగాదాలో ఉన్న లేక తనఖాలో ఉన్న సరియైన లింక్ డాక్యుమెంట్లు లేని స్థలాలను గుర్తించి, వాటిని సంబంధించి దస్తావేజులను విజయవాడలో నివసించే ఒక వ్యక్తి ద్వారా సృష్టించి, గాంధీనగర్ లోని ఒక నెట్ సెంటర్ నందు ఫేక్ ఫ్యామిలీ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్‌లను సృష్టించి, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్స్, షాపు నెం.8 నందు ఆన్‌లైన్ సర్వీసెస్ చేసి ఈ కేసులో నిందితుడైన సాంబశివరాంఉ కొంత మంది ఆధార్‌కార్డులలోని పేర్లను నిజమైన స్థల యజమానిగా మార్పులు చేసి, వారిని నిజమైన యజమానులుగా చూపిస్తూ తప్పుడు రిజిస్ట్రేషన్‌లు చేసి అధిక మొత్తంలో డబ్బులు సంపాదించారని తెలిపారు. ఇదే తరహాలో విశాఖపట్నం, మధురవాడలోని ఒక స్థల యజమానికి తెలియకుండా, వేరే వ్యక్తిని నిజమైన స్థల యజమానిగా చూపిస్తూ అతని స్థలాన్ని తిరుమాణి రాజ్ చైతన్య తన పేరు మీద తనఖా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని కూడ దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు. ఇంకా ఈ కేసులో మరి కొంత మంది నిందితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతుందని, త్వరలో వారిని కూడ అరెస్ట్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి విశాల్ గున్ని

# మహిళల అభివృద్దేద్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

**కర్లపాలెం, జనవరి9, ప్రభాతవార్త :** మహిళల అభివృద్ధే ప్రధాన అజెండాగానేటి ప్రభుత్వం ముందుకు వెలుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎలిషాబాబుఅన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్ ధనలక్ష్మి అధ్యక్షతన నెలవారి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిడివో ఎలిషాబాబు మాట్లాడుతూ నవరత్నాలలో వైఎస్ఆర్ చేయూత, పేదలందరికి ఇల్లు, వైఎస్ఆర్ సున్నావడ్డీ, వైఎస్ ఆర్ అసరా, అమ్మవడి వంటిపధకాలు మహిళల ద్వారానేకుటుంబానికి అందించటంతో పాటు వారి జీవన ప్రమాణాలుమెరుగుపర్చి కొనుగోలు శక్తిపెంచటం కోసం ప్రతి మహిళా పారిశ్రామిక



ఉత్పత్తి రంగాలు, వ్యాపారసేవా కార క్రమాలతోపాటు రాజకీయ రంగాలలో ముందుండాలని మహిళా ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి రిలయన్స్, హెచ్‌సిఎల్ ప్రోక్టర్ అండ్ గ్యామబుల్, ఐటిసి వంట మల్టిమిలినియర్ కంపెనీలతో ఎంఓయూ చేసుకోవడం తోపాటు ఆర్ధిక రుణపరిమితి రూ. 20లక్షలకు పెంచటముజరిగిందన్నారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకొని ప్రతి మహిళా లక్ష్యాధికారి కావాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి కల నిజంచేయాలనితెలియజేసారు. ఎపిఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండిఆర్ధిక పరిపక్వతసాధించటంజరిగిందన్నారు. వారిరుణచెల్లింపులు కూడా ప్రతి సంఘము రూ. 60వేల వరకు చెల్లిస్తున్న పరిస్ధితులు ఉన్నాయన్నారు. బ్యాంకుల తరుపున వసూళ్ల చేయడానికి బిసిపాయింట్‌లుఏర్పాటు చేయటము జరిగిందని వీరి ఆర్ధిక పరిస్థితి కేవలం రూ. 49వేలు మాత్రమే నని ఒక్క డ్వాక్రా సంఘం రుణము వసూలకు కూడా వీరు అర్హులు కాదని బిసి పాయింట్‌నందు సంఘాలు రుణచెల్లింపులు చేయరాదని మండల సమాఖ్యతీర్మాణం చేసిందన్నారు. బ్యాంకులో ఎవరైనారుణచెల్లింపులు తిరస్కరించనట్లయితే మండల సమాఖ్యకు తెలియజేయాలన్నారు. అదే విధంగా ఏవరైనాగెదెలు మేపుకోనే వారు ఉన్నయెడల ప్రతి ఒక్కరికిగెదెకొనుగోలు కోస ం అర్హత ఉన్నవారికి రుణం ఇప్పించటంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సెక్రటరీ నాగలక్ష్మి, సిసిలు శౌంఠి పూర్ణచంద్రరావు, శివకోటేశ్వరరావు, లక్ష్మి సోమేశ్వరి, అకౌంటెంట్ లక్ష్మి, గ్రామసంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశపు తొలిముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా

**బాపట్ల, జనవరి9, ప్రభాతవార్త :** భారత దేశపు మొట్టమొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అని అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో సోమవారం ముస్లీం మొట ్టమొదటి



మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా 192వ జయంతి సందర్భంగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ పఠాన్‌రాజేష్ మాట్లాడుతూ దేశంలో నే అస్పృశ్యులు, అణగారిన వర్గాల కోసం తన ఇంటినే పాఠశాలగా ఏర్పాటు చేసి సావిత్రిబాయి పూఏతో కలిసి వారికి విద్యాబుద్దులు నేర్పించి చైతన్య పరిచారన్నారు. సావిత్రిబాయి పూలే, మహాత్మాపూలేతో కలిసి వారికి ఆశ్రయం కల్పించి మహారాష్ట్రం అంతటా పర్యటించి ఈ నాటి స్త్రీ అభ్యుదయ వాదానికి స్త్రీ చైతన్యానికి అనాడే బీజం వేసిన గొప్ప మహిళ అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో పీరా సాహెబ్, రషీద్, షేక్ యాసిన్, రహమతుల్లా, కర్రా కిషోర్, ఆశ్వనీ, . దోనేపూడి రవి, . చిన్ని, ఎస్‌ఎం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పశువులలో సంబవించే చర్యవాధులపై రైతులు అవగాహన కల్గిఉండాలి

**బాపట్ల, జనవరి9, ప్రభాతవార్త :** పశువులలో సంబవించే చర్యవాదుల నివారణ చర్యల పట్ల రైతులు అవగాహన కల్గిఉండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎం. హేనుమంతరావు తెలిపారు. మండల పరిదిలోని మరుప్రోలు వారిపాలెం, ముత్తాయపాలెం గ్రామాల్లో ప్రత్యేక ఉచిత పశువైద్య శిభిరాన్ని జిల్లా పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్ద చర్యవ్యాదితో బాద పడుతున్న 32 తెల్ల పశువులకు వైద ్యం చేయడం జరిగిందన్నారు. ముద్దిచర్యవ్యాది



నివారణకు తీసుకోవల్సి న జాగ్రత్తలు, చికిత్స గురించి రైతులకు వివరించారు. వైద్యశిభిరంలో విజయవాడకు చెందిన రాష్ట్ర పశువ్యాది నివారణ ప్రయోగశాల సిబ్బ ంది హాజరై పుశువులలో రక్త నమూనాలు సేకరించారన్నారు. ఈ వైద్యశిభరంలో వైద్యులు ఎస్ మల్లిఖార్జునరావు, ఉపసంచాలకులు తెనాలి సహాయ సంచాలకులు పశువ్యాది నిరా ్ధరణ ప్రయోగశాలకు చెందిన శ్రీలక్ష్మి, ఎస్‌వెంకట సుబ్బారెడ్డి, సహాయసంచాలకులు జి. శంకరరావు, కంకటపాలెం పశువైదా ్యధికారి ఎన్ తిరుమలతేజ, సిబ్బ ంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలి

### -స్పందనకు 33 పిర్యాదులు

**బాపట్ల, జనవరి9, ప్రభాతవార్త:** పిర్యాదు దారుల పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు, . స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రజలు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి స్వేచ్ఛగా తమ సమస్యలు విన్న వించుకోవచ్చునన్నారు. ప్రజలు ఎంతో బాధతో వారి సమస్యల పరిష్కారం కోసం పోలీసు కార్యాలయాలకు



వస్తుంటార న్నారు. వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో వారి సమస్యలను విని సమస్య పరిష్కారం చేస్తామనే భరోసా కల్పించాలన్నారు. నిర్ణిత గడువులోపు పిర్యాది దారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. స్పందనలో వచ్చిన పిర్యాదులను సంబందిత స్టేషన్ అదికారులకు పంపి చట్ట పరిదిలో విచారణ జరిపించి బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూవివాధాలు, ఇతర సమస్యలకు చెందిన33 అర్జీలు వచ్చాయన్నారు. స్పందన పిర్యాదులు స్వీకరించినప్పటినుంచి సమస్య పరిష్కారం అయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన ఇన్‌చార్జ్ ఇన్స్ పెక్టర్ వి. మాలకొండయ్యలు పాల్గొన్నారు.

# తైక్వాండోలో మంగళగిరి విద్యార్థుల ప్రతిభ

**మంగళగిరి, జనవరి 9, ప్రభాతవార్త :** ఈనెల 6నుండి 8వ తేది వరకు తెలంగాణా రాష్ట్రంలో యూసఫ్‌గూడా పరిధిలోని కోట్ల విజయభాస్కరెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫస్ట్ సౌత్ ఇండియా తైకా ్వండో చాంపియన్‌షిప్ 2022-23పోటీల్లో గుంటూరు జిల్లా తరుపున మంగళగిరి నగరానికి చెందిన అభి తైక్వాండో క్లబ్ నుండి వివిధ పాఠశాలలకు చెందిన 8మంది విద్యారి ్ధని విద్యార్థులు హాజరై రెండు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు కోచ్



చిల్లపల్లి నరేంద్ర తెలిపారు. ఈ మేరకు మంగళగిరిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో క్యాడిట్ కేటగిరిలో 9వ తరగతి విద్యార్థి షేక్ ఇస్మాయిల్ సిల్వర్‌మెడల్, జూనియర్స్ విభాగంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఈ. వేదశ్రీ సిల్వర్ మెడల్ సాధించినట్లు నరేంద్ర తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించెందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**బాపట్లరూరల్, జనవరి9, ప్రభాతవార్త :** జిల్లాలో గణతంత్ర ధినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను అదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఈ నెల 26వ తేది పోలీసు పెరేడ్‌గ్రౌండ్స్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకో వాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేసే శకటాలు, స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని



అధికారులను అదేశించారు. పోలీసు గ్రౌండ్స్ లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు వచ్చే పిల్లలకు త్రాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. పోలీసు పెరేడ్‌గ్రౌండ్స్ లో పారిశుద్యకార్యక్రామలు చెపట్టాలన్నారు. స్ప ందన కార్యక్రమంలో వచ్చినఅర్జీలను వెంటనేపరిష్కరించాలని అదికారులను అదేశించారు. గతవారంలో వచ్చిన అర్జీలను పరిష్కరించాలని ఒకే సమస్య పై పదే పదే అర్జీలు వస్తే సహించేదిలేదన్నారు. మండల ప్రత్యేక అధికారులు పారిశుద్య కార్యక్రమాలు తనీఖీ చేయాలన్నారు. జిల్లాలోఅన్ని మండల గ్రామ పంచాయితిస్థాయిల్లో గణతంత్ర దినోత్సవాలనుఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార క్రమంలో జెసి కెశ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి, పశుసంవర్ధకశాఖజెడి హేనుమంతరావు, వ్యవసాయశాఖజెడి. సత్తార్, మత్స్య శాఖ జెడిసురేష్, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ప్రసాద్, సిపిఓ భరత్‌కుమార్, డిఎంహెచ్‌వో విజయమ్మ, ఫౌరసరఫరాలశాఖ డిఎస్‌ఓ విలియమ్స్, డిఎం. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 13న నూతక్కి హైస్కూల్లో అమృతోత్సవ వేడుకలు

**మంగళగిరి, జనవరి 9, ప్రభాతవార్త :** మంగళగిరి పరిధిలోని నూతక్కిలో గల శ్రీఅన్న పోతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమృతోత్సవ వేడుకలను 13వ తేది బుధవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాఠశాల స్థాపించి 75సంవత్సరాలు పూరైన సందర్భంగా అమృతోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు జొన్నల ప్రసాదరెడ్డి, భీమిరెడ్డి శివారెడ్డిలు తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ వేడుకల్లో పాల్గొనాలని తెలిపారు.

# ప్రకాష్‌నగర్‌లో భవన నిర్మాణ కార్మికుల సమావేశం

**తాడేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో ఆదివారం రాత్రి తాడేపల్లి పట్టణ క్రిస్ ్టయన్స్ అధ్యక్షులు కొట్టే శ్రీనివాస్, 7వ వార్డు అధ్యక్షులు కుందుర్తి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు కెటివి ప్రసాద్ అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదరిశ దారా దాసు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కార్మికుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమాలు, భీమా, ప్రోత్సాహాలు గురించి, ఈ వైసిపీ ప్రభుత్వం వచ్చిన



మూడున్నర సంవత్సరాల్లో కార్మిక రంగాన్ని అనుబంధంగా ఉన్న వ్యవస్థలను ఏ విధంగా నిర్వీర్యం చేసిందో కార్మికులకు వివరించడం జరిగిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మన జీవితాలు బాగుండాలన్నా కార్మికులందరూ ఏకతాటిపై కొచ్చి 2024లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీని అధికారంలోనికి తీసుకొచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి గోశాల రాఘవ, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి దాతల చేయూత

**అమృతలూరు, జనవరి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉత్తర ఎస్‌సి కాలనీలో పెరాలసిస్‌తో బాధపడుతున్న ఆరెమండ ఆనందబాబు కుటుంబానికి దాతలు సోమవారం చేయూతనందించారు. ఆనందబాబు మెడ నొప్పితో ఆస్పత్రిలో చేరి రెండు ఆపరేషన్లు ఫెయిల్ అవ్వటంతో రెండు కాళ్ళు, రెండు చేతులకు పక్షవాతం వచ్చి 2 సంవత్సరాలుగా మంచంలోనే ఉంటూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ నండూరి కార్తీక్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాలలో పెటి ్ట సహాయం కోరగా సుద్దపల్లి నాగరాజు తన మిత్రులు రూ. 14వేలు నగదు, శివంఫౌండేషన్ ఫౌండర్ శ్రీహరి రూ. 3వేలు వీరితోపాటు మరికొందరు స్పందించి అందించిన డొనేషన్‌తో రెండు



నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ కార్తీక్ మాట్లాడుతూ ఆనందబాబు కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగోలేదని తమకు తెలిసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగానే స్పందించి సహాయం అందించిన దాతలు సుద్దపల్లి నాగరాజు, శ్రీహరి, కీర్తి వెంకట్, పంతగాని ప్రవీణ్‌కుమార్, బుస్సా శరత్, ఈమని నాగరాజు, మన్నం రఘు, దాసరి బసవరాజులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవ ఎం వినయ్‌బాబు, అమృతలూరు మాజీ సర్పంచ్ కూచిపూడి సతీష్‌కుమార్, కార్తీక్ ఫౌండేషన్ సభ్యులు శివరామకృష్ణ, రవికుమార్, మోహన్ సాయి, గోపి తదితరులున్నారు.

# ఆళ్ళకు తెలుగు తేజం జాతీయ విశిష్ట సేవా పురస్కార ప్రదానం

**తెనాలి, జనవరి 9, ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాల్టిలో శ్రీ రాజారాజేశ్వరి పంక్షన్ హాల్‌లో తెలంగాణ పుడమి నాలుగవ వార్షికోత్సవ సంబరాల్లో తెనాలికి చెందిన కవి, రచయిత, ఆళ్ళ నాగేశ్వరరావుకు తెలుగుతేజం జాతీయ విశిష్ట సేవా సాహితీ పురస్కారం, పుడమి సాహితీ అధ్యక్షులు డా. చిలుముల బాలరెడ్డి పురస్కరించారు. అతిధులుగా కొలంక సంస్థాన రాజ వంశీయులు రాజారావు, వెంకట రాజగోపాలకృష్ణ, సుబ్బారావు, బహుదూర్, శ్రీనాథ మహాకవి వంశీయులు, డా. కావూరి శ్రీనివాసశర్మ, భక్త రామదాసు, కంచర్ల శ్రీనివాసరావు, గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు, గిడుగు వెంకట



నాగేశ్వరరావు, ఏనుగు లక్ష్మణ, మున్నెల్లి శివశంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

**తెనాలి, జనవరి 9, ప్రభాత వార్త :** పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా స్మశాన వాటికలు లేవని, ఇందు వల్ల పట్టణంలో మృతదేహాలను ఖననం చేసుకోవడానికి దహనం చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ దళిత సంక్షేమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తమనం భూషణం కార్యకర్తలతో కలిసి సోమవారం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందిస్తాం

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, జనవరి 9, ప్రభాతవార్త:** సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందిస్తామని, ఎవరూ అధైర్యపడవద్దని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి గడప గడపకు తిరిగి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ విప్లవం తెచ్చిన ఘనత జగన్‌దేనన్నారు. పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు సచివాలయ, వార్డు వాలంటీర్ వ్యవస్థను తెచ్చారన్నారు.



వీటి ద్వారా ప్రజలకు మేలు జరగడంతోపాటు లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభించాయన్నారు. జగనో ్మనరెడ్డి పాలనకు, గత ప్రభుత్వాల పాలనకు వ్యత్యాసాన్ని గుర్తించి ప్రజలందరూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం, వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, సర్పంచి ముద్రబోయిన తిరుపతయ్య, అక్కినాగరాజు, అంబటి వెంకటేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, భవనం వంశీరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేంద్రకుమార్ ముందు సమస్యలు ఏకరవు

**పొన్నూరు, జనవరి 9, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 25వ వార్డులో పర్యటించారు. నరేంద్రకుమార్ పర్యటన సందర్భంగా వార్డు ప్రజలు సమస్యలను ఏకరవు పెట్టారు. తమ ఫించన్ తీసేశారని ఒకరు, తమకు అర్హత ఉన్నా ఫించన్ ఇవ్వడం లేదని వేరొకరు, తమ వార్డులో కాలువలు సక్రమంగా లేవని మరొకరు, మునిసిపల్ సిబ్బంది తమ వార్డుకు వచ్చి శుభ్రం చేయడంలేదని ఇంకొకరు, చెత్త పన్ను వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మరికొందరు మహిళలు నరేంద్రకుమార్ ముందు తమ



గోడు వెళ్ళబోసుకొన్నారు. అందుకు స్పందించిన నరేంద్రకుమార్ రానున్న రోజుల్లో మన ప్రభుత్వం వస్తుందని, అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఒక్కసారి ఛాన్స్ అని ప్రజల కాళ్ళా వేళ్ళా పడడంతో జగన్మోహనరెడ్డికి అవకాశం ఇచ్చారని, ఇప్పుడు ఆయన పాలన ఏంటో చూశారుగా..? రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో టిడిపికి అవకాశం ఇచ్చి సమస్యలను సులువుగా పరిష్కరించుకోవాలని నరేంద్రకుమార్ సూచించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షేక్ సిలార్‌బాషా, మహ్మద్ గౌస్, బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, పన్నిమనేని కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణచౌదరి, బొర్రు రామారావు, యరసాని శ్రీరామమూర్తి, కత్తుల రవికిరణ్, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రామనామస్మరణతో మార్మోగిన స్వర్ణపురి

**పొన్నూరు, జనవరి 9, ప్రభాతవార్త:** హరే రామ...హరే రామ... రామ రామ....హరే హరే .... హరే కృష్ణ హరే కృష్ణ....కృష్ణ కృష్ణ హరే హరే...శ్రీ రామచంద్రభగవాన్‌కి జై....సీతామాతకు జై....లక్ష్మణ స్వామికి జై అనే నినాదాలతో స్వర్ణపురి పట్టణ పురవీధులలో మార్మోగిపోయాయి. పట్టణంలోని తెలగపాలెం రామమందిరంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా శ్రీ గోదాదేవి అమ్మవారికి భక్తులు సారె



సమర్పించారు. ఈ సందర్భంగా చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యులు మాట్లాడుతూ దీపారాధన పాశురాన్ని పురస్కరించుకొని విశేష దీపోత్సవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అమ్మవార్లకు సారె సమర్పించడం ద్వారా అన్నీ సుఖాలు, సుభాలు కలుగుతాయని చెప్పారు. సీతాదేవికి, గోదాదేవికి సారె సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. మేళ తాళాల మధ్య అమ్మవార్లకు సమర్పించే సారె దీపాలు, కాషాయ ధ్వజాలతో రామనామ సంకీర్తనలతో పొన్నూరు పట్టణంలో ప్రధాన వీధుల్లో ఊరేగింపు జరిపారు. అనంతరం దేవాలయంలో సారె సమర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుప్పావై పారాయణ సంఘం, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

**పొన్నూరు, జనవరి 9, ప్రభాతవార్త:** పట్టణంలోని అతి పురాతన దేవాలయమైన సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాలలో భాగంగా వేకువ జామునే అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. తిరుప్పావై పాశురములను పఠించారు. అర్చకస్వాములు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాథబాబు, పరాశరం కిషోర్‌లు ఉత్సవాలకు సంబంధించిన క్రతువును నిర్వహించారు. శ్రీ దాసాంజనేయస్వామివారి దేవాలయం ప్రధాన అర్చకుడు పరాశరం రఘునాథబాబు 24వ రోజు తిరుప్పావై పశురం యొక్క ప్రధాన్యతను వివరించారు. ఈ రోజు పాశురాన్ని మంగళాశాసన



పాశురం అంటారని చెప్పారు. భగవంతుణ్ణి తెలుసుకొన్న జీవుడికి రెండు రకాల దశాలు ఉంటాయన్నారు. వాటిలో మొదటిది జ్ఞాన దశ, రెండవది ప్రేమ దశ అని చెప్పారు. జ్ఞానదశలో భగవంతుడు ఎట్లాంటివాడో, తనూ ఎట్లాంటివాడో తెలుసుకోవడం. భగవంతుడు చాలా గొప్పవాడు, జగత్తును రక్షించేవాడు అని తెలుసుకోవడం. ఇక ఈ జ్ఞానం పండితే క్రమంగా ప్రేమ లేక భక్తి దశగా మారుతుందన్నారు. ఈ దశలో భగవంతునికున్న శక్తిని మరచి ఆయనకున్న సౌకుమార్యం, సౌశీల్యం అనే గుణాలను చూస్తాడు. ఇత తను అజ్ఞానిని అని మరచి తనే భగవంతుణ్ణి రక్షించుకోవాలని అనుకుంటాడు. తనని రక్షించేవాడని భావించే అతను, భక్తితో పాటు ఈ నాడు తాను భగవంతుణ్ణి రక్షించుకోవాలి అన్నట్టుగా మారుతాడు. ఏదైనా ఒక వస్తువు విలువైనది అని మనకు తెలిస్తే మనం ఎట్లా అయితే రక్షించుకుంటామో అట్లానే. అందుకే మనం ఆలయాల్లో తలుపులు, తాళం అని ఇలా చేస్తుంటాం. జగత్ రక్షణ చేసేవాడికి మనం రక్షణ ఏంటి కనుక, అది ప్రేమచే చేస్తాం. దృష్టిదోషం తొలగుగాక అని కర్పూరం ఎట్లా అయితే హరించుకుపోతుందో అట్లా దాషాలన్నీ హరించుగాక అని మంగళం పాడతాం అని పాశురం యొక్క సారాంశాన్ని వివరించారు. అనంతరం శ్రీ గోదాదేవి అమ్మవారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలోకి వేంచేపు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నారికేళాలు, కథలీఫలాలు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు.

# వైభవంగా శ్రీ మహాసుదర్శన హోమం

**తెనాలి, జనవరి 9, ప్రభాత వార్త :** మండల పరిధిలోని సంగంజాగర్లమూడి సమీపంలో కూడలి నందు వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ మహాసుదర్శన హోమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు నారాయణం రఘురామచార్యులు, వెంకట కిరణ్‌కుమార్, రఘురాంల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పంచామృత అభిషేకం, పూజలు, శ్రీ సుదర్శన హోమాధి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు. వైఖానసం ఆగమ పండితులు వైదిక క్రతువును ఆగమోక్తంగా నిర్వహించి శ్రీమహా సుదర్శన హోమం విశిష్టతను వివరించారు. తెనాలి, పొన్నూరు శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, కిలారు వెంకట రోశయ్యలు కార్యక్రమంలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు వేదాశీర్వచనం చేసి స్వామి విశేష వస్త్రాన్ని, ప్రసాదమును అందజేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ధనుర్మాసం పర్వదినాలలో సందర్శించుకోవడం సంతోషకరంగా ఉందని అతిదులు పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి తోడ్పడతామని పేర్కొన్నారు. అర్చకులు శ్రీ మహాసుదర్శన హోమం విశిష్టతను వివరించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సంగంజాగర్లమూడి సర్పంచ్ జయనాగలక్ష్మీ, రవీంద్రబాబు, ఆలయ ఈవో పి. రామకోటేశ్వరరావు, స్థానికులు నాగమోతు రామారావు, మాజీ ఎంపీటీసీ సుబ్బయ్య, ఎం. శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రజక జన సేవా సంఘం నూతన కమిటీ

**రొంపిచర్ల, జనవరి 9 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణ రజక జన సేవా సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా సోమవారం ఎన్నికైంది. అధ్యక్షునిగా ఎం.హరిప్రసాద్ (అంజి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా కొత్తపల్లి వెంకటేష్, కోశాధికారిగా జి.వెంకటనరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దుర్గపార్వతీ, వైస్ ప్రెసిడెంట్‌గా



ఎం.లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, జాయింట్ సెక్రటరీలుగా బి.శ్రీనివాసరావు, చెరుకూరి శంకర్, ఎం.ఆంజనేయులు, అంకారావు, సకిల శ్రీనివాసరావు, మహిళా కన్వీనర్‌గా నూతలపాటి శివలీలా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి రాంబాబు, దావులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**నరసరావుపేట, జనవరి 9 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్పందన కార్యక్రమంలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్‌కు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



చింతల పాలెం గ్రామంలో కౌలు రైతు మృతిచెంది ఏడాది గడుస్తున్నా ఎటువంటి న్యాయం చేయలేదన్నారు. అదే విధంగా రావిపాడు గ్రామంలో వికలాంగునికి పెన్షన్ అందించాలని కోరారు. రావిపాడు, యల్లమంద, పెట్లూరివారిపాలెం గ్రామాలలో పోలింగ్‌బూత్‌లను యధావిధిగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు డాక్టర్ అరవింద్‌బాబు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎన్ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నరసరావుపేట, జనవరి 9 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాల 1979-1982 బికాం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. అప్పటి పూర్వ విద్యార్థి, ప్రస్తుత కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాగసరపు



సుబ్బరాయగుప్తా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 40 సంవత్సరాల తర్వాత పాల్గొన్న తమ సహచర విద్యార్థులు ఒకరినొకరు తమ అనుభవాలను పంచుకున్నారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు విద్య సేవలు, చలివేంద్రం, కర్మల సత్రం, ప్రసూతిశాల వంటి అనేక సేవా కార్యక్రమాలు తమ కుటుంబ పెద్దలు నిర్వహించారని నాగసరపు సుబ్బరాయగుప్తా వివరించారు. కార్యక్రమంలో అప్పటి గురువులు సి.సత్యనారాయణ, వై.సత్యనారాయణ, నాగభూషణం, రెడ్డి సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, రాజా శంకరరావు, హరిహరనాథశాస్త్రీలను సత్కరించారు. పూర్వ విద్యార్థులు దేసు నాగేశ్వరరావు, కె.వెంకయ్య, పాపారావు, బ్రహ్మయ్య, వెంకటేశ్వరరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మల్లయ్య పాల్గొన్నారు.

# రొంపిచర్లలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**రొంపిచర్ల, జనవరి 9 ప్రభాతవార్త :** రొంపిచర్లలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం పర్యటించారు. మునమాక, అలవాల గ్రామాలలో పర్యటించిన ఆయన అనారోగ్యంతో మృతిచెందిన అడుసుమల్లి బిక్షపతి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో టిడిపి పార్టీ బలోపేతానికి బిక్షపతి చేసిన సేవలను కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అలవాల గ్రామంలో పర్యటించి గ్రామంలో ఇటీవల మృతిచెందిన సుబ్బాయమ్మ దశదిన కార్యక్రమాల్లో డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, బాలకోటిరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రొంపిచర్ల తహాశీల్దార్‌గా అంకారావు

**రొంపిచర్ల, జనవరి 9 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండల తహాశీల్దార్‌గా జి.అంకారావు ఉద్యోగ బాధ్యతలను సోమవారం స్వీకరించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దార్‌గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా బదిలీపై ఆయన రొంపిచర్ల మండలానికి వచ్చారు. స్థానిక తహాశీల్దార్‌గా సేవలందిస్తున్న జె.శ్రీనివాసరావు మంగళగిరికి బదిలీపై వెళ్ళారు. తహాశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన అంకారావుకు కార్యాలయ సిబ్బందితో పాటు మండలంలోని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో



ఉండి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు కృషి చేస్తానని తహాశీల్దార్ అంకారావు తెలియజేశారు.

# ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ వేడుకలు

**నరసరావుపేట, జనవరి 9 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ వేడుకల పరిచయ కార్యక్రమం సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. బిఫార్మసీ, ఫార్మ-డి మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశ వేడుకలను నిర్వహించడం సంతోషమని సభలో పాల్గొన్న కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలిపారు. అదే విధంగా విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు కళాశాలలో కల్పించిన మౌలిక వసతులను తెలియజేశారు. ఉన్నత స్థాయికి చేరుకునేందుకు విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫార్మసీ రంగంలో వచ్చే నూతన సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ముందుకు వెళ్ళాలని ఛైర్మన్ శేషగిరిరావు విద్యార్థులకు




సూచించారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్‌పర్సన్ ఎల్.జయచంద్రరాజు, మాజీ విద్యాధికారి పి.ఆర్.గీత, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ అశోక్‌కు సత్కారం

**నరసరావుపేట టౌన్, జనవరి 9 ప్రభాతవార్త :** ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మానిటరింగ్ మెంబర్ మల్లెల అశోక్‌ను సోమవారం యునైటెడ్ ఫాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో మెంబర్‌గా ఎన్నికైనటువంటి మల్లెల అశోక్‌ను అభినందించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పదవులు



చేపట్టాలని వారు ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత మల్లెల అశోక్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, కార్యక్రమ నిర్వాహకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు జోషి, కృపాదానం, సైమన్ పీటర్, రత్నశేఖర్, రవి, రాయన్న పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# 8,9,10 వార్డుల తెదేపా అధ్యక్ష,కార్యదర్శులు, బూత్‌లెవల్ కన్వీనర్స్‌తో సమీక్షా సమావేశం

**చిలకలూరిపేట, జనవరి9, ప్రభాతవార్త:** పట్టణంలోని టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జి పఠాన్ సమద్‌ఖాన్ పరిధిలో ఉన్న 8,9,10 వార్డుల అధ్యక్ష,కార్యదర్శులు మరియు బూత్‌లెవల్ కన్వీనర్లతో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు నియోజకవర్గంలో ఒక్క పనికూడా చేయలేదన్నారు. ప్రజా సమస్యలను



గాలికి వదిలేశారని, ఈ విషయాన్ని ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లాలని తెలిపారు. అనంతరం "ఇదేంఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం, "ఓటర్ల జాబిత పరిశీలనుతీరు" తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర యువనాయకులు మద్దిబోయిన శివ, చిలకలూరిపేట రూరల్ మండలాల అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, వార్డు నాయకులు అళ్ల సీతారామరెడ్డి, 161వ బూత్ కన్వీనర్, 9వ వార్డు అధ్యక్షుడు ఒంటిపులి వెంకట్, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి రాయి పద్మ, మండవ వెంకట్రావు, వాడల సాంబయ్య, 162వ బూత్ కన్వీనర్ జొన్నలగడ్డ ఫ్రాన్సిస్, 158వ బూత్ కన్వీనర్ మోతుకూరి వెంకట శివరాం, రాయి సుబ్బారావు, షేక్ బడేమియా, 10వ వార్డు నాయకులు ఎస్ఎం కమాల్‌భాష, అధ్యక్షుడు షేక్ అజారుద్దిన్, సెక్రటరి, 160వ బూత్ కన్వీనర్ షేక్ దరియావలి, 163వ బూత్ కన్వీనర్ అబ్దుల్ మజీద్, 164 బూత్ కన్వీనర్ షేక్ రసూల్, బిఎల్‌యులు షేక్ కరిముల్లా, మహమ్మద్ రఫీ, అమరామణికుమార్, 8వ వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి, కొత్త కోటేశ్వరరావు, మురుకొండ మల్లిబాబు, గోపిదేశి గంగాధర్, తాడికొండ సుబ్బారావు, కురిచేటి సాయిబాబా, కురిచేటి వీరబ్రహ్మం, గోపిదేశి వెంకటేష్, కొమ్మనబోయిన సుందరరావు, గోపిదేశి గణేష్, గోపిదేశి హరికృష్ణ తదితరరుల పాల్గొన్నారు.

# మహిళలందరూ చైతన్యంతో ముందుకు రావాలి

**చిలకలూరిపేట జనవరి9, ప్రభాతవార్త:** మహిళలందరూ చైతన్యంతో ముందుకు వచ్చి మోసపూరిత వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించాలని టిడిపి మహిళా నేతలు అన్నారు. సోమవారం మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుసారం పార్టీ కార్యాలయంలో మహిళా జాగృతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు పోపూరి లక్ష్మీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా ఎనా న్నరై మహిళా ప్రదాన కార్యదర్శి అడుసుమల్లి కృష్ణప్రియ, బోడెపూడి రూపావతి, మాజీ ఎంపిపి, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మానం విజేతలు పాల్గొన్నారు. ఈ




సందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో మహిళలకు రక్షణలేదని మహిళల విషయంలో ప్రభుత్వం తీరు ఆక్షేపణీయం అన్నారు. బెటర్ సొసైటి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా నాయకులు షేక్ జరీనా సుల్తానా, మిరియాల రత్నకుమారి, అమరా రమాదేవి, పోపూరి లక్ష్మీ, అద్దంకి అనితాబాయి, రాయి పద్మ, షేక్ నజూన బేగం, పాములపాటి శివకుమారి, జంగా సుజాత, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కునల ప్రమీల, కంచర్ల కరుణ, షేక్ గౌసియా, ఎ లక్ష్మీ, ఎస్‌కె హనీఫా, ఎన్ ఉదయలక్ష్మీ, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, మద్దిబోయిన శివ, అంబటి సోంబాబు, ముల్లా కరిముల్లా, తన్నీరు పుల్లారావు, షేక్ అజారుద్దిన్, ఒంటిపులి వెంకట్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# 27వ వార్డులో టిడిపి నాయకుడు షేక్ మహబూబ్‌భాష కుటుంబ సభ్యులకు పరామర్శ

**చిలకలూరిపేట, జనవరి9, ప్రభాతవార్త:** పట్టణంలోని 27వ వార్డులో టిడిపి నాయకుడు షేక్ కాలేషవలి తండ్రి మహబూబ్‌భాష ఇటీవల మృతి చెందారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం 27వ వార్డులోని మహబూబ్‌భాష నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని



తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టెల్లాకు ట్రైసైకిల్ అందజేత

**చిలకలూరిపేట, జనవరి9, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎయంజి సంస్థ ఆదరణలో ఉన్న స్టెల్లా అనే అనాథ వికలాంగ బాలికకు సంస్థ డైరక్టర్ కె అరుణ్‌కుమార్ మహంతి నూతన సంవత్సర కానుకగా ఆమె సులభంగా కదలికకు అనుకూలంగా ఉండే ట్రైసైకిల్‌ను బహుకరించారు. వివరాలు ఇలా ఉన్నాయి స్టెల్లా ను నెలల పాపగా ఉన్నప్పుడే ఆమె తల్లిదండ్రులు ఎయంజిలో విడిచిపెట్టారు అప్పటినుంచి స్టెల్లా భాద్యతలు సంస్థ చూస్తుంది. స్టెల్లాకు రెండు చేతులు, మరియు కాళ్లు పెరగలేదు, ఆమె అవసరాలన్ని ఎయంజి సంస్థ తీరుస్తున్నది. సోమవారం డాక్టర్ కె అరుణ్‌కుమార్ మహంతి



స్టెల్లాకు ట్రైసైకిల్ బహుకరించిన అనంతరం మాట్లాడుతూ ఎయంజిలో ఆమె ప్రేమించబడుతుంది, మరియు ఆమె అవసరాలన్ని సంస్థ అందిస్తుందని, అలాంటి పిల్లలకు సహాయం చేయడం శ్రేయస్కరం అన్నారు.

# పేదలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ


**చిలకలూరిపేటటౌన్, జనవరి9, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పట్టణంలోని 11వ వార్డులో ఉన్న పేదలకు ఒక్కొక్కరికి 6కేజిల బియ్యం, మరియు దుప్పట్లను 90 మందికి అందచేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధినేత షేక్ జాన్ సైదా మాట్లాడుతూ 90మందికి 5 క్వింటాళ్ల బియ్యం , 90 దుప్పట్లు పంపిణీ చేశామని పేదలకు ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ సనావుల్లా, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మున్సిపల్



ప్రతిపక్ష నేత షేక్ అబ్దుల్ రవూఫ్, బివిరెడ్డి, గొంటు శ్రీనివాసరెడ్డి, షేక్ కరిమాల్లా, మానుకొండ శేషిరెడ్డి, సుభాని, క్రీస్తు కాలనీ దాసు, జమ్మలమడక ఆదిబాబు, శ్రీకాంత్‌రెడ్డి, వలి, యూసూబ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన ఛైర్మన్‌గా తోట రాజేంద్రప్రసాద్

**చిలకలూరిపేట, జనవరి9, ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన తోట రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. తోట రాజేంద్రప్రసాద్ ప్రముఖ న్యాయవాదిగా పట్టణ ప్రజలకు సుపరిచితులు తోట రాజేంద్ర ప్రసాద్ గతంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగారు. వారి తండ్రి తోట భరతుడు కూడా గతంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా పదవి నిర్వహించారు. కాగా తోట రాజేంద్రప్రసాద్ నియామకం పట్ల పట్టణ ప్రముఖులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



# బిజెపి బలోపేతానికి కృషి

**నకరికల్లు, జనవరి 9 ప్రభాతవార్త :** బిజెపి పార్టీ బలోపేతానికి సమైక్యంగా కృషి చేస్తామని బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీ కామినేని హనుమంతరావు సోమవారం తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఆయనతో పాటు నాయకులు శెట్టి హనుమంతరావు, ఏలూరి శశికుమార్, జి.కృష్ణమోహన్ మాట్లాడారు. జిల్లా పార్టీ తరపున సైదారావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమైన వని



తెలిపారు. జనవరి 1న రాష్ట్రంలోని జిల్లాలకు అధ్యక్షులను, రాష్ట్ర కార్యవర్గ సభ్యులను అధిష్ఠానం నియమించిందన్నారు. పార్టీ శ్రేణులు క్రమశిక్షణ కలిగి ఉండి ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బిజెపి అని అన్నారు. సమిష్టిగా మాత్రమే పార్టీ నిర్ణయం తీసుకుంటుందని నాయకులు కామినేని హనుమంతరావు, ఎస్.హనుమంతరావు, శశికుమార్, కృష్ణమోహన్‌లు తెలిపారు.

# ఐగ్రో పాఠశాలలో 6వ వార్షికోత్సవ వేడుకలు

**నరసరావుపేట, జనవరి 9 ప్రభాతవార్త :** ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో 6వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ సోమవారం తెలియజేశారు. పాఠశాల ఆవరణలో జరిగే వేడుకలకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరౌతారని ఆయన తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ఛైర్మన్ పి.మురళి, ప్రిన్సిపాల్ డి.వి.శేషసాయి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి తమ పాఠశాలను ఆదరిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రోత్సహం అందిస్తున్న స్నేహితులకు, శ్రేయోభిలాషులకు స్వాగతం పలుకుతున్నట్లు తెలియజేశారు.



సాయంత్రం 5 గంటల నుండి ప్రారంభమయ్యే వేడుకలలో ముఖ్యఅతిథుల సందేశాలతో పాటు విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అలరిస్తారని, విజయవంతం చేయాలని ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ ఈ సందర్భంగా కోరారు.

# వక్ఫ్‌బోర్డు భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి : ఎంఐఎం

**నరసరావుపేట టౌన్, జనవరి 9 ప్రభాతవార్త :** వక్ఫ్‌బోర్డుకు చెందిన భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఎంఐఎం మౌలాలి, మస్తాన్‌వలి, కరిముల్లాలు కోరారు. జిల్లా కలెక్టర్‌కు ఈ మేరకు వారు వినతిపత్రం అందజేశారు. లింగంగుంట్ల పిడబ్ల్యూడి వర్క్‌షాప్ 16ఎ సర్వే నెంబర్‌లో 40 సెంట్లు, 16 బిలో 7 ఎకరాల భూమి వక్ఫ్‌బోర్డుకు చెందినది ఉందన్నారు. గతంలో దీనిపై జిల్లా అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ చేపట్టిన భూ రీసర్వేలో వక్ఫ్‌బోర్డు భూమిని గుర్తించి అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఈ సందర్భంగా ఎంఐఎం నాయకులు కోరారు.

# ఘనంగా "ప్రజాసంకల్ప పాదయాత్ర" కార్యక్రమం

**చిలకలూరిపేట, జనవరి9, ప్రభాతవార్త:** ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో ఉన్న వైసిపి కార్యాలయంలో వైఎస్ఆర్ విగ్రహనికి వైసిపి నాయకుడు విడదల గోపి ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరంభారీ కేక్ కట్‌చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 20వ వార్డులో నూతన పెన్షన్లు పంపిణీ

**చిలకలూరిపేట, జనవరి9, ప్రభాతవార్త:** పట్టణంలోని 20వ వార్డులో ప్రభుత్వం నూతనంగా పంపిణీచేసిన పెన్షన్లను, మరియు రూ2,500 నుండి రూ2,750కు పెంచిన ఫించన్లను మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బడేబై, డీలర్ దరియావలి, జిలాని,వసీం, మరియు వార్డులోఎని వైసిపి నాయకులు పాల్గొని పంపిణీ చేశారు.



# కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**చిలకలూరిపేట, జనవరి9, ప్రభాతవార్త:** రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు గత రెండు రోజులనుంచి బిజెపి నాయకులు బిసి సంక్షేమ హస్టళ్లను సందర్శించి స్దితిగతులను తెలుసుకుంటున్నారు. సోమవారం బిసి సంక్షేమ హస్టళ్ల వసతి సౌకర్యాలను మెరుగుపరచాలని కోరుతూ నరసరావుపేటలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్



లోతేటి శివశంకర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హస్టళ్లలో వసతి సౌకర్యాలను మెరుగు పరచి, నియామకాలను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా అద్యక్షుడు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా రాష్ట్ర ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ఓబిసి ఇన్‌చార్జి తానికొండ సురేష్ యాదవ్, మరియు ముఖ్య నాయకులు ఎ లక్ష్మణ్, ఆదిమూలం గురుస్వామి, కె కళ్యాణ దుర్గారావు, పొత్తూరి బ్రహ్మనందం, జె రాయుడు, గుమ్మా బాలకృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయశాఖ సలహాదారుడు జ్వాలాపురం శ్రీకాంత్‌కు ఘనసత్కారం

**చిలకలూరిపేట, జనవరి9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ సలహాదారుగా నియమించిన జ్వాలాపురం శ్రీకాంత్‌ను సోమవారం రాష్ట్ర బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ళ శ్రీనివాసు, బూరుగుపల్లి రామకృష్ణలు కలసి అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్చకులుఎదుర్కొంటున్న



సమస్యలు, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని శ్రీకాంత్ తెలిపినట్లు అన్నారు.

# సొసైటి ఫర్ సోషల్ ట్రాన్స్‌ర్మేషన్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన సదస్సు

**నాదెండ్ల, జనవరి9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్లలో గ్రామ సచివాలయ పోలీసులకు సైబర్ క్రైమ్స్, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో సంస్ద కౌన్సిలర్లు రవిరాజు, పృద్విరాజులు సోమవారం అవగాహన సదస్సును పోలీస్ స్టేషన్‌లో



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాస్కరరావు మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్, ఆన్‌లైన్ మోసాలపట్ల సొసైటి ఫర్ సోషల్ ట్రాన్స్‌ర్మేషన్ కౌన్సిలర్ అందించే విలువైన సమాచారాన్ని మహిళా పోలీసులు క్షేత్రస్దాయిలోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండలంలోని అన్ని గ్రామాల సచివాలయ మహిళా సిబ్బందితోపాటు మురళికృష్ణ, బొంతా నాగరాజు, మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేద ప్రజల మోముల్లో ఆనందం

**మాచర్ల, జనవరి 9 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేద ప్రజల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తోందని వైసీపీ నేతలు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్పయాత్ర ముగిసి నాలుగేళ్లు అయిన సందర్భంగా పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ప్రజలంతా



జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు. పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా అవి నేరుగా ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారని వివరించారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురకా కిషోర్, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, అబ్దుల్ జలీల్, యరబోతుల శ్రీనివాసరావు, పాండు, యర్రాకుల సిద్ధయ్య, అప్పి శ్రీను, వేముల కల్యాణి, అనంతరావమ్మ, మేకపోతు రామాంజిరెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గృహంలో చోరీ

**: 50 గ్రాముల బంగారం, రూ. 20 వేల నగదు అపహరణ**

**గురజాల, జనవరి 9 ప్రభాతవార్త:** పట్టణంలోని కోట్ల బజారులో సోమవారం మధ్యాహ్నం చోరీ జరిగింది. ఒర్సు వెంకటేశ్వర్లు గృహంలో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి తాళాలు పగులకొట్టి 50 గ్రాముల బంగారం, రూ. 20 వేల నగదు, సెల్‌ఫోన్‌ను అపహరించారు. సాయంత్రం ఇంటికి వచ్చిన వెంకటేశ్వర్లు దొంగతనం జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చోరీ జరిగిన గృహానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## తైక్వాండో పోటీల్లో గురజాల విద్యార్థి ప్రతిభ

**గురజాల, జనవరి 9 ప్రభాతవార్త:** తైక్వాండో చాంపియన్ షిప్ అండర్-12 విభాగంలో పట్టణంలోని ఎస్సీ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి కత్తి ఆకాష్ తన ప్రతిభను చూపి సిల్వర్ మెడల్ సాధించాడు. హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో ఈనెల 6, 7, 8 తేదీల్లో జరిగిన పోటీల్లో ఆకాష్ 28 కిలోల



వెయిట్ కేటగిరిలో ఈ పతకాన్ని సాధించినట్లు కోచ్ హనుమాన్ తెలిపారు. సోమవారం ఆకాష్‌ను పాఠశాలలో ఎంఈవో ఎస్వీఆర్ ప్రసాద్, ఉపాధ్యాయులు సన్మానించారు.

## గర్భిణీలకు మెరుగైన వైద్యం

**కారంపూడి, జనవరి 9 ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ బత్తుల దుర్గారావు సోమవారం తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్‌లో భాగంగా గర్భిణీలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ



చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యాన ఉచిత భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్టు పి నవ్య, డాక్టర్ ఎం రమ్య తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మారిన అంగన్‌వాడీ కేంద్రాలు

**కారంపూడి, జనవరి 9 ప్రభాతవార్త:** ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు మెరుగైన పౌష్టికాహారం అందిస్తుంటే అంగన్‌వాడీ టీచర్లు కేంద్రాలకు అందుబాటులో లేకుండా పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం అందించడం లేదని ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాకానివారిపాలెం, చిన కొదమగుండ్ల, పెద కొదమగుండ్ల అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ



కేంద్రాల పనితీరును పరిశీలించి రికార్డులను తనిఖీ చేసి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వడీ కేంద్రాలకు టీచర్లు సక్రమంగా అందుబాటులో లేరని, పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం కూడా సక్రమంగా అందడం లేదని, ఈ విషయంపై జిల్లా ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని చాటిన వ్యక్తి ఎన్టీఆర్

**కారంపూడి, జనవరి 9 ప్రభాతవార్త:** తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని టీడీపీ సీనియర్ నేత పంగులూరి అంజయ్య అన్నారు. సోమవారం టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ 40 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కారంపూడిలోని టీడీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే




దేవుళ్లు అనే నినాదంతో పార్టీ స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ప్రతి పేద వానికి కూడు, గూడు కల్పించి కిలో రూ. 2 కే బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. సంక్షేమ పాలన అందించిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్, చప్పిడి రాము, తక్కెళ్ల బాలకృష్ణ, తుపాకుల రత్తయ్య, గోరంట్ల నాగేశ్వరరావు, కాల్వ పేరయ్య, గమిడి పూర్ణయ్య, బవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కర్నాటి మహేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాపుల గురించి మాట్లాడే నైతికహక్కు మంత్రి అంబటికి లేదు

**--రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడాలి --తెదేపా నగర అధ్యక్షుడు డేగల**

**గుంటూరు అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త :** కాపుల సంక్షేమాన్ని విస్మరించి కాపుల ప్రయోజనాలకు తూట్లు పొడుస్తున్న మంత్రి అంబటి రాంబాబుకు కాపుల గురించి మాట్లాడే నైతికహక్కు లేదని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ విమర్శించారు.సోమవారం తెదేపా జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల



సమావేశంలో డేగల మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఆరోపించారు.రాష్ట్ర టిడిపి కార్యదర్శి వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ చంద్రబాబు ను పవన్‌కల్యాణ్ కలిస్తేవైకాపా నేతలకు ఎందుకంట భయమని నిలదీశారు.చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలయికతో జగన్‌రెడ్డి ముఠాదోపిడి,నేరాలు,ఎప్రజావ్యతిరేక పాలనకు చరమగీతమవుతుందని జగన్‌రెడ్డికి వణుకు ప్రారంభమైందన్నారన్నారు.మంత్రులు నోటికి వచ్చినట్లు పచ్చి అబద్దాలు మాటా ్లడుతూ ప్రజల్ని తప్పుదోవ పటి ్టస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాపు జాతి ప్రయోజనాలను జగన్‌రెడ్డి కాళ్ళ దగ్గర తాకట్టుపెట్టారు.మీకు దమ్ముంటే కాపు కార్పొరేషన్ మీద శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.కార్యక్రమంలో బొబ్బిలి రామారావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించేందుకు అందరూ కలిసి రావాలి

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, జనవరి 9,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం వైకాపా ప్రభుత్వంలో ఖూని అయిందని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందని, ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచక పాలనపై పోరాడేందుకే రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం అయ్యాయని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక 25వ వార్డులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు ఆదివారం భేటీ అయి రాష్ట్రంలోని అనేక సమస్యలపై, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించడం జరిగిందన్నారు. అయితే దీన్ని వైకాపా మంత్రులు వివిధ రకాలుగా విమర్శలు చేశారన్నారు. అంటే వైకాపా ప్రభుత్వానికి, నాయకులు ఓటమి భయం పట్టుకుందన్నారు. రాష్ట్రంలో లక్షలాది పెన్షన్లు తొలగిస్తూ పెన్షన్ వారోత్సవాలు నిర్వహించుకోవడం సిగ్గుచేటన్నారు. 25వ వార్డులో వివిధ రకాలకు చెందిన పేదలున్నారని, ఈ ఒక్క వార్డులోనే వివిధ కారణాలను చూపి 100మంది పెన్షన్లు తీసేశారన్నారు. నియోజకవర్గంలో రెండు వేలు పెన్షన్లు తీసేయడం జరిగిందన్నారు. మునిసిపల్ పరిధిలో 500పెన్షన్లు తీసేశారన్నారు. తీసేసిన పెన్షన్లు అన్నీ తెచ్చే వరకు టిడిపి బాధితుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు న్యాయం జరిగేందుకు ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందించడం జరిగిందన్నారు. జగన్మోహనరెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే పెన్షన్ రూ.3వేలు ఇస్తామని మాట తప్పారన్నారు. అదే విధంగా 45సంవత్సరాలు దాటిన ప్రతి మహిళలకు పెన్షన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ ఊసెత్తకపోవడం మహిళలను మోసం చేయడమేనన్నారు. జగన్‌రెడ్డి పాలనలో సంక్షేమం సంగతి ఎలా ఉన్నా పేదలందరూ సంక్షోభాన్ని



ఎదుర్కొంటున్నారన్నారు. 2014లో 20లోపు వున్న పెన్షన్లను 2019నాటికి 35వేలకు పెంచిన ఘనత టిడిపిదేన్నారు. రూ.200ల నుంచి రూ.2వేలు పెంచిన ఘనత నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదేనన్నారు. 45సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇస్తే బడ్జెట్ ఎక్కువ అవుతుందనే సాకుతో చేయూత పేరుతో రూ.18,500ఇచ్చి చేతులు దులుపుకొన్నారన్నారు. అదే ప్రతి ఒక్కరికీ ఇవ్వకుండా అంక్షలతో కొద్ది మందికి మాత్రమే ఇస్తున్నారన్నారు. ప్రజలందరూ ఆలోచన చేయాలని, రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని కాపాడేందుకు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు సిద్ధం కావాలన్నారు. జీవో నెం.1ద్వారా ప్రభుత్వం ప్రతిపక్షాలను కంట్రోల్ చేయాలనుకోవడం అవివేకమన్నారు. నల్ల చట్టాల ద్వారా ప్రజలను కంట్రోల్ చేయలేరన్న విషయాన్ని జగన్‌రెడ్డి గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీవోను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్లు షేక్ సిలార్‌బాషా, షేక్ మహమ్మద్ గౌస్, యరసాని శ్రీరామమూర్తి, పిన్నమనేని కోటేశ్వరరావు, బాజావలి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజీసాహెబ్, ఫణి, బుద్దా వెంకట శివయ్య, రమాదేవి, అబ్దుల్లా వేలంద్ల హనుమంతరావు, లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు, అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్పయాత్రకు నాలుగు వసంతాలు పూర్తి

**-ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, జనవరి 9,ప్రభాతవార్త:** ప్రజా సంకల్పయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల యొక్క నాడిని తెలుసుకొని, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఏది అవసరమో గుర్తించి, అందుకు సంబంధించిన నవరత్నాలను తెచ్చి పక్కాగా అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే చెల్లుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజా సంకల్పయాత్ర చేపట్టి సోమవారానికి నాలుగు వసంతాలు పూర్తి అయిన సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ కుటుంబం ప్రజలకు మేలు చేసే కుటుంబమన్నారు. పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారన్నారు. జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన అనేక కార్యక్రమాలు ఇతర రాష్ట్రాల్లో కూడా ప్రవేశపెట్టేందుకు అక్కడి ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయన్నారు. మనం ఒకరిని ఫాలో అవడం కాకుండా మనల్ని ఇతరు ఫాలో అయ్యే విధంగా పాలన చేస్తున్న ఘనత జగన్‌కే సాధ్యమన్నారు. ప్రతిపక్ష పార్టీలు జగన్మోహనరెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక, మనుగడ ప్రశ్నార్థకమవుతుందనే భయంతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలకు చేరువ అయిన జగన్మోహనరెడ్డిని ఏదోక విధంగా ఓడించాలనే ఉద్దేశంతోనే ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం అవుతున్నాయన్నారు. మనం చేయలేనన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు జగన్మోహనరెడ్డి చేశారు. ఇదే విధంగా జగన్మోహనరెడ్డి మరిన్ని కార్యక్రమాలు చేసుకొంటూ పోతే మన మనుగడ ఏం కావాలనే అక్కసుతోనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ ఒక్క పథకంలో




కూడా అవినీతి అక్రమాలకు తావులేకపోవడంతో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై పల్లెత్తు మాట అనలేకపోతున్నాయన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా, ప్రతిపక్షపార్టీలు అన్ని ఏకం అయినా జగన్మోహనరెడ్డిని ఏమీ చేయలేరన్నారు. జగన్మోహనరెడ్డి బలం, బలగం ప్రజలేనని ఎమ్మెల్యే కిలారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి కర్లపూడి రమేష్, ఆకుల వెంకటేశ్వరరావు, భవనం వంశీరెడ్డి, నయీంబాషా, అంబటి వెంకటేశ్వరరావు, మోపర్తి ప్రమీల, గేరా కుమారి, గేరా సంజీవ్, ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, కొల్లేరు శ్రీనివాసరావు, బొద్దులూరి రంగారావు, దాసరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## పశు ప్రదర్శనలకు విశిష్టమైన స్థానం ఉంది..

**రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ**

**కొల్లిపర,జనవరి 9 ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో పశు ప్రదర్శనలకు విశిష్టమైన స్థానం ఉందని..అంతరించి పోతున్న పశు సంపదను పరిరక్షించాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించటం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపర చెంచల రామిరెడ్డి ఇటుక పరిశ్రమలో డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి,అన్నాబత్తుని సత్యన్నారాయణ,గుదిబండి వెంకటరెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి వృషభరాజముల బండ లాగుడు బల ప్రదర్శన పోటీల్లో జూనియర్స్ విభాగంలో గెలుపొందిన ఎడ్లజత బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకటరమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి రకాల కార్యక్రమాలు నిర్వహించటం యువతకు..రైతాంగానికి ఉత్సాహాన్ని..ఆనందాన్ని.ఆహ్లాదాన్ని నింపుతాయన్నారు.వైసీపీ నేత,ఎడ్ల పందేల నిర్వాహకుడు ఈమని హరికోటిరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ తరపున పశు ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని చెప్పటంతో ఎంతో మంది సమాజ నిర్మాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించారని వారి సహకారాన్ని మరువ లేమన్నారు.రాబోయే కాలంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు దాతలు ప్రోత్సాహన్ని అందించి సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.తెలుగు వారి సంస్కృతిని రాబోయే తరాలకు కూడా అందించాలనే దృక్పదంతో తమ సంస్థ తరపున కృషి చేస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలన్నారు.తెలుగువారి సంస్కృతీ సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అనంతరం జూనియర్స్ విభాగంలో అత్తోట శిరీష చౌదరి ఎడ్ల జతకు ప్రథమ స్థానం దక్కించుకుంది.శివకృష్ణ చౌదరి రెండవ స్థానం కైవశం



చేసుకుంది.డి.రోహన్‌బాబు మూడవ..మేకా కృష్ణమోహనరావు నాల్గవ స్థానాల్లో గెలుపొందాయి.ఎం.కాశయ్య ఐదవ,యల్లం సాంబశివరావు ఆరవ,ఏలూరి గణేష్‌రెడ్డి ఏడవ స్థానం,కాకర్ల సురేష్‌బాబు ఏనిమిదవ స్థానాలు దక్కించుకున్నాయి.సంకూరి మంగమ్మనాయుడు తొమ్మిదవ,కొప్పుల తిమ్మారెడ్డి ఎడ్ల జత పదోస్థానంలో నిలిచాయి.గెలుపొందిన వీరందరికి రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ,ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌లు శ్రేష్టపామ్స్ చైర్మన్ నెర్ల కుటుంబరెడ్డి,బొమ్ము జగదీష్‌రెడ్డి,తీయగూర పున్నారెడ్డి,ఈమని హరికోటిరెడ్డి,బొంతు వెంకటేశ్వరరెడ్డి,ఈదా శ్రీరామ్‌కృష్ణారెడ్డి,తిరుమల సుబ్బారెడ్డి,ఈదా హర్షవర్ధనరెడ్డి,చిరసాని వెంకటరెడ్డి అందజేసిన రూ.4 లక్షల 40 వేల నగదును బహుమతులుగా అందజేసారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి,చెంచల రామిరెడ్డి,అల్లం బాపిరెడ్డి,అవుతు హర్షవర్ధనరెడ్డి,అడపా నారాయణరెడ్డి,జొన్నల శివారెడ్డి,ఈదా హర్షవర్ధనరెడ్డి,అవుతు నగేష్‌రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పిటి అవధానికి సత్కారం

**తెనాలి, జనవరి 9, ప్రభాత వార్త :** ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా సోమవారం సాహితీవేత్త రచయిత గాయకుడు పి.టి. అవధానిని తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరి ంచారు. కార్యక్రమంలో కేసన కోటేశ్వరరావు, ఎస్‌కె వెంకటేశ్వర సాహెబ్ కుమార్ బాల



సుందరం, వెంకట ప్రతాప్, జి.లక్ష్మణరావు, పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పావరపు రాఘవరావు, సాంబశివరావు, నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల హామీ మేరకు నిరవధిక నిరాహారదీక్ష విరమణ

**--సామాజిక వేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు**

**గుంటూరు విద్య., జనవరి 9, ప్రభాతవార్త :**

పెదగొట్టిపాడు గ్రామ సాంఘీక బహిష్కరణ సంఘటనలో నిందితులపై ఎఫ్ఐఆర్ చేసి అరెస్టు చేయాలని కోరుతూ సామాజిక వేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందరబాబు ఆధ్వర్యంలో ఈద్వా,అపాయ,పెద్దగొట్టిపాడు,గ్రామ ఈద్వా కమిటీ ఆధ్వర్యంలో సాంఘిక బహిష్కరణ బాధితులందరూ




పెద్దగొట్టిపాడు సాంఘిక బహష్కరణ సంఘటనంలోన 71మంది నిందితులను అరెస్టు చేయాలని కోరుతూ గతంలో కలెక్టరేట్,ఎస్పీ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించి ఫిర్యాదుచేయడం జరిగింది.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ త్వరలోనే బాధితులందరికీ న్యాయం చేసి నింధితులకు శిక్ష పడేవిధంగా చేస్తామని హామీ ఇవ్వడంతో నిరవధిక నిరాహార దీక్ష విరమించినట్లు సామాజిక వేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు మీడియాకు తెలిపారు.కార్యక్రమానికి కొచ్చర్ల మార్తమ్మ,కొచ్చర్ల శ్రావణి,బూసి జ్యానమ్మ,బూసి మరియమ్మ,బూసి మౌనిక,బూసి సౌరమ్మలు పర్యవేక్షించగా గ్రామ నాయకులు పిల్లి శాంసన్,జొన్నలగడ్డ మరియదాసులు పాల్గొన్నారు.

## అత్యాధునిక సాంకేతికతతో ఆవిష్కరణ

గుంటూరు విద్య, జనవరి 9, ప్రభాతవార్త : అత్యాధునిక సాంకేతికతతో నూతన ఆవిష్కరణలో భారతదేశం ఇతర దేశాల కంటే ఎంతగానో ముందుందని ఈ నేపథ్యంలోనే స్మార్ట్ ఫోన్ బ్రాండ్ రియల్ మీ,తన కొత్త స్మార్ ్ట ఫోన్ రియల్ సిరీస్లో,రియల్ మీ 10ప్రవేశపెట్టినట్లు రియల్ మీ ఇండియా సీఈవో,వైస్ ప్రెసిడెంట్ మాధవ్‌సేథ్ తెలిపారు.ఆధునీకరించిన టెక్నాలజీతో ఎన్నడూ చూడని ఫీచర్స్,పనితీరు ఎలా లేదు లేదని అన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు

**తెనాలి, జనవరి 9, ప్రభాత వార్త :** పదో తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న వారికి ఈనెల 12వ తేదిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సోమవారం జాబ్‌మేళా వివరాలు తెలియజేస్తూ షుమారు వెయ్యి మందికి పైగా ఉద్యోగ అవకాశాలు



కల్పిస్తున్నామని, పదివేల రూపాయల నుండి రూ.20వేల వరకు వేతనం ఉంటుందని, రానున్న రోజుల్లో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఈ మేరకు జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అక్కిదాసు కిరణ్‌కుమార్, బూరెల దుర్గాప్రసాద్, దేసు శ్రీనివాసరావు, మన్నవ ప్రభాకర్, తాడిబోయిన రమేష్, తోట రఘు, కఠారి హరీష్, కనపర్తి అనిత, కాళిదాసు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు సత్యనారాయణకు ఎమ్మెల్యే ఘన నివాళి

**తెనాలి, జనవరి 9, ప్రభాత వార్త :** ఉమ్మడి రాష్ట్రాల ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి, దివంగత అన్నాబత్తుని సత్యనారాయణ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సోమవారం సత్యనారాయణ సమాధి వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ



కుటుంబం రాజకీయంగా ఎదిగి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తెనాలి పట్టణాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించిన ఘనత ఉందన్నారు. తండ్రి బాటలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశీస్సులతో ముందుకు తీసుకువెళ్తానన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**తెనాలి, జనవరి 9, ప్రభాత వార్త :** ఏపీ ఉద్యోగుల సంఘం తెనాలి యూనిట్ అధ్యక్షులు కొంగల రవికుమార్ దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అందేబాల చంద్రమౌళి ఆధ్వర్యంలో తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుదర్శనశాస్త్రి, వంకదార సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# కర్ణాటకలో పెరుగుతున్న ఎన్నికల వేడి

## కొత్త నియోజకవర్గాన్ని ఎంచుకున్న మాజీ సిఎం సిద్దరామయ్య



**బెంగళూరు, జనవరి9:** దేశంలో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం మొదలైంది. ఈ యేడాది ఏకంగా ఎనిమిది రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పోరు జరగనుంది. తెలంగాణ సహా కీలక రాష్ట్రాలు ఎన్నికలను ఎదుర్కొనబోతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి, ప్రతిపక్ష యుపిఏకు ఇది అత్యంత కీలకమైన సంవత్సరం. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా భావించే ఈ పోరులో పైచేయి సాధించడానికి కసరత్తు షురు చేశాయి ఆయా పార్టీలన్నీ. కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, త్రిపుర, మేఘాలయాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ యేడాది ప్రథమార్థంలో ఐదు, ద్వితీయార్థంలో మూడు రాష్ట్రాలకు ఎన్నికలు షెడ్యూల్ కానున్నాయి. ఫిబ్రవరి, మార్చి నెలల్లో తొలి ఐదింటికీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటం ఖాయంగా కనిపిస్తోంది. ఇది మినీ సార్వత్రిక ఎన్నికలను తలపిస్తున్నాయి. పొరుగునే ఉన్న కర్ణాటకలో ఈ యేడాది మార్చి, ఏప్రిల్‌లో పోలింగ్ షెడ్యూల్ అయ్యే అవకాశం ఉంది. మే నాటికి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం దాదాపు ఖాయమే. ఎప్పట్లాగే ఈ దఫా కూడా ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సారథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్, జనతాదళ్ మధ్య ముక్కోణపు పోటీ ఏర్పడుతుందనే అంచనాలు ఉన్నాయి. అదే సమయంలో తెలంగాణ సిఎం కెసిఆర్ సారథ్యంలోని భారత్ రాష్ట్ర సమితి కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రతిపక్ష నేత సిద్ధరామయ్య కొత్త నియోజవర్గాన్ని ఎంచుకున్నారు. ఎపి సరిహద్దులకు ఆనుకుని ఉండే కోలార్ నుంచి ఆయన బరిలో దిగనున్నారు. కొద్దిసేపటి కిందట ఆయనే ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తాను కోలార్ నుంచి పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. కోలార్ స్థానాన్ని ఆయన ప్రకటించారు గానీ అక్కడే ఓ చిన్న మెలిక కూడా పెట్టారు సిద్ధరామయ్య. తాను పోటీ చేయదలుచుకున్నప్పటికీ పార్టీ అధిష్టానం ఇందుకు అంగీకరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కోలార్‌లో జరిగిన బహిరంగసభలో మాట్లాడారు. ఈ ప్రాంతంనుంచి పోటీ చేయడం వల్ల బిజెపి ప్రభావాన్ని గణనీయంగా తగ్గించినట్లవుతుందని వ్యాఖ్యానించారాయన. 2018 నాటి ఎన్నికల్లో జెడిఎస్‌తో కలిసి తామే అధికారంలోకి వచ్చామని, బిజెపి అప్రజాస్వామికంగా తమ ప్రభుత్వాన్ని కుప్పకూల్చిందని ధ్వజమెత్తారు. 2018 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో సిద్ధరామయ్య బాగల్‌కోట్ జిల్లాలోని బాదామి స్థానం నుంచి ఘన విజయం సాధించారు. అంతకుముందు ఆయన మైసూర్‌లోని వరుణ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి కూడా నియోజకవర్గాన్ని మార్చుకున్నారు. ఇప్పుడు కోలార్ నుంచి బరిలో దిగనున్నట్లు ప్రకటించారు. దీనికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆమోద ముద్ర వేయాల్సి ఉంది.

# అంజలి ప్రమాదం కేసులో

# ఆరుగురు నిందితులకు 14రోజులు జ్యుడీషియల్ కస్టడీ



**న్యూఢిల్లీ, జనవరి 9:** దేశరాజధానిలో సంచలనం సృష్టించిన అంజలి కారుప్రమాదం కేసులో ఆరుగురు నిందితులకు 14రోజులపాటు జ్యుడిషియల్‌కస్టడీ విధించారు. 20 ఏళ్ల యువతిని 13 కిలోమీటర్లపాటు కారులో ఈడ్చుకువెళ్లిన నిందితులను పోలీసులు అరెస్టుచేసారు. వీరందరినీ రోహిణి కోర్టులో హాజరుపరిచారు. విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా విచారణ జరిపిన న్యాయమూర్తి వీరికి జ్యుడిషియల్ కస్టడీ విధించారు. మరో నిందితుడు అశుతోష్ బెయిల్‌కోసం దరఖాస్తుచేసారు. ఈకుట్రవెనుక మొత్తంకూపీ లాగేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరంచేసారు. అశుతోష్ పాత్ర ఎంతమేర ఉందన్న అంశంపై విచారణచేస్తున్నారు. మొత్తం 20 మంది సాక్షుల వాంగ్మూలాలను రికార్డుచేసారు. వారికి తదుపరి రిమాండ్‌లేకుండా జ్యుడిషియల్‌కస్టడీకి ఆదేశించాలని పోలీసులు కోరారు. అశుతోష్ పాత్ర భిన్నంగా ఉందని, డ్రైవింగ్‌లైసెన్స్ లేని మనిషిని వెంటబెట్టుకుని వచ్చాడన్నారు. అంతేకాకుండా ఈరూటు సుదూరంగా ఉందని తమవద్ద ఆరు సిసిటివి ఫుటేజిలున్నాయని, వాటిలో ఒకటి ఇద్దరు నిందితులు కిందికి దిగిపోయారని, ప్రమాదం తర్వాత వీరు అక్కడినుంచి దిగివెళ్లిపోయినట్లు తేలింది. అంతేకాకుండా కారుకింద ఎవరో ఉన్నట్లు కూడా గుర్తించారన్నారు. ప్రతి ఒక్క నిందితుడిని ముఖాముఖీ విచారణచేసామని దీనితో మరో సాక్ష్యం లభించిందన్నారు. ఇపుడు వారంతా సిసిటివి ఫుటేజ్‌లతో ముఖాలను గుర్తిస్తున్నామని, ఫేస్‌రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగించి గుర్తిస్తున్నట్లు తెలిపారు. కారుకింద ఒక మహిళ పడిందన్న విషయమే నిందితులకు తెలియదని కారులో బిగ్గరగా మ్యూజిక్ వేసుకోవడం వల్లనే ఇలా జరిగిందని నిందితులు వివరించారు. పోలీసులు విచారణలో నిందితులు చివరకు తమ కారుకింద ఒక మహిళ చిక్కుకుని ఉన్నట్లు ఒప్పుకున్నట్లు కోర్టుకు తెలిపారు. తాము ఈకేసులో నిందితులకు వినికిడిపరీక్షలుకూడా చేస్తున్నట్లు తెలిపారు. ఇక అశుతోష్ బెయిల్ విజ్ఞప్తిని మంగళవారం విచారించనున్నారు. 20 ఏళ్ల అంజలిసింగ్ తన స్నేహితురాలితోకలిసి ఇంటికి తిరిగి వస్తుండగా ఆమెను ఒక కారు ఢీకొట్టింది. రాత్రిసుమారు రెండు గంటలప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ఆమె కాలు ఒకటి కారు ముందుచక్రంలో ఇరుక్కునిపోయింది. దీనితో ఆమెను 13 కిలోమీటర్ల దూరం కారు ఈడ్చుకుని వెళ్లింది. సుల్తాన్‌పురినుంచి ఖంజ్‌వాలావరకూ కారు ప్రయాణించింది. అయితే ఆమె స్నేహితురాలు ఆవలివైపు పడిపోయి స్వల్పగాయాలతో ఇంటికి పరుగులుపెట్టింది. నిందితులు ఆ సమయంలో మద్యం సేవించి ఉన్నారని హత్యకు ఉద్దేశ్యపూర్వకంగా ప్రయత్నించినట్లు కేసు నమోదు చేసారు. నిర్లక్ష్యంతో వేగంగా కారునడిపి హత్యకు కారకులయ్యారని మరో కేసు నమోదుచేసారు. రాత్రివేళల్లో డ్యూటీల్లో ఉన్న ఇన్‌స్పెక్టర్లు ఇకపై తమ లైవ్ లొకేషన్లు షేర్‌చేయాలని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎస్‌హెచ్‌ఒలు, యాంటి టెర్రరిస్టు అధికారులు, బ్రేవో అధికారులుకూడా లైవ్‌లొకేషన్లు షేర్‌చేయాలని డిసిపి ఆదేశించారు. రాత్రి 12నుంచి ఉదయం నాలుగు గంటలవరకూ వారి పొజిషన్లను పంపించాలన్నారు. పోలీసస్టేషన్‌ను డిసిపి అనుమతిలేకుండా ఎవ్వరూ విడిచి వెళ్లవద్దన్నారు. ఇక కారుప్రమాదంలో అంజలి సింగ్‌కు 40బాహ్యగాయాలున్నట్లు తేలింది. చర్మం చీరుకు పోవడంతో ఆమె ఎముకలన్నీ బయటికి కనిపించాయని ఆటోప్సీలో వైద్యులు తెలిపారు.

# కాన్పూర్‌లో 5 రోజుల్లోనే 98మంది అకాల మరణం

## గుండెపోటు, మెదడుపోటు వల్లేనని తేల్చిన వైద్య నిపుణులు



**కాన్పూర్, జనవరి 9:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో గుండెపోటు, మెదడుపోటు మరణాలు అనూహ్యంగా పెరగడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఐదు రోజుల్లోనే గుండెపోటు, మెదడుపోటుతో బాధపడ్తూ 98మంది చనిపోయారు. వారిలో 44మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, మరో 54మంది చికిత్స కోసం ఆస్పత్రుల్లో చేరకముందే ప్రాణాలిడిచారు. ఈ వివరాలను కాన్పూర్‌లోని లక్ష్మీపత్ సింఘానియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ వెల్లడించింది. అతిశీతల వాతావరణమే ఈ అనూహ్య మరణాలకు కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

గత వారం రోజుల్లో 723మంది హృద్రోగులు తమ ఆస్పత్రికి వచ్చారని ఆ సంస్థ పేర్కొంది. ఒక్క శనివారం రోజే 14మంది గుండెపోటుతో మరణించారని తెలిపింది. ఆరుగురు చికిత్స పొందుతూ మృతి చెందగా, ఎనిమిది మంది ఆస్పత్రికి చేరుకునేలోగానే ప్రాణాలు విడిచారని ఆ సంస్థ తెలిపింది. ఎస్‌పిఎస్ హార్ట్ ఇనిస్టిట్యూట్‌లో 24 గంటల్లోనే మరో 14మంది చనిపోయారు. ఈ ఇనిస్టిట్యూట్‌లో 604మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో 54మంది కొత్త పేషెంట్లు అని ఈ సంస్థ పేర్కొంది. లక్నోలోని కింగ్‌జార్జి మెడికల్ యూనివర్సిటీకి చెందిన కార్డియాలజీ స్పెషలిస్ట్ ఒకరు ఈ మరణాలపై స్పందించారు. చలికాలంలో అతిశీతల వాతావరణం ఏర్పడినపుడు గుండెపోటు ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఇది వృద్ధులకు మాత్రమే కాదని, టీనేజర్లకు కూడా ప్రమాదమేనని ఆయన హెచ్చరించారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వెచ్చని వాతావరణంలో ఉండాలని ఆయన సూచించారు. సాధ్యమైనంత వరకు బయట తిరగకుండా ఇళ్లల్లోనే ఉండాలని సూచించారు. ఉత్తర భారత్‌లో ఇటీవల సగటు ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడం వల్లే ఇలాంటి అనూహ్య మరణాలు సంభవిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# రూ.32వేలకోట్లతో అయోధ్య నగరం సమగ్రాభివృద్ధి


## అయోధ్య రామమందిరం కోసం మౌలికవనరుల ఏర్పాట్లు



**అయోధ్య,జనవరి 9:** అయోధ్యరామమందిరనిర్మాణాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికలలోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు అటు కేంద్రం, ఇటు యూపి ప్రభుత్వాలు భారీ ఎత్తున కృషిచేస్తున్నాయి. ఇప్పటికే అయోధ్యరామమందిరాన్ని వచ్చే ఏడాదిజనవరి ఒకటవ తేదీ ప్రారంభిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించిన నేపథ్యంలో ఆలయం అభివృద్ధికి మొత్తం అయోధ్యనే 32వేల కోట్లతో అభివృద్ధిచేసేందుకు చర్యలుచేపట్టింది. 2047 నాటికి ఏటా పదికోట్లకుపైగా భక్తులు అయోధ్యను సందర్శించేవీలుగా ఈప్రాజెక్టు అమలవుతోంది. అయోధ్యను ప్రపంచ పర్యాటక ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మార్చడానికి 37 ఏజెన్సీలు అమలుచేసిన 264 ప్రాజెక్టులు వీటిలోఉన్నాయి. ఆలయ నిర్మాణానికి సుమారు రూ.1800 కోట్లు ఖర్చుచేయగా ఈ మొత్తం విరాళాలద్వారా స్వీకరిస్తున్నారు. 2024లోభారత రాజకీయాలపై ఆలయ ప్రభావం అంచనావేసేముందు డిసెంబరు 30 నాటికి బ్రహ్మాండమైన రామజన్మభూమి ఆలయగ్రౌండ్‌ఫ్లోర్‌మాత్రమే సిద్ధంఅవుతుంది. అందులో రాంలాలా విగ్రహాలను ఏర్పాటుచేసి వచ్చే ఏడాది జనవరిలోనే భక్తుల సందర్శనార్థం తెరస్తారు. ఆలయట్రస్ట్‌ప్రజల సందర్శనకోసం తెరవడానికి ముందు మొత్తం ఆలయాన్ని సిద్ధంచేయడానికి వేచి ఉండదు. 2024 డిసెంబరు 30 నాటికి ఆలయం మొదటి, రెండవ అంతస్తులుపూర్తికావడానికి మరో ఏడాదిపడుతుంది. 71 ఎకరాలకు మించిన విస్తీర్ణంలో ఉన్న ఈ మొత్తంసముదాయం 2025లో సిద్ధం అవుతుందని నిర్మాణకమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా తెలిపారు. కొత్త ఆలయంలో రాంలాలా విగ్రహాలుప్రతిష్టిస్తారని వెల్లడి అయింది. అదేక్రమంలో కొత్త రాముడి విగ్రహాన్ని సుమారు మూడు అడుగుల ఎత్తు ఉంటుంది. తద్వారా విగ్రహాలు 19 మీటర్లదూరంనుంచి భక్తులకు దర్శనమిస్తాయి. ఈ ఆలయ జీవితకాలం వెయ్యిసంవత్సరాలకుపైగా ఉంటుందని ట్రస్ట్ వెల్లడించింది. ఇందుకోసం అయోధ్యనగర అభివృద్ధి మొత్తం 32 వేలకోట్ల విలువైన 264 ప్రాజెక్టులు నడుస్తాయి. హైవేలు, రోడ్లు, మౌలికసదుపాయాలు, టౌన్‌షిప్‌లు గ్రాండ్ ఎంట్రన్స్, మల్టీస్టాండర్డ్ పార్కింగ్ సౌకర్యాలు, కొత్తవిమానాశ్రయాలు రాబోతున్నాయి. వాటిలో రూ.22,500 కోట్లవిలువైన 143 ప్రాజెక్టులు ప్రాధాన్యప్రాజెక్టులుగా గుర్తించారు. 2024నాటికి ఆలయాన్ని ప్రజలకోసం తెరిచేనాటికిపూర్తిచేస్తారు. విజన్2047 పేరుతో అయోధ్యపై ప్రత్యేకంగా దృష్టిపెడుతున్నారు. ఇందులోగ్రీఫీల్డ్ వేద టౌన్‌షిప్ కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం రైల్వే స్టేషన్, కొత్త ప్రధాన రహదారుల నిర్మాణం సరయూనది అభివృద్ధిపథకం, హిస్టారిక్‌సిటీ సర్క్యూట్ హెరిటేజ్‌వాక్ వంటివి ఉన్నాయి.

# 75 యేళ్ల తర్వాత గ్రామానికి విద్యుత్ కనెక్షన్

## సంతోషం వ్యక్తం చేస్తున్న అనంతనాగ్ కొండప్రాంతంలోని టెథాన్ గ్రామస్తులు



**శ్రీనగర్, జనవరి9:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నా ఇంకా చాలా గ్రామాలు కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలోనే ఉన్నాయి. ఇప్పుడిప్పుడే మారుమూల ప్రాంతాలు వెలుగులోకి వస్తున్నాయి. అదే కోవకు చెందుతుంది జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా డూర్ బ్లాక్ పరిధిలోని టెథాన్ గ్రామం. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పథకంలో భాగంగా ఆ ఊరికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేశారు అధికారులు. అనంతనాగ్ నగరానికి 45 కిలోమీటర్ల దూరంలోని గ్రామానికి 75ఏళ్ల తర్వాత కరెంట్ సరఫరా జరుగుతోంది. అనంతనాగ్ కొండ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామం టెథాన్‌లో సుమారు 200 మంది ప్రజలు నివసిస్తున్నారు. మారు మూల ప్రాంతాలకు మౌలికవసతుల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పిఎం డెవలప్‌మెంట్ ప్యాకేజీ స్కీమ్‌లో విద్యుత్ సరఫరాను అందించారు అధికారులు. గ్రామంలో 75 ఏళ్ల తరువాత తొలి విద్యుత్ దీపం వెలిగింది. తమ ఇళ్లలో విద్యుత్ కాంతులు చూసి అక్కడి ప్రజలు మురిసిపోతున్నారు. ఇప్పటివరకు తమ అవసరాల కోసం సాంప్రదాయ కలప, దీపాలను వాడేవారు. ఈ రోజు తొలిసారి విద్యుత్ కాంతులను చూస్తున్నాం. ఇకపై మా పిల్లలు విద్యుత్‌దీపాల కింద చదువుకుంటారు. వారు చాలా సంతోషంగా ఉంటారు. కరెంట్ లేకపోవడంతో చాలా కష్టాలు పడ్డాము. ఇప్పటి వరకు మా అవసరాల కోసం సంప్రదాయ కలపను ఉపయోగించాం. ఇప్పుడు మా సమస్యలకు ఓ పరిష్కారం లభించింది. ప్రభుత్వానికి, విద్యుత్ విభాగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని ఫాజుల్ ఉదిన్‌ఖాన్ అనే గ్రామస్తుడు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యుత్ కాంతులను చూసి నృత్యాలు చేస్తున్నారని చెప్పారు.

# నిద్రలో ఉలికిపాటు: గుండెపోటుతో చిన్నారి మృతి

## కర్ణాటకలో చోటు చేసుకున్న విషాదం


**బెంగళూరు, జనవరి 9:** చిన్నాపెద్ద తేడా లేదు. ఎలాంటి అనారోగ్యమూ ఉన్నట్లు కనిపించదు. కానీ ఉన్నట్లుండి గుండె ఆగిపోయి ప్రాణాలు పోతున్నాయి. నిత్యం దేశంలో ఏదో ఒక మూల ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఉన్నట్లుండి కుప్పకూలి మరణిస్తున్నారని వినడం పరిపాటిగా మారింది. దీనికి కారణాలపై రకరకాల చర్చలు జరుగుతున్నా సకాలంలో సమస్యను గుర్తించకపోవడమే అసలైన కారణమని అంటున్నారు వైద్య నిపుణులు. తాజాగా కర్ణాటకలో పన్నెండేళ్ల చిన్నారి కార్డియాక్ అరెస్ట్‌తో కన్నుమూశాడు. కుశాల్‌నగర్‌లో కూడుమంగళూరు గ్రామంలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. నిద్రలోనే ఉలిక్కిపడి లేచి విలవిలలాడిన చిన్నారి ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలోనే కన్నుమూశాడు. బాధితుడిని కొప్పాలో ఓ ప్రైవేట్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న కీర్తన్‌గా గుర్తించారు. ఆడుకుని ఇంటికి వచ్చిన చిన్నారి భోజనం చేసి పడుకున్నాడు. అయితే నిద్రలో ఉలిక్కిపడి లేచి ఏడవడం మొదలుపెట్టాడు. ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే మార్గం మధ్యంలోనే ఆ చిన్నారి కన్నుమూశాడు.



కీర్తన్ తండ్రి మంజాచారీ కొడుకు చదివే స్కూల్‌లోనే వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పన్నెండేళ్లకే ఆ చిన్నారి నూరేళ్లు నిండడంతో స్థానికంగా విషాదం అలుముకుంది.

# ఉద్యోగులకు ఎవర్‌గ్రీన్ 50నెలల జీతం భారీ బోనస్

## షిప్పింగ్ కంపెనీల చరిత్రలోనే రికార్డు




**తైపేయి,జనవరి 9:** తైవాన్‌కు చెందిన ఎవర్‌గ్రీన్‌మెరైన్‌కార్పొరేషన్ పనితీరు అద్భుతంగా ఉండటంతో కంపెనీ తమవద్ద పనిచేస్తున్న సిబ్బందికి భారీ ఎత్తున బోనస్ ప్రకటించింది. సుమారు 50 నెలల సమాన వేతనం బోనస్‌గా ఇస్తోంది. కనీసం నాలుగేళ్లకుపై బడిన బోనస్‌ప్యాకేజిని ప్రకటిం చింది. ఉద్యోగి గ్రేడ్, పనివిధానం వంటవాటిని మూల ప్రామాణికాలుగా ఎంచుకుని గరిష్టంగా 50 నెలల జీతం బోనస్‌గా వర్తింపచేసింది. తైవాన్‌కేంద్రంగా ఉన్న కాంట్రాక్టుల్లోపనిచేసే సిబ్బందికే వర్తిస్తుందని కంపెనీ స్పష్టంచేసింది. కంపెనీ పనితీరు ఆధారంగా ఏడాదిచివరిలో ప్రతి కంపెనీ బోనస్‌లుప్రకటిస్తుంది. అలాగే ఉద్యోగుల పనితీరు ఆధారంగా ఎవర్‌గ్రీన్‌మెరైన్‌కంపెనీ ఈ భారీ బోనస్‌లను ప్రకటించింది. గడచిన రెండేళ్లుగా అనూహ్యరీతిలో షిప్పింగ్ వాణిజ్యం జరిగింది. కరోనా కావడంతోను, ఇంధనవనరుల డిమాండ్ భారీగాపెరగడంతోను, వినియోగరంగ ఉత్పత్తులురవాణాకు ఛార్జీలు కూడా పెరగడంతో కంపెనీ ఈ బోనస్‌ను ప్రకటించింది. కంపెనీ 2022 రాబడులు 20.7 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంచనా. 2020 విక్రయాలకంటే మూడురెట్లుపెరి గింది. 2021లో ఎవర్‌గ్రీన్‌మెరైన్ అన్నీ తప్పుడు విధానాలు అనుసరిస్తోందని వార్తల్లోకూడా నిలిచింది. స్యూజ్‌కెనాల్‌లో కంపెనీ నౌక ఒకటి అడ్డంతిరిగి చిక్కుకుపోవడంతో పతాకస్థాయి వార్తలకెక్కింది. వీటన్నింటినీ అధిగమించి భారీ రాబడులుసాధించింది. ఒక ఉద్యోగికి అయితే 65వేల డాలర్లకుపైగా బోనస్‌లభించిందని తైపేయీ ఎకనమిక్‌డైలీ ప్రకటించింది. అయితే షిప్పింగ్‌కంపెనీలు రానున్న కాలంలో ప్రపంచ ఆర్థికవృద్ధిమందగిస్తున్న కారణంగా రవాణాఛార్జీలుకూడా పడిపోయే ప్రమా దం ఉందని, దీనివల్ల కంపెనీల లాభదాయకతపై ప్రభావం పడుతుందని చెపుతున్నారు. ఎవరగ్రీన్ మెరైన్ కంపెనీ స్టాక్‌గత ఏడాది 54శాతం పతనం చెందింది. గత ఏడాది ఒకదశలో 250శాతం లాభాల్లో దూకిన కంపెనీ షేర్లు ఒక్కసారిగా పతనం చెందాయి.

# లూథియానా పేలుడు కేసులో ఎన్‌ఐఎ ఐదుగురిపై ఛార్జిషీట్!

**న్యూఢిల్లీ:జనవరి 9:** లూథియానా కోర్టుకాంప్లెక్స్‌లో జరిగిన బాంబుపేలుడు కేసులో ఎన్‌ఐఎ ఐదుగురిపై ఛార్జిషీటు దాఖలుచేసింది. మొహాలిలోని ఎన్‌ఐఎ ప్రత్యేకకోర్టులో దాఖలుచేసిన చార్జిషీటులో ఒక పాకిస్తానీ పేరు కూడా ఉంది. గత 2021 సంవత్సరండిసెంబరు 23వ తేదీ లూథియానా కోర్టుకాంప్లెక్స్‌లో పేలుడు సంభవించి ఒకరుచనిపోగా మరోఆరుగురు తీవ్రగాయాలపాల య్యారు. కేసును ప్రాథమికంగా రిజిస్టరుచేసారు. లూథియానా కమిషనరేట్ డివిజన్5 లోని పోలీస్‌స్టేషన్‌లో నమోదయింది. ఆ తర్వాత ఎన్‌ఐఎ కు అప్పగించడంతో మరోసారి కేసును గత ఏడాది 13వ తేదీ రిజిస్టరుచేసారు. తర్వాత జరిగిన దర్యాప్తులో పాకిస్థాన్‌కేంద్రంగా ఉన్న ఐస్‌వైఎఫ్, కెఎల్‌ఎఫ్ ఉగ్రవాది లఖబీర్ సింగ్ రోబడ్ ఈ ప్రమాదకర పేలుడుసామగ్రిని అమర్చి పేల్చివేసే కుట్రచేసినట్లు తేలింది. ఈ ప్లాన్ అమలుచేసేందుకు పాకిస్థాన్‌కేంద్రంగాఉన్న స్మగ్లర్లు, భారతీయ మూలాలున్న ఉగ్రవాద సానుభూతిపరులను వినియోగించి పేలుడు సామగ్రిని స్మగ్లింగ్‌ద్వారా రాబట్టాడు. బహిరంగప్రదేశాల్లో అత్యధిక సంఖ్యలో ప్రజలను చంపివేసే కుట్రలు అమలుచేసినట్లు ఎన్‌ఐఎ వెల్లడించింది. పంజాబ్‌లో ఈ పేలుడు కొనసాగించేందుకు రోడ్ ఆతనితోపాటు జుల్ఫికర్ అలియాస్ పెహల్వాన్‌అనే పాకిస్థానీ స్మగ్లర్‌ను ఎంచుకున్నాడు,. వారితోపాటు హర్‌ప్రీత్‌సింగ్ అలియాస్ హ్యాపి మలేసియా, సురుముఖ్‌సింగ్ అలియాస్ సమ్ము, దిల్‌బాగ్‌సింగ్ రాజన్‌ప్రీత్‌సింగ్‌లతోకలిసి ఒక ఉగ్రముఠాగా ఏర్పడి పేలుళ్లకు పాల్పడటం, ఆయుధాలను భారత్‌కు స్మగ్లింగ్‌చేయడం వంటివి కొనసాగించినట్లు ఎన్‌ఐఎ ఛార్జిషీటులో వెల్లడించింది. పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న స్మగ్లర్ జుల్ఫికర్ ఆతని సహచరులు సురుముఖ్‌సింగ్, హర్‌ప్రీత్‌సింగ్‌లతోకలిసి పేలుడుసామగ్రిని గగన్‌దీప్‌సింగ్‌కు చేరవేసేవారు. ఆతడే లూథియానాకోర్టు కాంప్లెక్స్‌లో ఈపేలుడు సామగ్రిని ఉంచాడని ఈప్రక్రియలోనే ప్రాణాలు పోగొట్టుకున్నట్లు ఎన్‌ఐఎ ఆరోపించింది. ఐపిసి, నేరపూరిత కుట్ర, హత్య వంటి సెక్షన్లతోపాటు మాదకద్రవ్యాలు, పేలుడుసాగ్రి నిరోధకచట్టం చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసకనిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. ఈపేలుడులో గగన్‌దీప్‌సింగ్ అలియాస్ గాగి చని పోయాడు. సుర్ముఖ్‌సింగ్ అలియాస్ సమ్ము, దిల్బాగ్‌సింగ్ అలియాస్ బగ్గో, రజన్‌ప్రీత్‌సింగ్; జుల్ఫికర్ అలియాస్ పహల్వాన్‌లను అరెస్టుచేసి కోర్టుకు హాజరు పరిచిన సంగతి తెలిసిందే.

# ఒక్కరోజులో కరోనా కేసులు 170, మృతి ఒకరు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,80,094

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 170 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,094 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,002మంది కోలుకోగా 2371మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,721కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,811కి చేరగా, 79,88,268 మంది వరకు కోలుకున్నారు. 1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,903కి చేరింది. అందులో 67,55,967మంది కోలుకున్నారు. 71,567మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,298 చేరింది. అందులో 40,31,767మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,94,509కి చేరింది. అందులో 35,56.395మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

# మహమ్మారి వేరియంట్లతో ప్రపంచం విలవిల

## 66.88 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు

## 67.14 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జనవరి 9:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. కొత్తకొత్త వేరియంట్లు ఉపవేరియంట్లు బయటపడుతుండటంతోప్రజల్లో మరింత భయాందోళనలు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 66.88 కోట్లమందికికరోనాసోకి 67.14 లక్షలమందిచనిపోయారు. మరో 48,643 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 64కోట్ల వరకూ ఉన్నాయి. వీరుకాకుండామరో 2.20 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.36 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.89లక్షలమందిచనిపోయారు. మరో 7419మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 23.83కోట్లకుపైగా ఉన్నాయి. మరో 33.54 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 12.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.82 లక్షల మంది చనిపోయారు. మరో 10,177మందిపరిస్థితి ఆం దోళనగా ఉంది. రికవరీలు 11.67 కోట్లకపైగా నమో దుకాగా మరో 36.61లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 20.94 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.17 లక్షలమంది చనిపోయారు. మరో 19,754 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.46 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.32కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు సమాచారం. దక్షిణ అమె రికా దేశాల్లో మొత్తం 6.72కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 13.43లక్షలమంది చనిపోయారు. మరో 10,322 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.72 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,374 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉంటేమరో 4,44,011 మంది ఆసుప్రతుల్లోనే వైరస్‌తో పోరాతూ చికిత్సల్లో ఉన్నారు. ఇక 19ద్వీపకల్పదేశాల్లో



మొత్తం 1.37కోట్లమందికి కరోనాసోకి వారిలో 23,770 మందిచనిపోయారు. రికవరీలు 1.34కోట్లకుపైగా నమోదుకాగామరో2,58,639మంది ఇప్పటికీమృత్యువుతో పోరాడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# విజేత ఐఐటి కాన్సెప్ట్ స్కూల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**గుంటూరు కల్చరల్, జనవరి 9, ప్రభాతవార్త :** స్థానిక ఇన్నర్‌రింగ్ రోడ్డులోని విజేత ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ క్రీడా మైదానంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రాంగణమంతా రంగవల్లులు, గొబ్బెమ్మలు, మామిడి, బంతి



చామంతి పూలతో, గాలి పతంగుల తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా దేవాలయం, ఇల్లు, గంగిరెద్దుల విన్యాసాలు, భోగిమంటలు, హరిదాసుల సంకీర్తనలు, చిన్నారులకు భోగిపండ్లు పోసి సందడి చేశారు. పొంగళ్ళు వండి, సాంప్రదాయ పిండివంటల రుచులను ఆస్వాదించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు చిన్నారులు, సాంప్రదాయ దుస్తులోల తెలుగు సంస్కృతిని ఉట్టిపడేలా ఆటలు ఆడి పాటలు పాడి కనువిందు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇవి గిరిష్‌బాబు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తమ విద్యాసంస్థల్లో ఐఐటి, నీట్ ఫౌండేషన్‌తో పాటు నవోదయ, సైనిక విద్యాసంస ్థల్లో సీట్లు సాధించేలా విద్యాబోధన అందిస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థ కార్యదరి ్శ మిన్నేకంటి శ్రీనివాసరావు, డైరెక్టర్లు నిమ్మల సురేష్, ఏలూరి లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జారిచేసినజీవోని వేంటనే రద్దు చేమాలి

**పెదకాకాని, జనరి. 9ప్రభాతవార్త:** ప్రభుత్వం జారిచేసిన జీవోనెంబర్.1ని వెంటనే రద్దుచేయాలని కోరుతూ పెదకాకాని మండలఅఖిలపక్షపార్టీల ఆధ్వర్యంలో సెంటర్‌నందుగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన మరియు జీవోకాపీలను దగ్ధం చేయటం జరిగింది. ఈసందర్భంగా మండలతెలుగుదేశం అధ్యక్షుడు వలివేటి మురళి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలలో వచ్చిన మార్పులువల్లన ప్రతిపక్షపార్టీనాయకులు ఎక్కడ మీటింగ్ పెట్టిన జనం తండోపతండాలుగా రావటం చూసి రాబోయే రోజుల్లో జరుగు ఎన్నికలలో జగన్ ప్రభుత్వం



ఓడిపోతుందని బావనతో మరల ప్రభుత్వంరావటం కోసం ప్రజలను, పతిపక్షనాయకులను భయపెట్టడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా పదవులు పొంది రాజ్యాంగంలో వున్న స్వేచ్ఛను లేకుండా చేయాటానికి బ్రిటిష్‌ప్రభుత్వంలో అమలచేసినజీవోలను జగన్ అమలచేస్తున్నాడాని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని ఖుని చేసిప్రజలహక్కులను హరించే జీవోలను రద్దుచేయాలని కోరారు, రద్దుచేయాని పక్షంలో ప్రతిపక్షపార్టీల ద్వారా ప్రజలను చైతన్యం చేసి బ్రిటిష్ ప్రభుత్వం ఎవిదంగా దేశంనుండి పారిపోయేదో జగన కూడా దేశంనుంచి పారిపోయేల ప్రజలు బుద్ధిచేపుతరాని అన్నారు, ఈకార్యక్రమంలో తెలుగుమహిళరాష్ట్రకార్యదర్శి రుక్మిణి, తెలుగుఎస్సి సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సుశీలరావు, జిల్లాబిసేసెల్అధికారప్రతినిధి గద్దంశ్రీనివాసరావు, శివాలమం మాజీచైర్మన్ దర్శిభాస్కర్‌రావు, మండలప్రధానకార్యదర్శి శ్రీనువాసురావు, గ్రామంఅధ్యక్షుడు మల్లిఖార్జునరావు, సిపిఐ. నియోజకవర్గం కార్యదర్శి సత్యనారయణ, సిపిఎం. నియోజకవర్గం కార్యదర్శి శివాజి, మండలజనసేన అధ్యక్షుడు వీరళ్ళ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్‌మండలపార్టీ అధ్యక్షుడు కంతేటి యల్లమంద, అఖిలపక్షనాయకులుతదితరులు పాల్గొన్నారు.

# మెషిన్ లెర్నింగ్‌పై మూడు రోజుల కార్యశాల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి9, ప్రభాతవార్త:** వర్సిటీలోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మెషిన్ లెర్నింగ్‌పై ఈనెల 27నుంచి 29వరకు మూడు రోజుల కార్యశాల నిర్వహిస్తున్నట్లు సదస్సు సంచాలకులు డా॥కె.చైతన్య తెలిపారు. సోమవారం కార్యశాల బ్రోచర్‌ను వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ కార్యశాలకు ఐఐటి, ఎన్ఐటి వంటి సంస్థల నుంచి ఆచార్యులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. చైతన్య మాట్లాడుతూ ప్రస్తుత అంతర్జాలయుగంలో కృత్రిమమేధ, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ వంటి వాటికి ప్రాధాన్యత పెరుగుతుందని, ఇటువంటి కొత్త సాంకేతికతలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించడానికి కార్యశాల దోహదపడుతుందన్నారు. సదస్సు కో డైరెక్టర్ పి.చరణ్ మాట్లాడుతూ సదస్సులో మెషిన్‌లెర్నింగ్ అల్గరిథమ్‌పై విద్యార్థులకు పూర్తి శిక్షణ ఇస్తామన్నారు. ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జంతుశాస్త్రంలో జాతీయ సదస్సు


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి9, ప్రభాతవార్త:** వర్సిటీలోని జంతుశాస్త్ర విభాగంలో రెండు జాతీయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు సదస్సు సంచాలకులు, విభాగాధిపతి, ఓఎస్‌డి ఆచార్య కె.సునీత తెలిపారు. యూజిసి ఆర్థిక సహకారంతో



నిర్వహించే ఈసదస్సుల బ్రోచర్‌లను సోమవారం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం ఆచార్య సునీత మాట్లాడుతూ ఫిబ్రవరి 9, 10 తేదీల్లో ఇమ్యునాలజీ, ఆక్వాటిక్ టాక్సికాలజీ అండ్ బయోడైవర్సిటీ అంశంపై, 10, 11 తేదీల్లో రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఆక్వాకల్చర్ మేనేజ్‌మెంట్ అండ్ ఎన్విరాన్మెంటల్ ఇష్యూస్ అనే అంశంపై రెండవ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు ఆచార్య పద్మావతి, ఆచార్య కృష్ణ, ఆచార్య సింహాచలం, ఆచార్య జగదీష్ నాయక్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్య, ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డా॥నాగకిషోర్, పరిశోధకులు పాల్గొన్నారు.

# అతివేగానికి నిండుప్రాణం బలి

**వట్టిచెరుకూరు, జనవరి 9, ప్రభాతవార్త :** ఆటోడ్రైవర్ నిర్లక్ష్యంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలపరిధిలోని 5వమైలులోన ప్రధాన రహదారిపై జరిగింది. వట్టిచెరుకూరు ఎస్సై కలగయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు మండలం గనికపూడికి చెందిన సిహెచ్ వెంకటప్పయ్య(35)



స్థానికంగా సమోసా వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం సమోసాలు కొనుగోలు చేయడానికి ప్రత్తిపాడు వచ్చి అక్కడ నుండి గుంటూరుకు ఆటో ఏపి 07టిడి 9256లో డ్రైవర్ పక్కన కూర్చొని వెళుతుండగా మార్గమధ్యంలో 5వ మైలు వద్దకు వచ్చేసరికి డ్రైవర్ ఆటోను అతివేగంగా నడపడంతో ఆటో నుంచి బయటకు ఎగిరి పడి సదరు వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అదే ఆటోలో జిజిహెచ్‌కు తరలించగా, అప్పటికే వ్యక్తిమృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారని మృతుని అన్న సిహెచ్ వెంకట సాంభశివరావు ఫిర్యాదు చేయగా, కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కలగయ్య తెలిపారు.

# తాగునీటి అవసరాలకు, మురుగునీటి పారుదల సమస్యలపై ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

**వట్టిచెరుకూరు, జనవరి 9, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండల పరిధిలోని కొర్నేపాడు గ్రామ పంచాయతీ నిర్వహణలో దాదాపు 5000మంది జనాభా ఉన్నారు. పంచాయతీ పరిధిలో కోల్డ్‌స్టోరేజీలు, గోడౌన్లు, నివాస ప్రాంతాలు ఇతరత్రా నుండి పంచాయతీకి పన్నుల రూపంలో ఏటా లక్షల్లో ఆదాయం వస్తున్నట్లు సమాచారం, అయినా గ్రామస్థులు తాగునీటి అవసరాల కోసం పంచాయితీ ఆధ్వర్యంలో గల నీటిశుద్ధి ఇసుకబావులు ఎన్నో సంవత్సరాలుగా మూలపడ్డాయి. కనీసం తాగునీటి అవసరాల కొరకు మైక్రో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసుకోలేని పరిస్థితి.

--కొందరు గ్రామ, వార్డు మెంబర్లు మాట్లాడుతూ...పంచాయతీ నిధులు ఏమవుతునా ్నయో వార్డు మెంబర్లకు తెలియపరచడం లేదని, పంచాయతీ కార్యదర్శి మీటింగులు ఎప్పుడో తెలియజేయడం లేదని నెలలో రెండురోజులు తమ ఇళ్ళకు వచ్చి ఎజెండా లెటర్లపై సంతకాలు చేయించుకుంటున్నారని వార్డు మెంబర్లు తెలిపారు. పంచాయతీ ఆధ్వర్యంలో మంచినీరు శుద్ధిచేసి వదిలిన బాపతే లేదని, చెరువు నీటిలో కొంత బ్లీచింగ్ వేసి పంచాయతీ కుళాయిల ద్వారా ఇంటింటికి అందిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇతర గ్రామాల నుంచి వచ్చే మినరల్ వాటర్ వ్యాన్ నిర్వాహకుల వద్ద 20లీటర్ల నీటిని





రూ.10ల చొప్పున కొనుగోలు చేసి తాగునీటి అవసరాల కొరకు వాడుకుంటున్నట్లు ఇతర అవసరాలకు పంచాయతీ నీటిని వాడుతున్నట్లు గ్రామసు ్తలు తెలిపారు.

--గత 4నెలలుగా స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి గుడివద్ద పైప్‌లైన్‌లో లీకేజి ఏర్పడి సిమెంట్ రోడ్డుపై ఉదయం, సాయంత్రం, నీరు లీక్ అవుతుందని ఫిర్యాదు చేసినా పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని, పగిలిన పైపుల నుంచి బురద కలసిన నీరు తిరిగి పైపుల్లోకి వెళుతున్నట్లు గ్రామస్థులు వాపోయారు. ప్రస్తుతం గ్రామ పరిధిలో అనారోగ్యాలు ప్రబలుతున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# మా గ్రామానికి ఏమైంది?

--గ్రామస్తులు, వార్డు మెంబర్లు

**వట్టిచెరుకూరు, జనవరి 9, ప్రభాతవార్త :** ప్రతి ్తపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండల పరిధిలోని కొర్నేపాడు గ్రామ ప్రజలు, వార్డుమెంబర్లు పంచాయితీ ఆద్వర్యంలో పలు ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. ఆ గ్రామంలో 7గురు వైసీపీ, 7గురు టిడిపికి చెందిన మొత్తం మీద 14మంది వార్డు మెంబర్లు ఉండగా వీరిలో ఒకరు సర్పంచ్(వైసిపి)గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పంచాయితీ అభివృద్ధి కమిటీ అధికారంలోనికి వచ్చిన నాటినుండి ఆయా వార్డుల మెంబర్లపై సంబంధిత అధికారులు చిన్నచూపు చూస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తు ్నారు. మీటింగులకు కూడా సమాచారం ఇవ్వడంలేదని సాయంత్రం వేళల్లో ఇళ్ళవద్దకు వచ్చి అజెండాలపై సంతకాలు చేయించుకొని వెళుతున్నారని వార్డు మెంబర్లు వాపోతున్నారు.

--ఈనేపథ్యంలో ఈనెల 2వ తేదిన గ్రామ మంచీనీటి చెరువు కట్టకు ఒకవైపు ప్రొక్లెయిర్ సహాయంతో గండి కొట్టి చెరువులో నీటిని మొత్తం బయటకు వదిలేశారని గ్రామస్థుల సమాచారం. సమాచారం తెలుసుకున్న వార్డుమంబర్లు పంచాయతీ ఎజెండా, తీర్మానం లేకుండా ఏకపక్ష దోరణిలో చేయాల్సిన అవసరం ఏముందన్న వార్డు మెంబర్ ్లు, గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

--నూతన ,పంచాయితీ కార్యవర్గం అధికారంలోనికి వచ్చిన నాటినుండి పంచాయతీకి పను ్నల రూపంలో వచ్చిన ఆదాయం లక్షల్లో పక్కదారి పట్టినట్లు గ్రామస్తులు చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులకూ ఫిర్యాదులు అందినట్లు సమాచారం.

--దాదాపు 5000మంది జనాభా గల ఆ గ్రామంలో మైక్రో వాటర్ ట్యాంక్‌లేదు, ఎన్నో సంవత్సరాలుగా రెండు మంచినీటి శుద్ధి ఇసుక బావులు మూలన బడ్డాయి మంచినీరు శుద్ధిచేసి వదిలిన బాపతే లేదని, చెరువు నీటిలో కొంత బ్లీచింగ్ చేసి పంచాయితీ కుళాయిల ద్వారా ఇంటింటికి అందిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు.

ఇతర గ్రామాలనుంచి వచ్చేమినరల్ వాటర్ వ్యాన్ నిర్వాహకులవద్ద 20లీటర్లు నీటిని రూ.10ల చొప్పున కొనుగోలు చేసి త్రాగునీటి అవసరాల కొరకు వాడుకుంటున్నట్లు ఇతర అవసరాలకు పంచాయితీ నీటిని వాడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

--గత నాలుగు నెలలుగా స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి గుడివద్ద పైప్‌లైన్ లో లీకేజి కారణంతో సిమెంట్ రోడ్డుపై ఉదయం, సాయంత్రం నీరు లీక్ అవుతుందని ఫిర్యాదు చేసినా పంచాయితీ అధికారులు పట్టి ంచుకోవడం లేదని, పగిలిన పైపుల నుంచి బురద నీరు తిరిగి పైపుల్లోకి వెళుతున్నట్లు గ్రామస్థులు వాపోయారు.

--నూతన పంచాయితీ కార్యవర్గం అధికారంలోనికి వచ్చిన నాటి నుండి పంచాయతీకి పన్నుల రూపంలో వచ్చిన ఆదాయం లక్షల్లో పక్కదారి పట్టినట్లు గ్రామస్థులు చెప్పుకుంటున్నారు.

# వాలీబాల్ పోటీలకు జట్టులు కదిలిరండి

**చాట్రాయి, జనవరి9, ప్రభాతవార్త**

సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేందుకు మండలంలో చిత్తపూరు గ్రామంలో వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాలను జట్టులు కదలిరావాలని తహిశిల్దారు విశ్వనాధరావు అన్నారు. చిత్తపూరు జిల్లా పరిషత హైస్కూల్‌లో పోటీలు



నిర్వహిస్తున్నందున క్రీడాకారులు పోటీలలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చాట్రాయి సబ్ ఇనస్పెక్టరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటే కోడిపందాలు అనే భావన తొలగాలని చెప్పారు. సాంప్రదాయ బద్ధంగా ముగ్గుల పోటీలు, క్రీడలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. జూదాలకు దూరంగా ఉంటే కుటుంబాలకు మేలు జరుగుతుందని చెప్పారు. కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా ఉండాలంటే జూదాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు.

# నాడు నేడు పథకానికి లారస్ ల్యాబ్స్ రూ.4 కోట్లు విరాళం

## అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో బర్నింగ్ వార్డు ఏర్పాటుకు 5 కోట్ల విరాళం - సిఎం జగన్ సమక్షంలో ప్రకటించిన లారస్ సిఇఒ సత్యనారాయణ

**పరవాడ, జనవరి 9, ప్రభాతవార్త:** లారస్ ల్యాబ్ లిమిటెడ్ ప్రముఖ పరిశోధన ఆధారిత ఫార్మా స్యూటికల్ తయారీ, బయోటెక్ కంపెనీ లారస్, ల్యాబ్స్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా మౌళిక సదుపాయాలను పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన నాడు–నేడు కార్యక్రమం కింద రూ. 4కోట్ల విరాళం అందజేశారు. దీంతో పాటు పారిశ్రామిక ప్రాంతం అయిన అనకాపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక అధునాతనమైన, అన్ని అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కాలిన గాయాలకు సంబందించి ఒక ప్రత్యేక వార్డు నిర్మాణానికి కూడా 5 కోట్ల రూపాయలు అందిస్తామని కంపెనీ వ్యవస్థాపకుడు, సిఈఓ డా.సత్యనారాయణ చావా, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తెలిపారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయంలో కలిసి రాష్ట్రంలో విద్యా మౌలిక సదుపాయాలను పెంపొందించే ముఖ్యమంత్రి ఫ్లాగ్‌షిప్ కార్యక్రమానికి గాను రూ. 4కోట్ల రూపాయల విరాళ పత్రాలను అందజేశారు. నాడు నేడు పథకం కింద లారస్ ల్యాబ్ ఈ విరాళాన్ని అందించడం ఇది మూడవసారి అని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి డీడీ అందజేశారు. లారస్ ల్యాబ్ ్స వ్యవస్థాపకుడు, సీఈఓ డాక ్టర్ సత్యనారాయణచావా, కార్పొరేట్ డెవలప్‌మెంట్, సింథసిస్, ఇంగ్రిడియంట్ ్స ఎగ్జిక్యూటివ్ వైకస్ ప్రెసిడెంట్ కృష్ణచైతన్య చావా, మానవ వనరుల సీనియర్ చావా, సీఎస్ఆర్ హెడ్ సౌమ్య చావా తదితరులు పాల్గొన్నారు.

# ఆసక్తి రేపుతున్న టిడిపి, జనసేన పొత్తు వ్యవహారం

## చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలయికతో రసవత్తరంగా రాజకీయాలు

## అనంతలో జనసేనకు కేటాయించే సీట్లు ఏమిటో!

**అనంతపురం, జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీలు వచ్చే ఎన్నికల్లో పొత్తుపెట్టుకుంటాయన్న అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇటీవల కాలంలో రెండు సార్లు కలుసుకోవడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈనేపథ్యంలో అనంతపురం జిల్లాలో జనసేన పొత్తులో భాగంగా టిడిపిని అడిగే సీట్లేవి, జనసేన తరుపున అభ్యర్థులు ఎవరుంటారన్నది చర్చనీయాంశంగా మారింది. ఇంకా పొత్తుల గురించి మాట్లాడలేదని ప్రస్తుతం వైసీపీ దుర్మార్గపు పాలనపై కలిసి పోరాడాలన్నదే తన లక్ష్యమని, ఇటు చంద్రబాబు, అటు పవన్‌కళ్యాణ్ స్పష్టం చేస్తున్నప్పటికీ ఆ రెండు పార్టీలు పొత్తు పెట్టుకుంటే ఏ సీట్లలో పోటీలు చేసే అవకాశం ఉందన్నది రాజకీయ పార్టీల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్, పుట్టపర్తి, ధర్మవరం, గుంతకల్లు స్థానాలను జనసేన పార్టీ తమకు కేటాయించాలని టీడీపీకి ప్రతిపాదించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ నాలుగు సీట్లు అడిగి రెండు సీట్లకు బేరంకుదిరే అవకాశం లేకపోలేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. తుది చర్చల్లో రెండు సీట్లను అనంతపురం జిల్లాలో జనసేనకు కేటాయిస్తే ఒకటి అనంతపురం జిల్లాలోనూ, మరోటి శ్రీ సత్యసాయి జిల్లాలోనూ కేటాయించే అవకాశం లేక పోలేదని టీడీపీ నేతలు అంతర్గతంగా చెబుతున్నారు. జనసేనలో కొందరు నాయకులు తమకే సీట్లు ఖరారైనాయని కూడా చెబుతున్నట్లు తెలిసింది. ధర్మవరం నుంచి చిలకం మధుసూధన్‌రెడ్డి, అనంతపురం అర్బన్ నుంచి టిసి వరుణ్‌లు వచ్చే ఎన్నికల్లో తమకే సీట్లు వస్తాయని తమ సన్నిహితుల వద్ద చెబుతున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో పుట్టపర్తి స్థానం నుంచి గట్టి అభ్యర్థులు బరిలో కనిపించడం లేదు. ఒక సామాజిక వర్గం నాయకులు పుట్టపర్తి స్థానంలో ఉండటంతో ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులు జనసేన టికెట్టును ఆశిస్తున్నారు. ధర్మవరం స్థానం విషయానికి వస్తే చిలకం మధుసూధన్‌రెడ్డిని పొత్తులో భాగంగా జనసేన టికెట్‌ను గట్టిగా ఆశిస్తున్నాడు. జనసేన రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల సభ్యులుగా జనసేన రాష్ట్రప్రధాన కార్యదర్శిగా చిలకం మధుసూధన్‌రెడ్డి పనిచేస్తున్నాడు. 2019 ఎన్నికల్లో జనసేన తరుపున చిలకం మధుసూధన్‌రెడ్డి ధర్మవరం స్థానం నుంచి పోటీ చేసి 10వేల లోపు ఓట్లను సాధించారు. గత ఎన్నికల్లో టీడీపీ, జనసేన వేరువేరుగా పోటీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రస్థాయి కార్యక్రమాల్లోకూడా చురుగ్గా పాల్గొంటున్న మధుసూధన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో జనసేన తరుపున టికెట్టు తనదేనని ధీమాతో ఉన్నారు. అయితే ఈస్థానం టికెట్టు కోసం బిజెపిలో ఉన్న గోనుగుంట్ల సూర్యనారాయణ టీడీపీ తరుపున పరిటాల శ్రీరామ్ ఆశిస్తున్నారు. ఎన్నికల చివరి నాటికి గోనుగుట్ల సూర్య నారాయణ టీడీపీలోకి వచ్చి ధర్మవరం నుంచి పోటీ చేసే అవకాశం లేక పోలేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. టీడీపీ–జనసేన–బిజెపి పొత్తు కుదిరితే బిజెపి తరుపున ధర్మవరం నుంచి గోనుగుంట్ల సూర్యనారాయణ పోటీ చేస్తారనడంలో సందేహం లేదు. ఈ పరిస్థితుల్లో ధర్మవరం టికెట్టు పొత్తులో భాగంగా ఎవరికి దక్కు తుందోనన్నది చర్చ నీయాంశంగా మా రింది. ఇక పోతే అనంత పురం జిల్లా లోని గుంతకల్లు శాసనసభ స్థానం టికెట్టును పొత్తులో భాగంగా టీడీపీ జనసేనకు కేటాయిస్తే అక్కడెవరు పోటీ చే స్తా ం న్న ది అంతుపట్టడం లేదు. 2019 ఎన్నికల్లో జనసేన తరుపున గుంతకల్లు స్థానం నుంచి మాజీ ఎమ్మెల్యే మధుసూధన్‌గుప్తా పోటీ చేసి 18వేల ఓట్లు తెచ్చుకున్నారు. కాంగ్రెస్ హయాంలో గుంతకల్లు ఎమ్మెల్యేగా గెలిచిన మధుసూధన్‌గుప్తా, 2019 ఎన్నికల్లో జనసేన తరుపున ఒంటరిగానే పోటీ చేశాడు. ఎన్నికల తర్వాత మధుసూధన్‌గుప్తా స్తబ్దతగా ఉన్నారు. జనసేనలో చురుగ్గా పాల్గొనలేదు. ఈ పరిస్థితుల్లో గుంతకల్లు స్థానం గురించి జనసేన గట్టిగా పట్టుబడుతుందా లేదా అని వేచి చూడాలి. అదే విధంగా అనంతపురం అర్బన్ స్థానంలో కాపు సామాజిక వర్గం ఓట్లు ఘనసీయంగా ఉన్నాయి. ఈ స్థానం టికెట్టు కోసం టిడిపి–జనసేన పొత్తు కుదిరితే.. జనసేనకు కేటాయించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. టీడీపీలో గ్రూపు రాజకీయాలు ఉన్నాయి. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరికి టిడిపి యువనాయకుడు జెసి పవన్‌రెడ్డి వర్గాల మధ్య గ్రూపు రాజకీయాలు కొనసాగుతూ వచ్చాయి. గత కొద్ది కాలంగా పార్టీ నేతలు దిద్దుబాటు చర్యలు అమలు చేయడంతో అనంతపురం అర్బన్‌లో జెసి పవన్‌రెడ్డి వర్గం స్థబ్దతగా ఉంటోంది. జెసి పవన్‌రెడ్డి అనంతపురంకి రాకుండా హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే, అనంతపురం అర్బన్ టీడీపీ ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరి వర్గం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ చురుగ్గా పని చేస్తోంది. ఇదిలా ఉండగా టీడీపీ–జనసేన మధ్య పొత్తుకుదిరితే తనకే టికెట్టు ఇవ్వాలని టిసి వరుణ్ అడుగుతున్నారు. 2019 ఎన్నికల్లో టిసి వరుణ్ జనసేన తరుపున పోటీ చేసి దాదాపు 13వేల ఓట్లు తెచ్చుకున్నాడు. గతంలో ప్రజా రాజ్యం తరుపున, ఇప్పుడు జనసేన తరుపున పార్టీకి అండగా ఉండి కార్యక్రమాలు నిర్వహించడంలో టిసి వరుణ్ కుటుంబం కీలకంగా ఉంది. పార్టీని నమ్ముకుని నష్టపోయారన్న అభిప్రాయం ఉంది. ఈ పరిస్థితుల్లో జనసేన తరుపున టిసి వరుణ్‌కు టికెట్టు ఇచ్చే ఛాన్స్ ఉందని పార్టీలో ప్రచారం ఉంది. అదే సమయంలో టిడిపి యువ నాయకుడు జెసి పవన్‌రెడ్డి ప్రస్తుతం స్తబ్దతగాఉండటానికి కారణం వచ్చే ఎన్నికల్లో జనసేనలోకి వెళ్లి జనసేన తరుపున అనంతపురం అర్బన్ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్లు ప్రచారం ఉంది. ఇటు పవన్‌కళ్యాణ్‌తోనూ అటు చంద్రబాబు నాయుడుతోనూ అంతర్గతంగా చర్చలు జరుపుకుని వారి నుంచి సానుకూలంగా మల్చుకోవడంలో జెసి పవన్‌రెడ్డి ప్రయత్నం చేశాడని చర్చ ఉంది. చివరి నిమిషంలో జెసి పవన్‌రెడ్డి అనంతపురం అర్బన్ స్థానం నుంచి పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థి అయినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని గత కొద్ది కాలంగా జెసి వర్గీయుల్లో చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా ఆదివారం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో కలుసుకున్న నేపథ్యంలో అనంతపురం అర్బన్ టిడిపి నేత ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. పొత్తులో భాగంగా పవన్‌కళ్యాణ్ అనంతపురం అర్బన్ నుంచి జనసేన తరుపున పోటీ చేస్తే తాను దగ్గరుండి గెలిపిస్తానని ప్రకటన చేయడం చర్చనీయాంశమైంది. ప్రభాకర్‌చౌదరి కూడా వచ్చే ఎన్నికల్లో టీడీపీ తరుపున బరిలో దిగాలని టికెట్టు ఆశిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా పవన్‌కళ్యాణ్‌ను అనంతపురం అర్బన్ నుంచి బరిలో దిగితే తాను దగ్గరుండి గెలిపిస్తానని ప్రభాకర్‌చౌదరి ప్రకటన చేయడానికి కారణం ఏంటన్నది రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఏది ఏమైనా జనసేన–టిడిపి పార్టీల పొత్తుల వ్యవహారం ఆ రెండు పార్టీల్లోని నేతలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కర్నూలు జిల్లాలో నంద్యాల, ఆళ్లగడ్డ స్థానాలను టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా జనసేన అడిగే అవకాశం ఉంది. ప్రజా రాజ్యం తరుపున ఆళ్ల గడ్డ, బనగానపల్లిలో ఎమ్మెల్యేలుగా అప్పట్లో గెలుపొందారు. చిత్తూరు జిల్లాలో తిరుపతి స్థానాన్ని జనసేనకు పొత్తులో భాగంగాకేటాయించే అవకాశం కనిపిస్తోంది. రాయలసీమ జిల్లాల్లో కంటే కోస్తా జిల్లాల్లోనే జనసేనకు టికెట్లు కేటాయించే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.



మధుసూధన్ గుప్తా



చిలకం మధుసూధన్‌రెడ్డి



జెసి పవన్‌రెడ్డి



టిసి వరుణ్

# రోగులకు పౌష్టికాహారం అందజేత



**దాచేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్రెండ్స్ ట్రూ సర్వీస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తంగెళ్ళ శ్రీనివాసరావు మరియు మిత్రుల సహాకారంతో 50మంది హెచ్ఐవి బాధితులకు సోమవారం 10రకాల పౌష్టికాహారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తంగెళ్ళ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యాక్రమం నిర్వహించడం జరుగుతుందని, బాధితులను ప్రేమతో ఆదరి ంచి ఆదుకోవాలని అన్నారు. ఈకార్యాక్రమంలో పఠాన్ మీరావలి, రీడ్స్ విహన్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీ కొని గేదె మృతి

**దాచేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని శ్రీనగర్ గ్రామంలోని అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై శనివారం గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో సోమవారం మృతి చెందింది. గేదె యజమాని తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. డిసెంబర్ 31వ తేదన సాయంత్రం గేదె మేతకు వెళ్ళి వస్తూ రోడ్డు దాటుచుండగా గుర్తు తెలియన ఇవాహనం డీ కొనడంతో తీవ్రంగా గాయపడిందని, పశు వైద్యం ద్వారా చికిత్స చేయిస్తుండగా గేదె ఈ నెల 7వ తేదిన మృతి చెందిందని గేదె విలువ సుమారు 60వేలరూపాయలు వుంటుందని రోధిస్తున్నాడు.

# వాసవిక్లబ్ ఇంటర్‌నేషనల్ సమావేశం



**సత్తెనపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** వాసవిక్లబ్ ఇంటర్‌నేషనల్ సమావేశాన్ని వినుకొండ షిర్డిసాయిబాబా దేవస్థానం నందు సోమవారం నిర్వహించారు. సిజిఎఫ్ ఆత్మకూరి వెంకట హరేరామ చెంచయ్యకు ఈ ఏడాది గోల్డెన్‌స్టార్ కజ్జాయం విజయలక్ష్మికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పట్టణ పుర ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అయినవోలు వెంకట కోటేశ్వరరావు, వనమా నాగేశ్వరరావు, వరలక్ష్మి, రెడ్డి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నట్లు చెంచయ్య తెలియజేశారు.

# కాపు సంక్షేమ సేన అధ్యక్షునిగా అల్లంశెట్టి



**సత్తెనపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** కాపు సంక్షేమ సేన నియోజకవర్గ అధ్యక్షునిగా ఉప్పలపాడు గ్రామానికి చెందిన అల్లంశెట్టి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షులు బి.శ్యామ్‌ప్రసాద్ అల్లంశెట్టికి సోమవారం నియామకపత్రం అందించారు. సత్తెనపల్లి పాత తాలూకా కాపు సంఘం మాజీ అధ్యక్షులు కొమ్మిశెట్టి అర్జునరావు నియామకపత్రాన్ని అందజేశారు. అల్లంశెట్టి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అర్జునరావుతో పాటు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యకేంద్రంలో ఆకస్మిక తనిఖీ



**పెదకూరపాడు, జనవరి 9 ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అదే విధంగా క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్ళి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమలు కుట్టకుండా దోమతెరలను వాడాలని ప్రజలలో చైతన్యం కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు సహకరించాలి



**అచ్చంపేట, జనవరి 9 ప్రభాతవార్త :** మండలంలోని మాదిపాడు వద్ద నుండి సత్తెమ్మతల్లి గుడి వరకు మొక్కలు నాటేందుకు సహకరించాలని దేవాలయం ఛైర్మన్ గూడూరి గోపి కోరారు. ఈ మేరకు అధికారులకు సోమవారం వినతిపత్రం అందజేశారు. గుడి తరపున మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను స్వీకరిస్తామన్నారు. గత నెలలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు రూ.40 లక్షలతో మెటల్‌రోడ్డును ఏర్పాటు చేశారని తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా 1000 మొక్కలు, ట్రీ గార్డులు ఇప్పించాలని ఈ సందర్భంగా గోపి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# అంగన్‌వాడీ ప్రభుత్వ వసతి గృహాల్లో అన్యమత ప్రచారం




**సత్తెనపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** పట్టణంలోని అంగన్‌వాడీ కేం ద్రాల్లో, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో అన్యమత ప్రచారం జరుగుతుందని బిజెపి నాయకులు విమర్శించారు. పార్టీ నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, విజయభాస్కరరెడ్డి, కట్టా శంకరరావు, మల్లికార్జునరావు, శివశంకరరావు, పులిపాటి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, బుడే, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. అధికారుల నిఘా లోపం వలన అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులను క్రైస్తవ మతం వైపు దారి మళ్ళిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలోనూ బైబిల్ ఇచ్చి మరీ క్రైస్తవ మత ప్రచార కేంద్రాలుగా మారుస్తున్నారని వారు వివరించారు. అధికారులు జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# గ్రామస్థాయి సమావేశం

**అచ్చంపేట, జనవరి 9 ప్రభాతవార్త :** మండలంలోని కొండూరు గ్రామ సచివాలయంలో ఏపిఎస్ఏసిఎస్ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర వర్కర్స్ స్కీం సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. 103 గ్రామాలలో ఈ కార్యక్రమం జరుగుతుందని సూపర్‌వైజర్ విశ్వేశ్వరరావు తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ గురించి పని చేస్తున్నామన్నారు. హైరిస్క్ ఉన్నవారిని గుర్తించి వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మంచి భోజనం, ఏఆర్‌టి మందులు వాడితే ఎటువంటి సమస్యలు ఉండబోవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సైదాబి, అరుణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి వైకాపా ప్రభుత్వం అరిష్టం



**క్రోసూరు, జనవరి 9 ప్రభాతవార్త :** రాష్ట్రానికి వైకాపా ప్రభుత్వం అరిష్టమని జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు నలజల సదాశివరావు అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశంపార్టీకి అధికారం వస్తుందని ఆయన తెలియజేశారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సోమవారం 88 తాళ్ళూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా రైతు వ్యతిరేక కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవన్నారు. మహిళలు, బిసి, ఎస్సీ, మైనార్టీలకు రక్షణ కరువైందన్నారు. నిత్యావసర సరుకులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయని సదాశివరావు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాషా, ఏపూరి నాగేశ్వరరావు, సూరయ్య, సలాం, బొబ్బ వెంకటేశ్వరరావు, పి.రామయ్య, యోహాను, రోశయ్య, శేషగిరి, మొగల్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాన్‌డేవిడ్ సేవలను ఆదర్శంగా తీసుకోవాలి

**: ఎయంజి డైరక్టర్ డాక్టర్ కె ఆరుణ్‌కుమార్ మహంతి**

**చిలకలూరిపేట, జనవరి9, ప్రభాతవార్త:** జాన్‌డేవిడ్ సేవలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఎయంజి డైరక్టర్ కె అరుణ్‌కుమార్ మహంతి అన్నారు. సోమవారం ఎయంజి సంస్థ ప్రాంగణంలో జాన్‌డేవిడ్ వర్ధంతిని వ్యవస్థాపకదినోత్సవంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ జాన్‌డేవిడ్ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో జాన్‌డేవిడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎయంజి డైరక్టర్ డాక్టర్ కె అరుణ్‌కుమార్ మహంతి మాట్లాడుతూ కష్టాలలో ఉన్నవారిని ఆదుకోవాలని, దేవుడు చూపిన మార్గం మేరకే డాక్టర్ జాన్‌డేవిడ్ ఎయంజి, వేద, ఫార్‌కార్నర్స్ వంటి సంస్థలను స్థాపించారన్నారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి అయినందునే ఆయన కులాలకు, మతాలకు అతీతంగా విద్యాసంస్థల ద్వారా పేద వర్గాల పిల్లలకు విద్యాభోధన చేయించారన్నారు. అంతేకాకుండా కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులతో పాటు వివిధ వ్యాధుల బారిన పడిన వారికోసం ఉచిత వైద్య సౌకర్యాలను కల్పించి సంక్షేమం కోసం కృషిచేశారన్నారు. డాక్టర్ జన్‌డేవిడ్ సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరక్టర్ కె మహంతి, వేద సంస్థల డైరక్టర్ యోహాయకిన్, డాక్టర్ హన్నమమత, సిఎవో మాసిలామణి, ఎంజి బోర్డు సభ్యులు సాంబయ్య, మోజెస్, ఫాస్టర్లు పృధ్వీరాజ్, జాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

**వేద పాఠశాలలో.....** స్థానిక వేదపాఠశాలలో జాన్‌డేవిడ్ గారి వర్ధంతి సందర్భంగా పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప, పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి, ప్రిన్సిపల్ డి వాణి, ఉపాధ్యాయులు, విద్యార్ధులు జాన్‌డేవిడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



శ్రీగిరి పెర్సిస్వరూప మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తండ్రిగా సేవా దృక్పధం, మానవతా విలువలు నేర్పిన గురువుగా స్ఫూర్తిని కలిగించిన మహోన్నతునిగా జాన్‌డేవిడ్ గారిని కొనియాడారు. పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి, విద్యార్ధుల పాలిట విద్యా ప్రధాత, పట్టణ ప్రజల దాహర్తిని తీర్చిన భగీరధుడు అందరిపాలిట ఆదర్శమూర్తి అన్నారు. ఆయన ఎప్పుడు చిరస్థాయిగా ప్రజల హృదయాలలో నిలిచిపోతారాన్నారు. ప్రిన్సిపల్ డి వాణి జాన్‌డేవిడ్ జీవిత విశేషాలను, ఆయన చేసిన విశేష సేవలను విద్యార్ధిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ షేక్ గౌస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని ఘనంగా జాన్‌డేవిడ్ గారికి నివాళులు అర్పించారు. అదేవిధంగా పట్టణంలో జాన్‌డేవిడ్ విగ్రహనికి అనేక సంఘాలవారు, రాజకీయనాయకులు, పట్టణ ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పట్టణంలోని ప్రశాంతి, బాపూజి వృద్ధాశ్రమాలలో ఎయంజి పూర్వవిద్యార్ధులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు కూడా పంచిపెట్టి జాన్‌డేవిడ్ గారికి నివాళులు అర్పించారు.

# పౌష్టికాహారం పంపిణీ



**పెదకూరపాడు, జనవరి 9 ప్రభాతవార్త :** మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు, వృద్ధులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవీలత పాల్గొని మాట్లాడారు. మాగులూరి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని వారు పంపిణీ చేశారు. ఫౌండేషన్ నిర్వాహకులు మాగులూరి భానుప్రకాష్ మాట్లాడుతూ వృత్తిరీత్యా విదేశాలలో ఉన్న మాతృభూమిలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పేద విద్యార్ధులకు ట్యూషన్‌లు, స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రగ్గులు, దుప్పట్లు, నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని భానుప్రకాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్తిమళ్ళ రమేష్, బెల్లంకొండ రామగోపాలరావు, షేక్.ముంతాజ్, సుజాత, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కులకు భంగం కలిగించడం శోచనీయం



**అచ్చంపేట, జనవరి 9 ప్రభాతవార్త :** పౌరహక్కులకు భంగం కలిగించడం శోచనీయమని సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. అచ్చంపేటలో సోమవారం ప్రభుత్వ జీవో నెంబర్-1 కాగితాలను దగ్ధం చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిపక్షాలు పాదయాత్రలకు, రోడ్‌షోలకు అభ్యంతరాలు తెలపడం శోచనీయమన్నారు. ప్రభుత్వం భూ దోపిడి చేస్తుందన్నారు. ప్రత్యేక హోదాతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీని కేంద్రం నుండి తీసుకురావడంలో ఘోరంగా విఫలమైందన్నారు. జీవో నెంబర్-1 ని రద్దు చేసే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటేశ్వరరావు, ఏనుగుల మధుబాబు, బాజీప్రసాద్, నరసింహారావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా ముగ్గుల పోటీలు



**సత్తెనపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** రాజకీయాలకతీతంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. సాంప్రదాయాలను ప్రోత్సహించేందుకే నియోజకవర్గ స్థాయి వైఎస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం పట్టణంలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. మహిళల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. విజేతలలో ఇద్దరికి అత్యధికంగా నగదు బహుమతులు అందిస్తున్నామన్నారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన ఉమాదేవి (రూ.25వేలు), నాగజ్యోతి (రూ.15వేలు), తృతీయ బహుమతి గీతాదేవి (రూ.10వేలు), నాల్గవ బహుమతి వనజకుమారి (రూ.5 వేలు), ప్రత్యేక బహుమతి ప్రసన్నలక్ష్మికి మంత్రి అంబటి రాంబాబు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ ఛైర్మన్ నాగూర్‌మీరాన్, కోటేశ్వరరావు, డాక్టర్ గీతాహసంతి, కౌన్సిలర్ అచ్యుతశివప్రసాద్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# కంభంపాడులో మాటా - మంతి కార్యక్రమం



**పెదకూరపాడు, జనవరి 9 ప్రభాతవార్త :** మండలంలోని కంభంపాడు గ్రామంలో మాటా - మంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి షేక్.ముంతాజ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యావసర ధరల పెంపుపై ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వారు తెలుసుకున్నారు. తెలుగుదేశంపార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందన్నారు. బలహీన వర్గాల వారికి అండగా నిలిచే పార్టీ తెలుగుదేశంపార్టీ అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని తెలుగుదేశం మహిళా నాయకులు పాల్గొన్నారు.

# పాల్ మనోహర్,హేమంత్‌లు 55 డబుల్స్ విన్నర్స్



**గుంటూరు స్పోర్ట్స్, జనవరి 9, ప్రభాతవార్త :** గుంటూరు సీనియర్ టెన్నిస్ ప్లేయర్ల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ టెన్నిస్ కోర్టుల్లో జరిగిన ఇన్విటేషన్ ప్రైజ్‌మనీ డబుల్స్ టెన్నిస్ టోర్నమెంట్‌లో 55+గ్రూప్ పురుషుల డబుల్స్‌లో పాల్‌మనోహర్, హేమంత్‌లు (విన్నర్స్), జి.జోజిరెడ్డి, శ్రీహరి (రన్నర్స్) టైటిల్స్‌ను సాధించారు. 45+గ్రూప్‌లో డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ ప్రదీప్ (విన్నర్స్), పి.సుధీర్‌రెడ్డి, ఎం.బాబురాజ్ (రన్నర్స్), 65+గ్రూప్‌లో సన్యాసిరావు, మన్మధరావు (విన్నర్స్), పివిఎన్ నాయుడు, గజపతి (రన్నర్స్) టైటిల్స్ సాధించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డిఐజి గోపినాథ్‌శెట్టి విచ్చేసి విజేతలకు ప్రైజ్‌మనీతోపాటు ట్రోఫీలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్నిస్ క్రీడ ఆడటం వలన మంచి ఆరోగ్యంతో పాటు స్నేహసంబంధాలు ఏర్పాడతాయన్నారు. గుంటూరులోనే టెన్నిస్ నేర్చుకున్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గుంటూరు టెన్నిస్ క్రీడాకారులంటే నాకు బాగాఇష్టమన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఎస్పీ సిహెచ్ చక్రపాణి, డాక్టర్ రామచంద్రారెడ్డి, జే.వి.సూర్యనారాయణరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ షఫీ, తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం ముఖ్యఅతిధి క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కోచ్‌లు జి.వి.ఎస్.ప్రసాద్, డాక్టర్ నాగార్జునరావు, రిఫరీ సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు డాక్టర్ వైఎస్సార్ చిరునవ్వు ప్రాజెక్టు

**గుంటూరు విద్య, జనవరి 9, ప్రభాతవార్త :** డాక్టర్ వైఎస్సార్ చిరునవ్వు ప్రాజెక్టుతో నోటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కాల్‌గేట పామోలివ్ చేతులు కలిపింది. ఈ కార్యక్రమం నెల్లూరులోని ఒక పాఠశాల నుండి ప్రారంభమైంది. పిల్లల నోటి ఆరోగ్యంపైన విద్య అంధించడానికి, పొగారు వ్యతిరేక అవగాహన నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో కలసి కాల్‌గేట్-పామోలివ్ భారతదేశంలో పనిచేస్తుంది. కార్యక్రమాన్ని ఏపి మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి, కాల్‌గేట్-పామోలివ్ భారతదేశం ఎండి అండ్ సీఈవో ప్రభా నరసింహన్‌తో కలసి దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

# సమస్యలను అధిష్ఠానానికి తెలియజేస్తాం



**బెల్లంకొండ, జనవరి 9 ప్రభాతవార్త :** మండల వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఉన్న సమస్యలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని మాజీ జెడ్పీటీసీ అచ్చిరెడ్డి, బద్దూరి చంద్రారెడ్డిలు అన్నారు. సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. ప్రస్తుత జెడ్పీటీసీ, ఎంపిటిసి సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారని తెలియజేశారు. స్థానిక శాసనసభ్యుల తీరు పార్టీకి ఎంతమాత్రం ఉపయోగకరం కాదన్నారు. అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. తమ వద్ద ఉన్న వివరాలతో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, లేళ్ళ అప్పిరెడ్డి, మోపిదేవి వెంకటరమణలను కలిసి తెలియజేయడం జరుగుతుందన్నారు. వైకాపాకు నష్టం కలిగించే విధంగా ఉన్నటువంటి నాయకులపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. కొందరు వ్యాపారులు పార్టీలో చేరి కేవలం డబ్బులకు ఆశపడి పార్టీని నష్టం చేసే పనులు చేస్తున్నారన్నారు. ఖచ్చితంగా స్థానిక ఎమ్మెల్యే బెదిరింపులకు తాము లొంగబోమని, ఖచ్చితంగా పార్టీని రక్షించుకునేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎం.చంద్రారెడ్డి, మర్రి అచ్చిరెడ్డి, వెంకటరామిరెడ్డి, మండలానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# వీనుల విందుగా సాగిన కళానిధి పద్మశ్రీ కన్యాకుమారి వయోలిన్ కచేరి



**గుంటూరు కల్చరల్, జనవరి 9, ప్రభాతవార్త :** ప్రధాన కచేరిలో సాయంత్రం నుండి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంగీత కళానిధి, పద్మశ్రీ ఏ.కన్యాకుమారి, చెన్నై వారి సోలో వయోలిన్ వీనుల విందుగా సాగింది. వయోలిన్‌పై విశ్వేష్ చంద్రశేఖర్, మృదంగం పై డి.ఎస్.ఆర్.మూర్తి, ఘటంపై ఎం.హరిబాబు లు చక్కటి వాయిద్యసహకారం అందించారు. పద శ్రీ కన్యాకుమారి త్యాగరాజ కీర్తనలను అలవోకగా పలికించి మృధుమధురంగా కచేరిని నిర్వహించారు. సంస్థ సహా కార్యదర్శులు ఎస్.గిరిజాశంకర్, వల్లూరి కృష్ణకిషోర్ కళాకారులను జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణకిషోర్ మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం విద్యాకళ్యాణరామన్ గాత్రకచేరి ఉంటుందని తెలుపుతూ కళాభిమానులు, సంగీతాభిమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కచేరీలను ఆస్వాదించాలని కోరారు.

**--లఘు కచేరీలతో అలరించిన స్థానిక కళాకారులు**

స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో జనవరి 8నుంచి 12వ తేది వరకు నిర్వహిస్తున్న 176వ సద్గురు శ్రీత్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాల్లో సోమవారం సాయంత్రం 4గంటల నుండి లఘు కచేరీలు ప్రారంబమైయ్యాయి. తొలుతగా పి.సీతాదేవి, మాధవికృష్ణ మృణాళిని, ఎన్.ధనలక్ష్మి, త్యాగరాజ కీర్తనలతో అలరించారు. వీరికి వయోలిన్‌పై పి.గోవర్ధనరావు, మృదంగంపై సిహెచ్ సూర్య వాయిద్య సహాకారాన్ని అందించారు.

# అశాస్త్రీయమైన భావజాలాన్ని ప్రతిఒక్కరూ నిరసించాలి

**గుంటూరు కల్చరల్, జనవరి 9, ప్రభాతవార్త :** అశాస్త్రీయమైన భావజాలాన్ని ప్రజల మెదళ్ళకు ఎక్కించి, ప్రశ్నించేతత్వాన్ని లేకుండా చేయాలని భావిస్తున్న ప్రభుత్వాల విధానాలను ప్రతిఒక్కరూ నిరసించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తిచేస్తుంది. ప్రపంచ దేశాలు సాధిస్తున్న ప్రగతికి అనుకూలంగా పాఠ్యపుస్తకాలు ఉండాలి కానీ కాలం చెల్లిన భావాలను ప్రచారం చేయడానికి ఉపయోగపడేలా ఉండరాదని అవగాహన సంసథ విజ్ఞప్తి చేస్తుంది. కుల, మత, ప్రాంతీయ తత్వాలను పనిగట్టుకొని రెచ్చగొట్టి ప్రజలను చీలగొట్టాలని రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం వల్ల వ్యాపారవేత్తలే రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు అవుతున్నారని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# వైకాపా ప్రభుత్వ పాలనలో విధ్వంసాలు విద్వేషాలే

**--ప్రతిపక్షాలను అణగదొక్కేందుకే జిఓ 1 --జనసేనను చూసి వైకాపా నేతల్లో ఒణుకు**



**గుంటూరు అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త :** అసమర్ధ వైకాపా ప్రభుత్వ పాలన విధ్వంసాలు, విద్వేషాలతో కొనసాగుతుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వేంకటేశ్వరరావు విమర్శించారు. సోమవారం స్థానిక లాడ్జిసెంటర్‌లో జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గాదె మాట్లాడుతూ వైకాపా అసమర్ధ పాలనలో రాష్ట్రాభివృద్ధికి నోచుకోక చిన్నాభిన్నమైందన్నారు. ఎటుపోయినా పర్వాలేదు కానీ ప్రత్యర్ధుల పార్టీలు మాత్రం రోడ్డుమీదకు రాకుడదన్నట్లుగా సీఎం జగన్మోహనరెడ్డి జీవో నెంబర్ 1 విడుదల చేశారని ఆరోపించారు. కుపం ఘటనకు సంఘీభావంగా పవన్ కల్యాణ్ మాజీ సీఎం చంద్రబాబును కలిస్తే వైకాపా నేతల్లో వణుకు మొదలైందని స్పష్టం చేశారు.

**-పవన్ కల్యాణ్ ను విమర్శించేందుకు చేతగాని టైంపాస్ మంత్రులు**

అంబటి రాంబాబు లాంటివారు ఏదో చెప్పటానికి తెగప్రయత్నం చేస్తూ కాపు కులంమీద ప్రేమ ఒలకబోస్తున్నట్లు మాట్లాడతారన్నారు. జగన్‌పాదాలు వత్తే అంబటి లాంటి వాళ్ళకు కాపుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. పవన్‌కల్యాణ్ ను విమర్శిస్తే వెల్లంపల్లి శ్రీనివాస్‌కు మళ్ళీ మంత్రి పదవి వస్తుందని ఎప్పుడూ విమర్శలు చేస్తుంటాడని విమర్శించారు.

-మంత్రులు రోజా గుడివాడ అమర్‌నాద్ లాంటి వాళ్ళు పవన్‌కల్యాణ్‌ను విమర్శించే స్థాయి లేదని స్పష్టం చేశారు. ఈనెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరగనున్న యువశక్తి భారి బహిరంగ సభను జనసేన శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం క్యాలెండర్ ను ఆవిష్కంచిరు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, నారదాసు రామచంద్రప్రసాద్, త్రినాధ్, కర్రపాటి నాగేశ్వరరావు కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మ, కటకం శెట్టి విజయలక్ష్మి, మధులాల్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాల ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థుల ప్రతిభ





**వట్టిచెరుకూరు, జనవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వింజనంపాడు వద్దగల కిట్ కళాశాల ప్రాంగణంలో హెచ్‌సిఎల్ కంపెనీ ప్రతినిధులతో స్టాఫ్ సెలక్షన్స్ కిట్స్ విద్యార్థులతో నిర్వహించింది. ఈ ప్రక్రియలో 40మంది కళాశాల విద్యార్థులు రూ.4.25లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగ అర్హత సాధించారని కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగ అర్హత సాధించిన కళాశాల విద్యార్థులను కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, కళాశాల ఉపాధి కల్పనాధికారి సిహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు.

# బుమ్రా ఎంపికపై బిసిసిఐ యుటర్న్!



న్యూఢిల్లీ: భారత పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా విషయంలో బిసిసిఐ మరోసారి యూటర్న్ తీసుకుంది. శ్రీలంకతో వన్డేసిరీస్‌నుంచి బుమ్రాను తప్పిస్తూ బోర్డు నిర్ణయించింది. వాస్తవానికి ఇంతకు ముందు శ్రీలంకతో వన్డేసిరీస్‌కు బుమ్రా లేకుండానే బిసిసిఐ జట్టును ప్రకటించింది కానీ టి20 సిరీస్‌ప్రారంభానికి కొద్దిసేపటిముందు బుమ్రాను జట్టులోకి తీసుకుంది. కానీ అనూహ్యంగా వన్డేసిరీస్‌ప్రారంభానికిముందురోజు జట్టునుంచి తప్పిస్తున్నట్లు ప్రకటించింది. నేషనల్‌క్రికెట్ అకాడమీ సూచనలతోనే బోర్డు ఈనిర్ణయం తీసుకుంది. శ్రీలంకతోమూడు వన్డేలసిరీస్‌నుంచి బుమ్రా వైదొలిగాడు. గువాహతి వన్డేకోసం జట్టుతో చేరాల్సిన బుమ్రా బౌలింగ్‌చేయడానికి మరికొంత సమయం కావాలి. ముందు జాగ్రత్తచర్యగా ఈనిర్ణయం తీసుకున్నామని, బుమ్రాకు రీప్లేస్ మెంట్‌గా సెలక్షన్ కమిటీ ఎవరినీ ఎంపిక చేయలేదని బిసిసిఐ వెల్లడించింది.

శ్రీలంకతో సిరీస్‌కు బుమ్రాను ఎంపికచేసినట్టేచేసి తిరిగ ఇపక్కనబెట్టడం అభిమానులను నిరుత్సాహానికి గురిచేసింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకి ముందు లంకతో సిరీస్ బుమ్రాకు ప్రాక్టీస్‌లా ఉపయోగపడుతుందని భావించారు. కానీ స్టార్‌పేసర్ నేరుగా ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లోనే బరిలో దిగనున్నాడు. గవాస్కర్‌ట్రోఫీ ముగియగానే ఐపిఎల్ ప్రారంభం అవుతుంది. ప్రీమియర్‌లీగ్ ముగిసినవెంటనే వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఉంటుంది. నాలుగునెలలపాటు విరామంలేకుండా క్రికెట్ ఆడాల్సి ఉంటుంది. ఈ ఏడాది సెప్టెంబరులో ఆసియాకప్, అక్టోబరులో వన్డే వరల్డ్‌కప్‌సైతం ఉంటుంది. బుమ్రా విషయంలో అనవసరమైన రిస్క్ తీసుకోవద్దనే ఉద్దేశ్యంతోనే బోర్డు లంకతో సిరీస్‌నుంచి తప్పించిందని అంచనా. సిరీస్ ప్రారంభానికి ముందు వెనక్కితగ్గడంచూస్తే సమన్వయ లోపం ఉందని తెలుస్తోంది. గాయం తిరగబడి టి20 వరల్డ్‌కప్ ఆడలేదు. ఈభయంతోనే ఇపుడు బోర్డు వెనక్కితగ్గిందని సమాచారం. బుమ్రాను చాలాకాలంగా గాయాలు వెంటాడుతున్నాయి.

2018లో ఎడమ బొటనవేలికి ఫ్రాక్చర్‌కావడంతో ఇంగ్లండ్‌తో వన్డే, టి20 సిరీస్‌కు బుమ్రాదూరం అయ్యాడు. 2019 వరల్డ్‌కప్ తర్వాత వెన్నుగాయం కారణంగా సొంత గడ్డమీద దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు దూరం అయిన బుమ్రా యుకెలో చికిత్స పొందాడు. ఆసీస్‌పర్యటనలో అబ్డోమినల్ స్ట్రెయిన్‌కారణంగా గబ్బాటెస్టుకు దూరం అయ్యాడు. ఇంగ్లండ్‌కప్‌లో గాయపడిన బుమ్రా ఆసియాకప్‌కు దూరం అయ్యాడు సొంతగడ్డపై ఆసీస్‌తో రెండు టి20ల సిరీస్‌లో ఆడి గాయం తిరగబడటంతో వరల్డ్‌కప్ మిస్సయ్యాడు.



## శ్రీనాథ్‌ను తలపిస్తున్న పేసర్ ఉమ్రాన్

ముంబయి: టీమిండియా ఎక్స్‌ప్రెస్ పేసర్ ఉమ్రాన్‌మాలిక్‌తన బౌలింగ్ స్కిల్స్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. స్వదేశంలో శ్రీలంకతోజరిగిన టి20 సిరీస్‌లో ఉమ్రాన్ అదరగొట్టాడు. ఈ సిరీస్‌లో ఏడు వికెట్లతో ఉమ్రాన్ సత్తాచాటాడు. అంతేకాకుండా ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడేసిన భారత బౌలర్ కూడా మాలిక్‌కావడం విశేషం. లంకసిరీస్‌లో అదరగొట్టిన ఉమ్రాన్‌పై భారత మాజీ అటగాడు అజయ్ జడేజా ప్రశంసల వర్షంకురిపించాడు. భారత దిగ్గజబౌలర్ జవగళ్ శ్రీనాథ్‌తో ఉమ్రాన్‌ను పోల్చాడు. ఉమ్రాన్ మాలిక్ వంటి బౌలర్లు చాలా అరుదుగా ఉంటారు. భారత్‌లో మాత్రం చాలా కాలం తర్వాత ఉమ్రాన్ వంటి స్పీడ్‌స్టార్‌ను చూసాను. గతంలో శ్రీనాథ్‌కూడా ఇదేవిధంగా స్పీడ్‌తో బౌలింగ్‌చేసాడు. ప్రస్తుతం మాలిక్‌నుచూస్తే శ్రీనాథ్ గుర్తుకొస్తున్నాడు. ఉమ్రాన్‌లో ఏదో ఒక ప్రత్యేకత ఉంది. అతడిలాంటి ఆణిముత్యాన్ని సరిగ్గా ఉపయోగించాలి. డెత్‌ఓవర్లలో కూడా బౌలింగ్‌చేసే సత్తా ఆతడికి ఉంది. టెయిలెండర్లు క్రీజులో ఉన్నపుడు ఆతడిని బౌలింగ్‌కు తీసుకురండి. ఉమ్రాన్‌స్పీడ్‌కు వాళ్లు తట్టుకోలేరు. ఆతడిని పదిసార్లు తీసుకువస్తే ఎనిమిదిసార్లు వికెట్ తీస్తాడని జడేజా పేర్కొన్నాడు. ఉమ్రాన్‌మాలిక్ లంకతో వన్డేసిరీస్‌కు కూడా ఎంపికయ్యాడు.

## పంత్‌కు బిసిసిఐ రూ.21కోట్లు చెల్లింపు



న్యూఢిల్లీ: రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వికెట్‌కీపర్‌బ్యాటర్ రిషబ్‌పంత్‌కు బిసిసిఐ వరాలు కురిపించింది. ఈ ఏడాది ఐపిఎల్‌లో ఆడకపోయినా ఆతడి ఏడాది వేతనం రూ.16 కోట్లు చెల్లించనున్నది. అంతేకాకుండా ఐదుకోట్లతో సెంట్రల్‌కాంట్రాక్ట్ ఉన్న పంత్‌కు బోర్డు మొత్తం వేతనం చెల్లించాలనినిర్ణయించింది. బిసిసిఐ నిబంధనలప్రకారం ఐపిఎల్ ఆడే ఆటగాళ్లు గాయం కారణంగా టోర్నీకి దూరం అయితే ఆమొత్తం ఫ్రాంచైజీలు చెల్లించవు. బోర్డే ఆమొత్తం చెల్లిస్తుంది. అనంతరం బీమా కంపెనీ ఆడబ్బుని బిసిసిఐకి చెల్లిస్తుంది. చికిత్సకు అయ్యే ఖర్చు బోర్డుభరిస్తుందని గతంలోనే ప్రకటించినబోర్డు వార్షికవేతనం మొత్తం ఇస్తామని ప్రకటించింది. ఐపిఎల్‌వేతనం, ఇటు బోర్డు వార్షికవేతనాలు మొత్తంచెల్లించాలనినిర్ణయించింది. అయినా బిసిసిఐ ఖజానానుంచి ఒక్కపైసా తీయాల్సిన పనిలేదు. సెంట్రల్‌కాంట్రాక్టులో ఉన్న ఆటగాళ్లకు బీమా ఉంటుంది. అందువల్ల ముందు బిసిసిఐ చెల్లించినా బీమాకంపెనీలు ఆమొత్తం బిసిసిఐకి చెల్లిస్తాయి.

## యోయో టెస్ట్‌కంటే ఫిట్‌నెస్ ముఖ్యం



న్యూఢిల్లీ: బిసిసిఐ కొత్తప్యానెల్ వచ్చాక టీమిండియా సెలక్షన్‌పై కీలక నిర్ణయాలు చేపట్టారు. జట్టుకు ఎంపిక వ్వాలంటే యోయోటెస్టు క్లియర్ చేయకతప్పదని తేల్చారు. దీనితోపాటు డెక్సా టెస్టుకూడా చేస్తామని ఈ ఫలితా లతోనే ఎంపికచేస్తామన్నారు. అయితే ఈ నిర్ణయంపై మాజీ లెజెండ్ సునీల్‌గవస్కర్ అభ్యంతరం చెప్పాడు. ఆటగాళ్లకు కావాల్సింది యోయో టెస్టుకాదని ఆటగాళ్ల మ్యాచ్ ఫిట్‌నెస్‌సాధించారా లేదా అనేది మాత్రమే చూడాలన్నాడు. ఫాస్ట్ బౌలర్లకు అవసరమైన ఫిట్‌నెస్ వేరే ఉంటుంది. వికెట్‌కీపర్లకు మరింత ఫిట్‌నెస్ అవసరం అన్నాడు. బ్యాటర్లు అంత ఫిట్‌నెస్ లెవెల్ మెయింటెన్ చేయాల్సిన అవసరం లేదు. అందరినీ ఒకే గాటన కట్టేస్తే ఎలా అని గవాస్కర్ ప్రశ్నించాడు. ఒక్కొక్కరి స్పెషాలిటీతో సంబంధంలేకుండా అందరికీ ఒకేస్థాయి నిర్దేశిస్తే ఇబ్బందులు తలెత్తుతాయని గవాస్కర్ అన్నాడు. ఆటగాళ్లక్రికెట్ ఫిట్‌నెస్ అన్నింటికన్నా ముఖ్యమని చెప్పిన ఈమాజీ లెజెండ్ ఇందుకు సంబంధించిన టెస్టుఫలితాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని అప్పుడు ఆటగాళ్లయోయోనా లేక నోనోనా అనేది అందరికీ తెలుస్తుందని చెప్పాడు. సెలక్షన్‌కమిటీ ఎంపికపైనా అసంతృప్తి తెలిపాడు.

## 'స్వర్ణా'ల విజేత అక్షత


బెళగావి: మారుమూలగ్రామంనుంచి వచ్చిన బెళగావి యువతి బసత్వంత్‌కామతి ఇపుడు వెయిట్‌లిఫ్టింగ్‌లో సత్తా చాటుతోంది. నాగర్‌కోయిల్‌లో జరిగిన జాతీయ వెయిట్‌లిఫ్టింగ్‌పోటీల్లో 87 కిలోల విభాగంలో పోటీపడిన అక్షత క్లీన్ అండ్ జర్క్ విభాగంతోపాటు స్నాచ్‌విభాగంలోను స్వర్ణపతకం సాధించింది. పూణెవేదికగా జరిగిన ఖేలో ఇండియా పోటీల్లోకూడా అక్షత 76 కిలోల విభాగంలో 176 కిలోలు ఎత్తి రికార్డుసాధించింది. బీహార్‌లోని బోధ్‌గయలో 32వ మహిళల జాతీయ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లోకూడా 81 కిలోల విభాగంలో స్వర్ణపతకం సాధించింది. పదోతరగతినుంచే అక్షత జాతీయపోటీల్లో స్వర్ణపతకం సాధించింది. ప్రస్తుతం అక్షత శిక్షణ ఆహారం తదితర అవసరాలన్నీ ప్రభుత్వమే చూస్తున్నప్పటికీ ప్రత్యేక డైట్‌ప్రోటీన్లు వంటి ఇతర ఖర్చులే ఆకుటుంబానికి నెలకు 25 వేల వరకూ ఖర్చవుతున్నాయి.

## బిసిసిఐకి స్టార్‌స్పోర్ట్స్ ఝలక్!

ముంబయి: బిసిసిఐకి స్టార్‌స్పోర్ట్స్ ఝలక్ ఇచ్చింది. ప్రస్తుతం భారత్‌శ్రీలంకమధ్యజరిగే ద్వైపాక్షిక సిరీస్‌లతో స్టార్‌స్పోర్ట్స్‌కు కోట్లలో నష్టం వచ్చినట్లు సమాచారం. ద్వైపాక్షిక సిరీస్‌లకు సంబంధించిన యాడ్ ఇన్వెంటరీ అమ్ముడుకాలేదదని, కేవలం మూడునాలుగు బ్రాండ్స్ మాత్రమే వచ్చాయని ఒక క్రీడా వార్తా సంస్థప్రకటించింది. స్టార్‌స్పోర్ట్స్ అధికారే భారత శ్రీలంక ద్వైపాక్షిక సిరీస్‌లద్వారా 200 కోట్లనష్టం వాటిల్లినట్లు చెప్పాడని ఆకథనంలో ఉంది. స్టార్‌నెట్‌వర్క్ ఓటిటి ఫ్లాట్‌ఫామ్ డిస్నీ హాట్‌స్టార్‌కు ఒక్కయాడ్ కూడా రాలేదు. దాంతో స్టార్‌స్పోర్ట్స్ తమపూర్తి డీల్‌లో రూ.130 కోట్లు డిస్కౌంట్ అడిగినట్లు బిసిసిఐ వర్గాలుతెలిపాయి. మరోవైపు జెర్సీ స్పాన్సర్ ఎడ్యుటెక్కీ బైజూస్‌కూడా తమ ఒప్పందాన్ని రద్దుచేసుకుంటామని బిసిసిఐకి సమాచారం ఇచ్చింది. మార్చి 2023వరకూ కొనసాగాలని బైజూస్‌ను బిసిసిఐ కోరినట్లు తేలింది. ఒప్పోస్థానంలో రూ.300 కోట్లకు బైజూస్ టీమిండియా జెర్సీ స్పాన్సర్‌షిప్‌తీసుకుంది. నవంబరు 2023వరకూ కొనసాగాలి. కానీ మార్కెట్‌లోని ప్రతికూల పరిస్థితు లతో 2500 మంది ఉద్యోగులను తొలగించిన బైజూస్ ఖర్చులు తగ్గిస్తోంది. జెర్సీ స్పాన్సర్‌షిప్‌ను వదులుకోవాలని భావిస్తోంది. ఈ డీల్‌బ్యాంక్ గ్యారంటీకింద రూ.140 కోట్లు బిసిసిఐకి చెల్లించిన బైజూస్ మిగిలిన 160 కోట్లు వాయిదాల్లో చెల్లిస్తుంది. ఐదేళ్లకాలానికిగాను స్టార్‌గ్రూప్‌సంస్థ 6138.1కోట్లకు ఒప్పందంచేసుకుంది. ఈమొత్తం డీల్‌నుంచి తమకు 130 కోట్లు డిస్కౌంట్ ఇవ్వాలని స్టార్ నెట్‌వర్క్ డిమాండ్‌చేస్తున్నట్లు సమాచారం. మీడియారైట్స్‌ద్వారా బిసిసిఐ 48,390 కోట్లు రాబడులు సాధించింది. ఈసారి ఐపిఎల్‌కు కూడా అంతకుమించిన రాబడులుసాధించేలక్ష్యంతో ఉంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, జనవరి 9: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. గత వారపు భారీ నష్టాల



నుంచి తేరుకున్న మార్కెట్లు ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చిపెట్టాయి. అమెరికా ఉద్యోగ గణాంకాలు, అంతర్జాతీయమార్కెట్ల ర్యాలీ, చైనా ఆంక్షల సడలింపు, రూపాయి బలం అందుకు దోహదం చేశాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్‌ఇలోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ సోమవారం ఒక్కరోజే రూ.3 లక్షల కోట్లకుపైగా పెరిగింది. ఉదయం సెన్సెక్స్ 60,147.07 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై ఇంట్రాడేలో 60,889.41 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 846.94 పాయింట్లు పెరిగి 60,747.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,952.55 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 241.75 పాయింట్లు పెరిగి 18,101.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.33 వద్ద స్థిరపడింది. మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్‌మహీంద్రా, విప్రో,ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్‌కంపెనీ, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అమెరికాలో డిసెంబరులో కొత్తగా 2.23లక్షల ఉద్యోగాలు వచ్చాయి. గత రెండేళ్లలో అత్యల్ప నెలవారీ వృద్ధి గతనెలలోనే నమోదైంది. దీంతో మొత్తం మీద సెంటిమెంటు బలహీనంగానే కొనసాగనుందని భావిస్తున్నారు. ఫలితంగా ఫిబ్రవరి ద్రవ్యవిధాన సమీక్షలో వడ్డీరేట్లను ఫెడ్ 25 పాయింట్లు మాత్రమే పెంచే అవకాశం ఉందని ఇన్వెస్టర్లు బలంగా విశ్వసిస్తున్నారు. సాధారణ బడ్జెట్ సమీపిస్తున్న తరుణంలో బడ్జెట్ ఆధారిత రంగాలపై ఇన్వెస్టర్లు దృష్టిసారించారు. ఐటి దిగ్గజం టిసిఎస్ ఫలితాలతో మూడోత్రైమాసిక ఫలితాల సీజన్ ప్రారంభం కానుంది. కంపెనీలపై విదేశాల్లోని మాంద్యం ప్రభావం, యాజమాన్య వ్యాఖ్యలపై ఇన్వెస్టర్లు దృషిపెట్టారు. టిసిఎస్ షేర్లు ఈ రోజు 3శాతానిపైగా లాభపడ్డాయి. మరోవైపు ఐటి సూచి కూడా 2.53శాతం పెరిగింది. కెనరా బ్యాంకులో ఝున్‌ఝున్‌వాలాలు తమ వాటాను డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో 2.07శాతానికి పెంచుకున్నాయి. దీంతో బ్యాంకు స్టాక్ 2.01 శాతం పెరిగి రూ.326.90 వద్ద నిలిచింది. రూ.510 కోట్లతో యుపిలో ఉక్కు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు హైటెక్ పైప్స్ తెలిపింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో కంపెనీ స్టాక్ సోమవారం 0.88 శాతం మేర పెరిగి రూ.859వద్ద నిలిచింది.


## చందా కొచ్చర్‌కు బెయిల్

ముంబై, జనవరి 9: విడియోకాన్ ఫ్రాడ్ కేసులో ఐసిఐసిఐబ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్‌కు భారీ ఊరట లభించింది. చందాతో పాటు ఆమె భర్త దీపక్ కొచ్చర్‌ను కూడా రిలీజ్ చేయాలని బాంబే హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. అరెస్టచట్టానికి లోబడి జరగలేదని చందా కొచ్చర్ తరపు న్యాయవాదులు వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. విడియోకాన్ సంస్థకు అక్రమరీతిలో రుణాలు మంజూరు చేసిన కేసులో చందా కొచ్చర్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. చందా కొచ్చర్‌తో పాటు ఆమె భర్త దీపక్ కొచ్చర్‌ను డిసెంబర్ 23వ తేదీన సిబిఐ అరెస్టు చేసింది. విడియోకాన్ గ్రూప్‌సంస్థకు 2012లో సుమారు రూ.3,250 కోట్ల మొత్తాన్ని అక్రమరీతిలో లోన్ ఇప్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కుటుంబ లబ్ధి కోసం కొచ్చర్ ఫ్యామిలీ చీటింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. విడియోకాన్ రుణాన్ని ఎన్‌పిఎగా భావించి, దాన్ని బ్యాంకు ఫ్రాడ్‌గా ప్రకటించారు. బాంబే హైకోర్టులో జస్టిస్ రేవతి మోహితే దేరే, జస్టిస్ పికె చావన్‌లతో కూడిన ధర్మాసనం తాజా తీర్పును ఇచ్చింది. క్రిమినల్ కోడ్‌లోని 41ఏ సెక్షన్‌ను ఉల్లంఘించి ఆ ఇద్దరిని అరెస్టు చేసినట్లు కోర్టు తెలిపింది. జ్యూడీషియల్ కస్టడీలో ఉన్న ఇద్దరినీ లక్ష రూపాయల బెయిల్ బాండ్‌పై విడిచిపెట్టనున్నారు. కొచ్చర్‌ల పేరుతో పాటు విడియోకాన్ గ్రూప్ చైర్మన్ వేణుగోపాల్ దూత్ పేరును కూడా సిబిఐ ఇందులో చేర్చింది. క్విడ్ ప్రోకోలో భాగంగా ఇదంతా జరిగిందని అభియోగాలు నమోదు చేసింది.



## మార్కెట్‌కు మహీంద్రా ఐకానిక్ 'థార్'

న్యూఢిల్లీ, జనవరి 9: దేశీయ వాహన పరిశ్రమలో అత్యంత ఆదరణ కలిగిన ఆఫ్‌రోడ్ మోడల్‌గా ఉన్న మహీంద్రా థార్ కొత్త వెర్షన్‌ను మార్కెట్లో విడుదల చేసింది. మహీంద్రా థార్ ఆర్‌డబ్ల్యూడి పేరుతో తెచ్చిన ఈ సరి కొత్త వెర్షన్ ప్రారంభ ధరను రూ.9,99 లక్షలుగా నిర్ణయించినట్లు సంస్థ వెల్లడించింది. అయితే ఈ ధర కేవలం మొదటి 10 వేల యూనిట్లకు మాత్రమే వర్తిస్తుందని కంపెనీపేర్కొంది. ఈ నెల 14వ తేదీ నుంచి కంపెనీ ఈ కిత్త వెర్షన్ వాహనాలను వినియోగదారులకు డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. ఈ మోడల్ మూడు వేరియంట్లలో అందుబాటులోఉంటుంది. హార్డ్ టాప్ రూఫ్‌తో వచ్చే ఈ వాహనం డీజిల్, పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్స్‌లలో లభిస్తుంది. కంపెనీ వివరాల ప్రకారం, ఎక్స్(ఒ) ఆర్‌డబ్ల్యూడి డీజిల్ మాన్యువల్ రూ.9.99 లక్షలు కాగా, ఎల్ఎక్స్ ఆర్‌డబ్ల్యూడి డీజిల్ రూ.10.99 లక్షలు, ఎల్ఎక్స్ ఆర్‌డబ్ల్యూడి పెట్రోల్ వేరియంట్ రూ.13.49 లక్షల ధరలో అందుబాటులో ఉన్నాయి. ఈ వాహనం అధునాతన ఎలక్ట్రానిక్ బ్రేక్ లాకింగ్ ఫీచర్‌తో వస్తుంది. ఆఫ్‌రోడ్ ప్రయాణాన్ని ఇష్టపడే వారికి ఈ ఫీచర్ ఎంతో ఉపయోగపడుతుంది. కొత్త థార్ బ్లేజింగ్ బ్రాంజ్, ఎవరెస్ట్ వైట్ రంగుల్లో లభిస్తుందని కంపెనీ పేర్కొంది.




## మెటా ఇండియా హెడ్‌గా పురోహిత్

ముంబై, జనవరి 9: ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా ఇండియాలోని ఓ విభాగానికి హెడ్‌గా వికాస్ పురోహిత్‌ను నియమించింది. మెటా ఇండియా గ్లోబల్ బిజినెస్ గ్రూప్ డైరెక్టర్‌గా వికాస్‌ను ఎంపిక చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. ఆయన స్ట్రాటజీ, డెలివరీ విభాగాలకు నాయకత్వం వహిస్తూ అడ్వటైజింగ్, ఏజెన్సీ పార్ట్‌నర్స్‌పై దృష్టిసారించనున్నారు. భారత్‌లోని దిగ్గజ కంపెనీల్లోని ఏజెన్సీ ఎకో సిస్టంపై వికాస్ పనిచేస్తారు. తద్వారా సంస్థ వ్యూహాల్ని అమలు చేస్తూ ఆయా కంపెనీల ఎదుగుదలకు దోహదపడుతూనే, మెటాకు చెందిన అన్నీ ఛానల్స్ ద్వారా ఆదాయం పెంచనున్నారు. ఈ సందర్భంగా మెటా ప్రతినిధులు మాట్లాడుతూ వికాస్ మెటాలో జాయిన్ అవ్వడం సంతోషంగా ఉంది. మెటా ప్లాట్ ఫామ్ సాయంతో వ్యాపారాలు ప్రారంభించడం, ఇండియా ఎకానమీ వృద్ధికి పాటుపడతారనే అభిప్రాయం వ్యక్తం చేశారు. వికాస్ పురోహిత్ బెంగళూరు అలుమినస్‌లో ఐఐటి పూర్తి చేశారు. టాటా క్లిక్, అమెజాన్, రిలయన్స్ బ్రాండ్స్, ఆదిత్య బిర్లా గ్రూప్, టమ్మీ హిల్ ఫైగర్ వంటి సంస్థల్లో 20యేళ్లకుపైగా సీనియర్ బిజినెస్, సేల్స్ అండ్ మార్కెటింగ్ విభాగాల్లో కీలకంగా వ్యవహరించారు.



## బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వేకు గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, జనవరి 9: కేంద్ర బడ్జెట్ 2023 మరికొద్ది రోజుల్లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. అయితే సాధారణ బడ్జెట్‌పై దేశ ప్రజలు భారీ అంచనాలతో ఉన్నారు. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇదే చివరి పూర్తి బడ్జెట్. అదే సమయంలో 2024 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఈ సారి బడ్జెట్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. అయితే బడ్జెట్‌కు ముందు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రజలు దాని బహుమతిగా అందుకోబోతున్నారు. వచ్చే యేడాది నాటికి బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం కానుంది. బెంగళూరు-చెన్నై మధ్య దాదాపు



300 కిలోమీటర్ల దూరాన్ని ప్రయాణికులు తక్కువ సమయంలో చేరుకోగలుగుతారు. బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని 2-3గంటలు తగ్గిస్తుందని, వచ్చే యేడాది నాటికి ఇది సిద్ధం అవుతుందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇది ప్రజలకు చాలా ఉపశమనం కలిగించనుంది. దీని నిర్మాణం కారణంగా సుదీర్ఘ ప్రయాణాన్ని తక్కువ సమయంలో కవర్ చేయవచ్చు. బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో ఉన్న 262 కిలోమీటర్ల కర్ణాటక సెక్షన్‌ను బెంగళూరు- చెన్నై గడ్కరీ పరిశీలించారు. రూ.9వేల కోట్ల ప్రాజెక్టులో 52 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్ కూడా భాగం. 16,730 కోట్ల రూపాయలతో కొత్త గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్-బెంగళూరు నుంచి చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే మార్చి 2024 నాటికి సిద్ధం అవుతుందని గడ్కరీ చెప్పారు. ఫిబ్రవరి 2023 నాటికి బెంగళూరు-మైసూరు హైవే ప్రాజెక్టును పూర్తిచేస్తామని పేర్కొన్నారు.

# వాణిజ్యం

## ఈ నెల 11 నుంచి ఆటో ఎక్స్‌పో

న్యూఢిల్లీ, జనవరి 9: ఆటోమొబైల్ ఎక్స్‌పో దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ యేడాది మళ్లీ కనువిందు చేయనుంది. జనవరి 11న ప్రారంభం కానుంది. 11-12 తేదీల్లో మీడియాకు, 13-18 వరకు సందర్శకులకు అనుమతి ఉంటుంది. రెండేళ్లకోసారి జరిగే ఆటో ఎక్స్‌పో వాస్తవానికి 2022లో నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కరోనా మహమ్మారి పరిస్థితుల కారణంగా నిర్వహించలేదు ఈ సారి షోలో మారుతి సుజుకీ, హ్యుండాయ్, టాటా మోటార్స్, కియా ఇండియా, టయోటా కిర్లోస్కర్, ఎంజీ మోటార్స్ తదితర సంస్థలు పాల్గొననున్నాయి. అలాగే కొత్త అంకుర సంస్థలు, ప్రధానంగా ఎలక్ట్రిక్ వాహనాల సంస్థలు కూడా వీటిలో ఉండబోతున్నాయి. అందుకు అంతర్జాతీయ లాంచింగ్‌లతో పాటు 75 పైచిలుకు కొత్త ఉత్పత్తులను ఇందులో ఆవిష్కరించనున్నారు. 2020 ఎడిషన్‌తో పోలిస్తే ఈ సారి అత్యధికంగా 46



వాహన తయారీ కంపెనీలతో పాటు 80కిపైగా సంస్థలు పాల్గొంటున్నట్లు ఆటోమొబైల్ తయారీ సంస్థల సమాఖ్య సియామ్ తెలిపింది. ఈ సారి ఆటో షోలో కొన్ని సంస్థలు పాల్గొనడం లేదు. మహీంద్రా అండ్ మహీంద్రా, స్కోడా, ఫోక్స్‌వ్యాగన్, నిస్సాన్, లగ్జరీ కార్ల తయారీసంస్థలు మెర్సిడెస్-బెంజ్, బిఎండబ్ల్యూ, ఆడి మొదలైనవి వీటిలో ఉన్నాయి. అటు హీరో మోటోకార్స్, బజాజ్ ఆటో, టివిఎస్ మోటార్ వంటి ప్రధాన ద్విచక్ర వాహనాల తయారీసంస్థలు కూడా కేవలం ఫ్లెక్స్ ఫ్యుయల్ ప్రొటోటైప్ వాహనాలకే పరిమితం కానున్నాయి. తమలాంటి లగ్జరీ బ్రాండ్స్‌పై ఆసక్తి ఉండే కస్టమర్లు ఈ తరహా ఆటో ఎక్స్‌పోలకు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయని గమనించిన నేపథ్యంలో ఈ సారా షోలో పాల్గొనరాదని నిర్ణయించుకున్నట్లు మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండి సంతోష్ అయ్యర్ తెలిపారు. దానికి బదులుగా కస్టమర్లకు మరింత మెరుగైన అనుభూతిని అందించడంపై దృష్టిపెడుతున్నట్లు ఆయన వివరించారు. అటు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ సోల్స్ కూడా భారత్‌లో కొత్త ఆవిష్కరణలను ప్రవేశపెట్టడంపైనే ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. వేదిక చాలా దూరంగా ఉండడం, వ్యయాలు తడిసి మోపెడవుతుండడం వంటి అంశాలు ఆటో షోలో పాల్గొనడానికి ప్రతికూలాంశాలుగా ఉంటున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14